అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 11-09-2024

సంపుటి : 10 | సంచిక : 253 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



అప్పుల్ని పునర్ వ్యవస్థీకరించండి

వాటిని తీర్చటమే మాకు అతి పెద్ద సవాల్

అందుకోసం సాయం చేయండి :

16వ ఆర్థిక సంఘంతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్

ప్రభుత్వానికి పట్టణీకరణపై అధిక దృష్టి

- పేద రాష్ట్రాలకు ఎక్కువ సాయం చేయాల్సిందే
- రాజ్యాంగంలోని నియమమదే: 16వ ఆర్థిక సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా

6లో..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బీఆర్ఎస్ సర్కారు పదేండ్ల కాలంలో లెక్కకు మిక్కిలిగా చేసిన అప్పులు ఇప్పుడు తమ ప్రభుత్వానికి అతి పెద్ద సవాల్‌గా మారాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని తీర్చటమే తమ ముందున్న లక్ష్యమని చెప్పారు. ఈ క్రమంలో అప్పుల్ని పునర్ వ్యవస్థీకరించాల (రీ-స్ట్రక్చర్)ని పదహారో ఆర్థిక సంఘాన్ని ఆయన కోరారు. ఇందుకోసం తగిన మద్దతును ఇవ్వాలనీ, ఇతోధికంగా ఆర్థిక సాయం చేయాలని ఆ సంఘానికి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం పదహారో ఆర్థిక సంఘం ప్రతినిధి బృందం హైదరాబాద్‌కు విచ్చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం బేగంపేటలోని ప్రజా భవన్‌లో ఆ సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా, ఇతర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ స్టేటని చెప్పారు. అందువల్ల రాష్ట్రాన్ని 'ది ఫ్యూచర్ స్టేట్'గా పిలుస్తున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని నొక్కి చెప్పారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని వాపోయారు. భారీ రుణభారం రాష్ట్రానికి సవాల్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ అప్పుల భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందని వివరించారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు.

గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు తెచ్చిందన్నారు. ఫలితంగా ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగాన్ని... రుణాలను తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రుణాలు, వడ్డీ చెల్లింపులను సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాపోయారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరారు.

'రుణాలను రీ-స్ట్రక్చర్ చేయండి, లేదంటే అదనపు ఆర్థిక సహాయాన్ని అందించండి' అని సీఎం ఈ సందర్భంగా ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను ఆర్థిక సంఘం ముందు ఉంచుతున్నామని ఆయన తెలి పారు. దీన్ని నెరవేర్చితే... దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలనే ప్రధాని మోడీ లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. తెలంగాణను ...13లో..

కోఠి మహిళావర్సిటీకి ఐలమ్మ పేరు

శ్వేత ఐలమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తాం.. : సీఎం రేవంత్‌రెడ్డి

రవీంద్రభారతిలో ఐలమ్మ నృత్యరూపకం ప్రదర్శన

వివరాలు 5లో

ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనాలపై ఆంక్షలు



- అనుమతి లేదంటూ ఫ్లెక్సీలు
- గ్రిల్స్‌కు ఇనుప కంచె ఏర్పాటు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌లో వినాయక నిమజ్జనాలపై పోలీసులు ఆంక్షలు విధించారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిమజ్జనాలకు అనుమతి లేదంటూ మంగళవారం జీహెచ్ఎంసీ, హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భారీ ఎత్తున ట్యాంక్ బండ్‌పై గ్రిల్స్‌కు ఇనుప కంచె అమర్చారు. అయితే, పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ మరోవైపు పీవీ, ఎన్టీఆర్ మార్గ్ వైపున భారీ క్రేన్లు ఏర్పాటు చేసివినాయక నిమజ్జన ప్రక్రియను కొనసాగిస్తుండటం గమనార్హం. ట్యాంక్ బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ...13లో..

హైకోర్టు

నిమజ్జనంపై ధిక్కార పిటిషన్ కొట్టివేత

బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయండి


5లో..

జేబులు ఖాళీ

'పోటీ' నిచ్చెన పైకి ఎగబాకాలని విద్యార్థుల ఆరాటం

వారి బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న కోచింగ్ కేంద్రాలు

కుటుంబాల విద్యా బడ్జెట్‌లో అధిక భాగం వాటికే



విద్యా ప్రమాణాలు మెరుగు పరచుకోవడానికి కోచింగ్ తీసుకోవడం ఇప్పుడు మన దేశంలో సర్వసాధారణమై పోయింది. నర్సరీ నుండి ఏ స్థాయి విద్య కోసం అయినా కోచింగ్ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు ఏ సబ్జెక్టులో వెనుకబడితే దానికి సంబంధించి మాత్రమే ట్యూషన్ చెప్పించుకునే వారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. కోచింగ్ తీసుకోవడమంటే అదో ప్రస్టేజ్‌గా భావిస్తున్నారు. ఫలితంగా కుటుంబ తలసరి వ్యయం పెరిగిపోతోంది.


న్యూఢిల్లీ: విద్యార్థులు ప్రైవేటు కోచింగ్ తీసుకోవడానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. తరగతి గదిలో అధ్యాపకులు చెప్పేది అర్థం కాక పోవడం, ఉపాధ్యాయులు సరిగా చెప్పలేక పోవడం, అవసరమైన మద్దతు లభించక పోవడంతో పాటు పోటీ నిచ్చెన పైకి ఎగబాకాలన్న తాపత్రయం కూడా ప్రైవేటు కోచింగ్ కేంద్రాలను పెంచిపోషిస్తోంది. తల్లి దండ్రుల ఇష్టాఇష్టాలకు ఇక్కడ చోటు లభించడం లేదు. సామాజిక కారణాలే పైచేయి సాధిస్తు న్నాయి.

అదో పెద్ద మార్కెట్

చివరికి ఏం జరుగుతోంది? కోచింగ్ అనేది పూర్తి స్థాయి వ్యాపారంగా మారిపోయింది. ప్రధాన స్రవంతి విద్యా వ్యవస్థతో సమాంతరంగా దూసుకుపోతోంది. అదో పెద్ద మార్కెట్. తరగతి గదిలో బోధన, స్టడీ గ్రూపులు, ...13లో..

పెరుగుతున్న కోచింగ్ ఖర్చులు

2011-12, 2022-23 మధ్యకాలానికి సంబంధించి కుటుంబాలు విద్యపై చేస్తున్న ఖర్చుపై జాతీయ శాంపిల్ సర్వే చాలా ఉపయోగకరమైన సమాచారాన్ని అందించింది. 2011-12లో ఒక్కో కుటుంబం ప్రైవేటు ట్యూషన్లు లేదా కోచింగ్ క్లాసులపై ఏడాదికి రూ.859.20 ఖర్చు చేసింది. మొత్తంమీద విద్యపై ...13లో..



విషమంగా ఏచూరి ఆరోగ్యం

సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం ప్రకటన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఆయన ఆరోగ్య పరిస్థితిపై ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో ఏచూరి చికిత్స పొందుతున్నారు. తీవ్రమైన శ్వాసకోస ఇన్‌ఫెక్షన్ ఉండడంతో, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స జరుగుతున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది. డాక్టర్ల బృందం ఏచూరిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నదని, అయితే ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్రిటికల్‌గా ఉన్నట్టు వెల్లడించింది. ఏచూరి ఆగస్టు 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. న్యుమోనియా లాంటి ఛాతి ఇన్‌ఫెక్షన్‌తో ఆయన బాధపడుతున్నారు.

వామపక్ష ప్రభుత్వ చొరవతోనే హేమ కమిటీ

బాధితుల ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్



తిరువనంతపురం : కేరళలో జస్టిస్ హేమ కమిటీ రిపోర్టు మాలీవుడ్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. పలువురు సినీతారలు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న భయానక అనుభవాలను బయటపెడుతున్నారు. ఈ నేపథ్యంలో జస్టిస్ హేమ కమిటీ ఏర్పాటు అంశంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ సినీ పరిశ్రమలో జోక్యం చేసుకుని జస్టిస్ హేమ కమిటీ తరహా కమిటీలను ఏర్పాటు చేయలేదని.. కేరళలో వామపక్ష ప్రభుత్వ చొరవతోనే హేమా కమిటీ సాధ్యమైందని ఆయన అన్నారు. ఇప్పటికే ఈ కమిటీ ముందు వాంగ్మూలాలు ఇచ్చినవారు, ఇవ్వని వారు సైతం పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని, వాటిపై సమగ్రంగా దర్యాప్తు చేయిస్తామని తెలిపారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో మహిళా వైద్యురాలిపై లైంగికదాడి ఘటన నేపథ్యంలో మహిళల భద్రతపై పెద్ద యెత్తున చర్చ జరుగుతోందని విజయన్ పేర్కొన్నారు. మంగళవారం తిరువ నంతపురంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన విజయన్ దేశంలోని అనేక రాష్ట్రాల్లో మహిళ లపై దాడులు కొనసాగు తుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ ఘటనతో సమాజానికి తప్పుడు సందేశం

'బిల్కిస్ బానో కేసులో నిందితుల విడుదల, వారికి ఘనస్వాగతం పలకడం వంటి పరిణామాలు సమాజానికి తప్పుడు సందేశాన్నిచ్చాయి. జాతీయ స్థాయిలో ఇలాంటి పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో కేరళ ప్రభుత్వం మహిళల భద్రతకు భరోసా ఇచ్చేలా కచ్చితమైన విధానాలతో ముందుకెళ్తోంది. సినీ పరిశ్రమలో పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో మరే ఇతర రాష్ట్రమూ ఈ తరహాలో సినీ పరిశ్రమలో జోక్యం చేసుకోలేదు. కేరళలో వామ పక్ష ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో జస్టిస్ హేమ కమిటీ తరహాలో ప్యానెల్స్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు పలు రాష్ట్రాల్లో వస్తు న్నాయి. కమిటీ నివేదికకు సంబంధించి న్యాయ పరమైన ప్రక్రియలు కొనసాగుతున్నాయి. అలాంటి ఫిర్యాదులు ఏవి వచ్చినా దర్యాప్తు వ్యవస్థ రంగంలోకి దిగేందుకు సిద్ధంగా ఉంది' అని తెలిపారు.

పాలకుర్తిలో శౌర్యయాత్ర

కామ్రేడ్ చిట్యాల ఐలమ్మకు ఘన నివాళులు

పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు, సీపీఐ(ఎం) నేతలు, శ్రేణులు

ప్రజా నాట్యమండలి ప్రదర్శనలకు జేజేలు



వివరాలు 14లో..

పోరాట గడ్డ పాలకుర్తి

భావితరాలకు ఐలమ్మ స్ఫూర్తిదాయకం

ఆమె పోరాటంతోనే దొరల పాలన అంతం

ఐలమ్మ పేరున భవన నిర్మాణానికి ఎకరం స్థలం: వర్ధంతి సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సభ

రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘనంగా నివాళులు

నవతెలంగాణ-పాలకుర్తి/విలేకరులు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల గడీలను బద్దలు కొట్టిన పోరాటాల గడ్డగా పాలకుర్తికి దక్కిందని, పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దొరల పాలనను రాష్ట్ర, పాలకుర్తి ప్రజలు అంతం చేశారని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ 39వ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. జనగామ జిల్లా పాలకుర్తిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యేతోపాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, కాంగ్రెస్ ...13లో..



భయం గుప్పెట్లో భద్రాచలం

నీట మునిగిన స్నానాల ఘాట్

మూడు రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు

గోదావరి పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఆంక్షలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్


పోలవరం ముప్పు, శబరి ఉగ్రరూపం, తాలిపేరు ప్రాజెక్టు వరదతో భద్రాచలం వద్ద గోదావరి క్షణక్షణానికి పెరుగుతోంది. దాంతో భద్రాద్రి జనం భయం భయంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి తోడు కరకట్ట బలహీనం.. రామయ్య పట్టణానికి పెనుముప్పు తప్పదని భద్రాద్రి మరో ...13లో..

భూముల ధరల పెంపునకు బ్రేక్

50 శాతం పెంపు ప్రతిపాదనలు ఆమోదించిన కమిటీ | **హైడ్రా దెబ్బకు ఆగిన ప్రక్రియ**

పునరాలోచనలో సర్కార్

భూముల ధరల పెంపునకు బ్రేక్ పడింది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు ఒకటి నుంచి భూముల ధరలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో రిజిస్ట్రేషన్ల శాఖలో భారీగా బదిలీలు జరగడం, కమిషనర్ నవీన్‌మిట్టల్ స్థానంలో బుద్ధ ప్రకాష్ రావడంతో అనుకున్న ప్రకారం ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ క్రమంలోనే తాజాగా హైడ్రా కూల్చివేతల దెబ్బకు భారీగా ఆదాయం తగ్గింది. తాజా పరిణామాల నేపథ్యంలో తాత్కాలికంగా భూముల ధరల పెంపుపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది. మరి కొద్ది రోజుల వరకు పెంపు జోలికెళ్లకూడదని నిర్ణయించినట్టు సమాచారం.



బీఆర్ఎస్ హయాంలో రెండు సార్లు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరల పెంపుపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ జూన్ 7న జీవో 211 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. పెంపునకు సంబంధించి విధానాలను ఖరారు చేసేందుకు షెడ్యూల్ ప్రకటించారు. జూన్ 18 నుంచి జులై 31 వరకు ...13లో..

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రెండు సార్లు భూముల ధరలను పెంచారు. 2021 జులైలో ఒక సారీ, 2022 ఫిబ్రవరిలో రెండో సారీ భూములు, భవనాల మార్కెట్ ధరలను ప్రభుత్వం పెద్ద ఎత్తున పెంచింది. రాష్ట్రం ఏర్పడక ముందున్న ధరలతో పోల్చినా, ఏర్పడ్డాక రెండు సార్లు పెంచిన సగటుతో పోల్చినా వ్యవసాయ భూముల ధరలు గరి ష్ఠంగా 150 శాతం పెరగగా, స్థిరాస్తి భూముల ధరలు 100శాతం, అపార్ట్‌మెంట్ ధరలు 50 నుంచి 80 శాతం వరకు పెరిగాయి. భూముల ...13లో..



దిగ్గజ కంపెనీల నుంచి సెబీ చీఫ్‌కు ఆదాయం

మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఐసీఐసీఐ బ్యాంక్‌లతో దోస్తీ

మరో మూడు సంస్థలతోనూ లాలూచీ

మాధబి కంపెనీకి కోట్ల రాబడి

- ఆమె భర్త దావల్‌కు సంపాదన : కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ : సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బచ్ అక్రమ ఆర్థిక లావాదేవీలు మరిన్ని బయటపడ్డాయి. అదానీ విదేశీ సంస్థలతో మాధబి అంటకాగారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ సంచలన ప్రకటన తర్వాత.. ఆమెను రోజుకో వివాదం చుట్టుముడుతోంది. దేశంలోని దిగ్గజ సంస్థలు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), ఐసీఐసీఐ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ సహా మరో మూడు కంపెనీలు మాధబి సంస్థతో ఆర్థిక లావాదేవీలు జరపడంతో ఆమెకు కోట్ల ఆదాయం సమకూరిందని ...13లో..

సుప్రీంకోర్టులో ఆరుగురు ఏఎస్‌జీల నియామకం



వివరాలు 13లో..

...3లో..

రిజర్వేషన్ల రద్దుకు సమయం రాలేదు

ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల భాగస్వామ్యం నామమాత్రమే

టాప్ 200 వ్యాపారుల్లో వీరు ఎక్కడున్నారు? : రాహుల్



5లో..

4 మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్

ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున ప్రవేశాలకు అనుమతి

కేంద్రానికి, సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు: మంత్రి దామోదర రాజనర్సింహ



హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇందిరా కాంగ్రెస్ వర్సెస్ ఆర్ఆర్ కాంగ్రెస్ మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి దినదినగండంగా మారిందనీ, ఆయన చెప్పిన వ్యక్తికి పీసీసీ పదవి రాలేదని చెప్పారు. హైకోర్టు తీర్పు విషయంలో పొన్నం వ్యాఖ్యలను చూస్తుంటే సీఎంకు, మంత్రులకు మధ్య చాలా గ్యాప్ ఉందని అర్థమవుతున్నదన్నారు. బీజేపీ వేసిన ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించడం శుభపరిణామం అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ మారితే వారి ఇండ్ల ముందు చావుడప్పులు కొట్టాలని పిలుపునిచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు అనైతికంగా వేరే పార్టీల ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను అసెంబ్లీ సభ్యత్వానికి అనర్హత వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ నిర్ణయానికి విరుద్ధంగా ఆర్ఆర్ కాంగ్రెస్ నడుచుకుంటున్నదని విమర్శించారు. ఇతర పార్టీలో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేను పీఏసీ చైర్మెన్‌గా నియమించడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ నేతలు ట్యాక్స్‌ల వసూళ్లపర్వంలో మునిగిపోయారని ఆరోపించారు. రుణమాఫీ ఎందుకు పూర్తిస్థాయిలో చేయడం లేదని ప్రశ్నించారు. హైడ్రా ఆరంభ శూరత్వమేనని విమర్శించారు.

టీజీ సెట్ పరీక్షలు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన తెలంగాణ సెట్ 2024 పరీక్షలను మంగళవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి ప్రారంభించారు. మంగళవారం ఓయూలో గల టీజీ సెట్ కార్యాలయంలో పరీక్షల ప్రశ్నా పత్రానికి పాస్ వర్డ్‌ను ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, టీజీ సెట్ కన్వీనర్ ప్రొ.జి.నరేష్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ పరీక్ష రాసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 33 వేల మందికి పైగా అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో 24 కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ) కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ ప్రొ.నరేష్‌రెడ్డి తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. సెట్ కార్యాలయం నుంచి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 12 వరకు జరగనున్న ఈ పరీక్షలకు మొత్తం 33,764 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. మంగళవారం మొదటి సెషన్‌లో జరిగిన పరీక్షలకు 75.5 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు.

ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ఓఎస్డీ ప్రొ. రెడ్యా నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం, ప్రొ.శ్రీనగేశ్, ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ప్రొ.ఐ. పాండురంగారెడ్డి, ప్రొ. సయ్యదా తలత్ సుస్తానా, ప్రొ.కరుణసాగర్, ప్రొ.చెన్నప్ప, టీజీ సెట్ పూర్వ సభ్య కార్యదర్శులు ప్రొ. బి.రాజేశ్వర్‌రెడ్డి, ప్రొ. నకులారెడ్డి, ప్రొ.పి.యాదగిరి స్వామి, ప్రొ.బి.యాదవరావు, ప్రొ సి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

చెరువులు, నాలాలను కబ్జా నుంచి విడిపించండి

- హైడ్రాతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకే ఇబ్బంది : పాయల్ శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చెరువులు, నాలాలను కబ్జా నుంచి విడిపించాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. హైడ్రాతో ఎక్కువ ఇబ్బంది పడుతున్నది పేద, మధ్యతరగతి కుటుంబాలేనని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చెరువుల సుందరీకరణ పేరుతో హైదరాబాద్‌లో 25 చెరువులను బడా కంపెనీలకు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులకు సంబంధం లేకుండా చెరువులకు ఎఫ్టీఎల్ పరిధిని ఫిక్స్ చేసి వివిధ కంపెనీలకు అనుమతులెలా జారీ చేస్తారని ప్రశ్నించారు. సల్కం చెరువులో అక్రమంగా ఎంఐఎంకి సంబంధించిన ఫాతిమా కాలేజీ నిర్మాణం చేపడితే ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్‌ని కలిసి ఫిర్యాదు చేస్తామనీ, న్యాయం చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 15 వరకు పొడిగింపు

ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈనెల 15వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం శనివారం వరకు ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు గడువున్నది. దాన్ని ఈనెల 15వ తేదీ వరకు పొడిగించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఆ కాలేజీల జాబితాను acadtgbie.cgg.gov.in , tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. గుర్తింపు లేని కాలేజీల్లో చేరొద్దని సూచించారు. విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఈనెల 15వ తేదీ వరకు ప్రవేశాలను కల్పించాలని కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆమె ఆదేశించారు.

'బునాదిగాని'పై దశాబ్దాల నిర్లక్ష్యం

వెంటనే కాల్వ పనులు పూర్తి చేయాలి

- మూసీ విషపు నీరు వద్దు.. గోదావరి జలాలివ్వాలి : సీపీఐ(ఎం) యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్
- అడ్డగూడూరు నుంచి మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభం



నవతెలంగాణ-భువనగిరి

దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న బునాదిగాని కాలువ, ధర్మారం కాల్వకు వెంటనే నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని వడపర్తి కత్వకు తరలించి భువనగిరి, బీబీనగర్ మండలంతోపాటు ఈ ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అడ్డగూడూరు నుంచి వలిగొండ మండలం పైల్వాన్‌పురం వరకు మోటర్ సైకిల్ యాత్ర నిర్వహించారు. గ్రామగ్రామానా స్థానికులు యాత్రకు స్వాగతం పలికారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో యాత్రను జహంగీర్ ప్రారంభించి మాట్లాడారు.

చిన్న నీటి పారుదల ద్వారా తక్కువ ఖర్చు.. అధిక విస్తీర్ణం సాగు అనే లక్ష్యంతో 2006లో బునాదిగాని కాల్వకు శంకుస్థాపన చేశారన్నారు. నేటికి 18 ఏండ్లు పూర్తయినా అతీగతి లేదన్నారు. 98.64 కిలోమీటర్ల కాలువ తీయాల్సి ఉండగా 34 కిలోమీటర్ల పనులు మాత్రమే అయ్యాయన్నారు. కాల్వ పరిధిలో 259 కల్వర్టు బ్రిడ్జిలు అవసరం ఉంటే 33 మాత్రమే నిర్మించారన్నారు. కాల్వ పనులు పూర్తి చేసేందుకు రూ.260 కోట్లతో ప్రతిపాదన ఉంటే నిధుల మంజూరులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బునాదిగాని కాలువ పూర్తి చేస్తే ఆ పరిధిలో ఉన్న 50 చెరువులను నింపడం ద్వారా 6000 ఎకరాలకు పైగా, 18 డిస్ట్రిబ్యుటర్ల ద్వారా 12 వేల ఎకరాలు, పాత కాలువలను మరమ్మతు చేస్తే మరో రెండు వేల ఎకరాలు, భూగర్భ జలాల పెరుగుదల ద్వారా మొత్తంగా 25000 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని వివరించారు. కరువు పీడిత ప్రాంతాలకు ఎంతో కీలకమైన బునాదిగాని కాలువను నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు ఈ ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఎన్నికల ముందు మూసీ ప్రక్షాళనపై ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చిన్న నీటి వనరులైన బునాదిగాని కాలువ, పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాల్వ, భీమ లింగ కాలువ, ఆసిఫ్ నగర్ కాలువలోకి గోదావరి జలాలు అందించాలన్నారు. మూసీ కాలుష్య రసాయన నీటితో ప్రాంత ప్రజలు, పశుపక్షాదులు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల కోసం సీపీఐ(ఎం) నిర్వహించే కార్యక్రమాల్లో రాజకీయాలకతీతంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 11 జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించి మరోమారి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిధులు కేటాయించకుండా, సమీక్షా సమావేశాలతో సమస్య పరిష్కారం కాదని, నిధులు కేటాయించి, స్థానిక ఎమ్మెల్యే ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గడువులోపు పనులు పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే క్యాపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ.. మూసీ పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, నాయకులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, పైళ్ల యాదిరెడ్డి, కూరపాటి రాములు, సిరిపంగి స్వామి, దయ్యాల నర్సింహా, గడ్డం వెంకటేష్, మద్దెపురం రాజు, బుర్ర అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్యా రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు పాల్గొన్నారు.

మహారాష్ట్ర బీజేపీ చీఫ్ కుమారుడి నిర్వాకం

రోడ్డుపై ఆడి కారుతో బీభత్సం
పలు వాహనాలను ఢీకొట్టి పరారీ



నాగపూర్ : అసలే కోతి...ఆపై కల్లు తాగింది...ఇది ఓ సామెత. కట్ చేస్తే అతను మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కులే కుమారుడు. పేరు సంకేత్ బావన్‌కులే. అతనికి ఖరీదైన ఆడి కారు ఉంది. ఇకనేం? రయ్యిమంటూ నాగపూర్‌లో జనసమ్మర్దంగా ఉన్న ఓ రోడ్డుపై కారును పరుగులు పెట్టించాడు. ఎదురుగా వచ్చిన వాహనాలను ఢీకొట్టాడు. దీనికి సంబంధించిన 14 సెకన్ల వీడియో క్లిప్పింగ్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో కారులో ఐదుగురు ప్రయాణిస్తున్నారు. సాకేత్ సహా ముగ్గురు పరారు కాగా డ్రైవర్, మరో ప్రయాణికుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

వీరందరూ ఓ బీర్ బార్ నుండి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అరెస్టయిన వారి రక్త నమూనాలను పోలీసులు సేకరించి పరీక్షకు పంపారు. బైకు మీద ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు కూడా ఈ ప్రమాదంలో గాయపడ్డారు. సాకేత్ కారు మరికొన్ని వాహనాలనూ ఢీకొంది. వాటిలో ఓ వాహనంలో ఉన్న వారు ఆడి కారును వెంబడించి మంకాపూర్ బ్రిడ్జి సమీపంలో దానిని ఆపారు. 'సెంట్రల్ పాయింట్ హోటల్ ఎదుట ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. 'రెండు కార్లు, ఓ బైక్‌ను ఢీకొన్న కారు వేగంగా వెళ్లిపోయింది. దీనికి సంబంధించి కేసు నమోదు చేశాము. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశాము' అని సితాబుల్డీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ అనామికా మిర్జాపూర్ చెప్పారు. నిందితులను అర్జున్ హారే, రౌనిత్ చిట్టంవార్‌గా గుర్తించారు.

ఆడి కారు తన కుమారుడి పేరిటే రిజిస్టర్ అయిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ అంగీకరించారు. పోలీసులు నిష్పాక్షిక విచారణ జరిపి, తప్పు చేసిన వారిని శిక్షించాలని కోరారు. చట్టం అందరికీ సమానమేనని ముక్తాయింపు ఇచ్చారు.

వినేశ్ ఫోగట్ వర్సెస్ కెప్టెన్ యోగేశ్ బైరాగి

బీజేపీ రెండో జాబితా విడుదల

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన రెండో జాబితాను బీజేపీ మంగళవారం విడుదల చేసింది. ఒలింపిక్ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌కు వ్యతిరేకంగా బీజేపీ తరుపు నుంచి కెప్టెన్ యోగేశ్ బైరాగి పోటీపడనున్నారు. అథ్లెట్ల హక్కుల కోసం పోరాడుతున్న వినేశ్ ఫోగట్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఆమె జులానా నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. కాగా బీజేపీ 21 మంది అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను విడుదల చేసింది. భారతీయ జనతా యువ మోర్చ ఉపాధ్యక్షుడిగా బైరాగి కొనసాగు తున్నారు. బీజేపీ స్పోర్ట్స్ సెల్ కో కన్వీనర్‌గా కూడా ఆయన ఉన్నారు.



మణిపూర్‌లో కర్ఫ్యూ

- మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధం

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ, నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్‌పై ప్రభుత్వం నిషేధం విధించింది. ఇప్పటికే రాష్ట్రంలో మూడు జిల్లాల్లో కర్ఫ్యూ అమల్లో ఉంది. ఈ నెల 10వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ నెల 15వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకూ లీజ్ లైన్లు, విఎస్ఎటిఎస్, బ్రాండ్‌బాండ్స్, విపిఎన్ సర్వీసులతో సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సర్వీసులపై నిషేధం విధిస్తున్నట్లు మణిపూర్ హోం డిపార్ట్‌మెంట్ ఒక ఉత్తర్వు విడుదల చేసింది. సోషల్ మీడియా ఉపయోగిస్తూ ఫోటోలు, విద్వేష ప్రసంగం, విద్వేష వీడియో మెసేజ్‌లు షేర్ చేస్తూ ప్రజలను రెచ్చగొట్టడానికి కొంత మంది సంఘ విద్రోహ శక్తులు చేస్తున్న యత్నాలను అణచివేయడానికే ఈ నిషేధం విధించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతలు, మత సామరస్యాన్ని కాపాడేందుకు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు ఎలాంటి నష్టం, ప్రమాదం జరగకుండా నిరోధించడానికి, చట్టాన్ని అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి, నకిలీ సమాచారం, పుకార్ల వ్యాప్తిని ఆపడం ద్వారా ప్రజా ప్రయోజనాలను రక్షించడానికి ఈ నిషేధం విధిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.అలాగే, మణిపూర్‌లో ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, తౌబాల్ జిల్లాల్లో ఇప్పటికే బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163(2) ప్రకారం కర్ఫ్యూ అమల్లో ఉంది.

రిజర్వేషన్ల రద్దుకు సమయం రాలేదు

ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల భాగస్వామ్యం నామమాత్రమే

- టాప్ 200 వ్యాపారుల్లో వీరుఎక్కడున్నారు?
- యూసీసీపై బీజేపీ ఏమనుకుంటుందో చూద్దాం
- అనేక అంశాలపై ఇండియా బ్లాక్‌లో ఏకాభిప్రాయం
- మోడీతో ఏకీభవించకున్నా ద్వేషించను : అమెరికా పర్యటనలో రాహుల్



వాషింగ్టన్ : భారత్‌లో రిజర్వేషన్లను రద్దు చేసే సమయం ఆసన్నం కాలేదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలో వివక్ష లేనప్పుడు, నిజాయితీ, నిష్పాక్షికత కన్పించినప్పుడు రిజర్వేషన్ల రద్దు గురించి కాంగ్రెస్ ఆలోచిస్తుందని అంటూ అయితే ఆ సమయం ఇప్పుడు రాలేదని చెప్పారు. అమెరికా పర్యటన ముగింపు సందర్భంగా ఆయన ప్రతిష్టాత్మక జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో విద్యార్థులతో ముచ్చటించారు. భారత్‌లో రిజర్వేషన్లు ఇంకా ఎంత కాలం అమలులో ఉంటాయని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాహుల్ ఈ వ్యాఖ్య చేశారు.

'ఆర్థిక గణాంకాలను తీసుకుందాం. ప్రతి వంద రూపాయలలో గిరిజనులు కేవలం పది పైసలు మాత్రమే పొందుతున్నారు. దళితులకు ఐదు రూపాయలు వస్తున్నాయి. ఓబీసీలకూ అంతే వస్తోంది. దీనిని బట్టి మనకు అర్థమవుతోంది ఏమంటే వారు తగిన భాగస్వామ్యం పొండడం లేదు' అని రాహుల్ వివరించారు. దేశంలో 90 శాతం మంది అసలు ఏ పాత్ర నిర్వహించలేకపోతున్నారని ఆయన చెప్పారు. 'భారత్‌లోని వ్యాపారవేత్తల జాబితాను పరిశీలించండి. నేను ఆ పని చేశాను. అందులో ఒక్క గిరిజనుడి పేరు చూపించండి. దళితుడి పేరు చూపండి. ఓబీసీ పేరు చూపండి. మొదటి 200 స్థానాలలో ఉన్న వారిలో ఒకే ఒక ఓబీసీ ఉన్నారని అనుకుంటున్నాను. దేశ జనాభాలో వారు 50 శాతం మంది' అని వివరించారు. అదే సమస్య అని, దాని పరిష్కారానికి ఇప్పుడు కేవలం రిజర్వేషన్లు మాత్రమే సాధనాలు కావని, వేరేవి కూడా ఉన్నాయని తెలిపారు.

'మేము చేసిన తప్పేమిటని అగ్ర వర్ణాలకు చెందిన అనేక మంది ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని ఎందుకు శిక్షిస్తారని నిలదీస్తున్నారు. మీరు అధికార వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నారు. మా దేశ పరిపాలనలో మరింత మందిని భాగస్వాములను చేయాలని మీరు ఆలోచిస్తున్నారు. మీలో ఎవరైనా అదానీయో, అంబానీయో అవుతారని నేను అనుకోవడం లేదు. అందుకు ఓ కారణం ఉంది. మీరు అలా కాలేరు. ఎందుకంటే ఆ తలుపులు మూసుకుపోయాయి' అని వ్యాఖ్యానించారు. ఉమ్మడి పౌరస్మృతిపై బీజేపీ ఆలోచన ఏమిటో తెలిసిన తర్వాతే దానిపై వ్యాఖ్యానిస్తానని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. యూసీసీని బీజేపీ ప్రతిపాదించిందని, దానిని తాము ఇంకా పరిశీలించలేదని, వారి ఆలోచన ఏమిటో తమకు తెలియదని అన్నారు. ఇండియా కూటమిలో అభిప్రాయబేధాలు ఉన్నాయని, అయితే పలు అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పారు.

'రాజ్యాంగాన్ని పరిరక్షించాలని మేము అంగీకారానికి వచ్చాము. కులగణనపై మాలో చాలా మందికి అంగీకారం కుదిరింది. అదానీ, అంబానీలు దేశంలో కనీసం ఒక్క వ్యాపారాన్ని అయినా నిర్వహించకూడదని మేము భావిస్తున్నాము.

సంకీర్ణంలో రాకపోకలు సర్వసాధారణమే. అది సహజం. అందులో తప్పేమీ లేదు. సంకీర్ణాలతో మేము పలు ప్రభుత్వాలను నడిపాము. మరోసారి ఆ పని చేస్తామన్న నమ్మకం ఉంది' అని రాహుల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయాలతో తాను ఏకీభవించనని, అంతమాత్రాన ఆయనను ద్వేషించనని రాహుల్ అన్నారు. 'ఆయనకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. నేను వాటితో ఏకీభవించను. కానీ ఆయనను ద్వేషించను' అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై నిప్పులు చెరిగారు. భారతదేశం అనేది వేర్వేరు అంశాల గుత్తి అని అవి తప్పుగా అర్థం చేసుకుంటున్నాయని తెలిపారు. జాతిని పునర్నిర్వచించాల్సిన అవసరం లేదని, అది వేర్వేరు భాషలు, సంప్రదాయాలు, మతాలు, సంస్కృతుల సమ్మేళనమని రాహుల్ గాంధీ వివరించారు.

పెండింగ్‌లో లైంగికదాడి, పోక్సో కేసులు



న్యూఢిల్లీ : లైంగికదాడి, పోక్సో కేసుల విచారణలో ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టు(ఎఫ్‌టీఎస్‌సీ)ల నుంచి ఆశించినంత వేగం కనిపించటం లేదు. దీంతో దేశవ్యాప్తంగా రెండు లక్షలకు పైగా కేసులు ఈ కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి. 2.14 లక్షలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయి. 'ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్' రూపొందించిన ఫాస్ట్ ట్రాకింగ్ జస్టిస్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

ఈ నివేదిక సమాచారం ప్రకారం.. లైంగికదాడి, పోక్సో కేసులలో సత్వర న్యాయ విచారణ కోసం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం ఎఫ్‌టీఎస్‌సీలను ఏర్పాటు చేసింది. 2019 అక్టోబర్‌లో ఎఫ్‌టీఎస్‌సీ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. ఇక అప్పటి నుంచి గతేడాది డిసెంబర్ నాటికి మొత్తం 4,16,638 లైంగికదాడి, పోక్సో కేసులలో 52 శాతం కేసుల (2,14,463)ను ఎఫ్‌టీఎస్‌సీలు క్లియర్ చేశాయి.

అయితే, గతేడాది డిసెంబర్ నాటికి పెండింగ్‌లో ఉన్న ఈ రెండు లక్షలకు పైగా కేసులను ఏడాదిలోగా క్లియర్ చేయటానికి ఎఫ్‌టీఎస్‌సీల పైన పెద్ద భారమే పడనున్నది. ఈ లెక్కన రోజుకు దాదాపు 554 కేసులను (అంటే ప్రతి మూడు నిమిషాలకు ఒకటి) కోర్టులు పరిష్కరించాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎస్‌సీ పథకం కింద ఏర్పాటు చేసిన 1023 కోర్టులలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 755 ఎఫ్‌టీఎస్‌సీలు పని చేస్తున్నాయి. ఇందులో 410 పోక్సోకోర్టులు ఉన్నాయి. ఎఫ్‌టీఎస్‌సీల ప్రస్తుత డిస్పోజల్ రేటు ఏడాదికి 76,319 కేసులుగా ఉన్నాయి. ఒకవేళ కొత్తకేసులేవీ వచ్చి చేరకుంటే, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను క్లియర్ చేయటానికి కోర్టులకు దాదాపు మూడేండ్ల సమయం పడుతుంది. నిర్దిష్ట సమయంలోగా కేసులను పరిష్కరించటానికి పథకం కింద మిగిలిన 268 ఎఫ్‌టీఎస్‌సీలను కూడా క్రియాత్మకంగా మార్చాలనీ, కనీసం 1000 ఎఫ్‌టీఎస్‌సీలను ఏర్పాటు చేయాలని 'ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్' సూచించింది. ఎఫ్‌టీఎస్‌సీల ముందుకు వస్తున్న కేసుల సంఖ్య ఏటికేడు పెరుగుతున్నది. 2020లో 1,95,991గా ఉన్న కేసుల సంఖ్య 2023 నాటికి 2,78,494కు పెరిగింది. కాబట్టి రానున్న కాలంలో కొత్త కేసులు కూడా వచ్చి చేరితే పెండింగ్ కేసులను పరిష్కరించటం సవాలుగానే మారనున్నది. ఎఫ్‌టీఎస్‌సీలు పరిష్కరిస్తున్న కేసుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరగటం కొంత వరకు సానుకూల అంశం. 2020లో పరిష్కారమైన కేసుల సంఖ్య 37,148 గా ఉండగా.. అది 2023 నాటికి 76,319కి పెరిగింది.

హర్యానా సీఎం నాయబ్‌సింగ్ సైనీ నామినేషన్

- లద్వా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ

చండీగఢ్ :హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. గెలుపే లక్ష్యంగా ఆయా పార్టీలు వ్యూహప్రతివ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. మరోవైపు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. వివిధ పార్టీల తరఫున బరిలో నిలువనున్న అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. హర్యానా సీఎం నాయబ్‌సింగ్ సైనీ తాజాగా నామినేషన్ వేశారు. లద్వా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆయన బరిలో దిగుతున్నారు. ఈ సందర్భంగా నాయబ్ సింగ్‌తోపాటు హర్యానా మాజీ సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ కూడా ఉన్నారు. హర్యానాలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాలకు అక్టోబర్ 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఓట్లను లెక్కించనున్నారు.

అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేస్తోన్న

భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు

- మరిన్ని సవాళ్లు విసురుతున్న వాతావరణ మార్పులు
- డబ్ల్యూటిఓ నివేదిక హెచ్చరిక



జెనీవా : భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పులు వంటి కొత్తగా ఆవిర్భవిస్తున్న అంతర్జాతీయ ధోరణులు వాణిజ్య ఆధారిత అభివృద్ధి దృశ్యాన్ని పునర్నిర్మిస్తున్నాయని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) పేర్కొంది. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. భౌగోళికంగా, రాజకీయంగా తలెత్తే ఉద్రిక్తతలు, ప్రాంతీయ ఘర్షణలు, వాణిజ్య ఆంక్షలు ఇవన్నీ కలిసి గత 30ఏళ్ళలో ప్రపంచ ఆర్థికాభివృద్ధి పునాదిని తీవ్రంగా ప్రభావితం చేశాయని 2024 సంవత్సరానికి విడుదల చేసిన 'ప్రపంచ వాణిజ్య నివేదిక ' లో డబ్ల్యుటిఓ అంచనా వేసింది. ఈ పరిస్థితులు వాణిజ్య విభజనకు దారి తీసే అవకాశాలు వున్నాయని పేర్కొంది. మరోవైపు, పెరిగిన పెట్టుబడులు, ఆధునిక తయారీ నైపుణ్యాల తీవ్రత కారణంగా తయారీ రంగ అభివృద్ధికి అవకాశాలనేవి తక్కువ ఆదాయాన్నిచ్చే ఆర్థిక వ్యవస్థల్లో తగ్గిపోయాయి. ఇదిలావుండగా, వాతావరణ మార్పులనేవి మరింత తీవ్రమైన సవాళ్ళను విసురుతున్నాయి. ముఖ్యంగా ఈ తక్కువ ఆదాయ దేశాల్లో పరిస్థితి మరీ దారుణంగా వుంటోందని నివేదిక పేర్కొంది. అయితే కొత్తగా ఆవిర్భవించే ఈ ధోరణులు కొత్త అవకాశాలను కూడా తీసుకువస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఉదాహరణకు, డిజిటలైజేషన్ ద్వారా వాణిజ్య వ్యయాలను వర్ధమాన దేశాలు తగ్గించుకోగలుగు తున్నాయి. సేవా నేతృత్వ వృద్ధివైపు అడుగులు వేస్తు న్నాయి. లేదా అభివృద్ధిని సాధించేందుకు అంతర్జాతీయ హరిత పరివర్తనా క్రమంలో పునర్వినియోగ వనరుల డిమాండ్‌ను ఉపయోగించుకుంటున్నాయి. 30ఏళ్ళ క్రితం డబ్ల్యుటిఓ ఏర్పడినప్పటి నుండి ఆర్థిక వ్యవస్థల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించడంలో వాణిజ్య మనేది కీలక పాత్ర పోషిస్తుందనడానికి బలమైన సాక్ష్యాధారాలను నివేదిక అందచేసింది. పేదరికాన్ని తగ్గించడంలో, భాగస్వామ్య సంక్షేమాన్ని సృష్టించడంలో వాణిజ్యం యొక్క పరివర్తనా పాత్రను పునరుద్ఘాటించడం ఈ నివేదిక నుండి దూరం జరిగే అంశమే అవగలదని డబ్ల్యుటిఓ డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజి ఒకొంజో ఇవెలా, నివేదికకు తన ముందు మాటలో పేర్కొన్నారు. అయితే, గత 30ఏళ్ళ సార్వజనీకరణ క్రమంలో వెనుకబడిన ప్రజల కోసం, ఆర్థిక వ్యవస్థల కోసం వాణిజ్యం, డబ్ల్యుటిఓ మరింత మెరుగ్గా పనిచేయగలిగేలా చేయడానికి మనం మరింత చేయాల్సి వుందన్నది రెండో అంశమని ఆమె పేర్కొన్నారు. 1996-2021 మధ్య జిడిపిలో అధిక వాణిజ్యం వాటాకు తక్కువ, మధ్య ఆదాయం కలిగిన ఆర్థిక వ్యవస్థల్లో శీఘ్రగతి అభివృద్ధికి మధ్య బలమైన సంబంధముందని నివేదిక పేర్కొంది. అధిక ఆదాయం కలిగిన దేశాల్లో తలసరి జిడిపిలో గల అంతరాన్ని తగ్గించడంలో కూడా దోహదపడిందని పేర్కొంది. వృత్తిపరమైన శిక్షణ, నిరుద్యోగ భృతి, మరింత నైపు ణ్యాలతో కూడిన కార్మిక వర్గం కోసం విద్య, తక్కువ ధరల వల్ల వినియోగదారులు లబ్ధికి హామీ కల్పిస్తూ పోటీ విధా నం రూపొందించడం, అలాగే సమర్ధవంతమైన మౌలిక వసతుల కల్పన, ఆర్థిక మార్కెట్లు బాగా పని చేసేలా చూడడం వంటి దేశీయ విధానాలు చేపట్టాల్సిన అవసరం వుందని డబ్ల్యుటిఓ నొక్కి చెప్పింది. వాణిజ్య వ్యయాలను తగ్గించాలని, డిజిటల్ అంతరాలను తగ్గించాలని కోరింది. అంతర్జాతీ య సంస్థలు, సంఘాల మధ్య మరింత మెరుగైన సమన్వయం వుండాలని నివేదిక పిలుపిచ్చింది. వాణిజ్య విధానాలు, అనుబంధ విధానాల మధ్య అంతరా లను తగ్గించడానికి, పలు దేశాల ఆర్థిక వ్యవస్థల మధ్య, అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో అందరినీ కలుపుకుని పోవడాన్ని పెంచుకోవడానికి ఇది దోహదపడుతుందని పేర్కొంది.

ఎందుకూ కొరగాని నైపుణ్యం

ఇజ్రాయిల్‌లో భారతీయుల వెట్టి చాకిరీ

- నియామకాలకు ముందు మూడు ఒడపోతలు
- ఇప్పుడేమో అనుభవం లేదని కుంటిసాకులు
- కష్టాలు భరించలేక తిరుగు ప్రయాణం



న్యూఢిల్లీ : దేశం కాని దేశంలో వెట్టి చాకిరీ చేస్తూ అష్టకష్టాలు పడుతున్న భారతీయ కార్మికుల వెతల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇజ్రాయిల్‌లో ఉద్యోగం సంపాదించేందుకు నైపుణ్య పరీక్షకు హాజరై తీరా అక్కడికి చేరుకున్న తర్వాత కానీ వారికి వాస్తవ పరిస్థితులు బోధపడడం లేదు. నైపుణ్య పరీక్షలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ అక్కడ దానితో ఏ మాత్రం సంబంధం ఉండదు. చేసేది కార్మికుడిగా గొడ్డు చాకిరీ మాత్రమే. ఉదాహరణకు నిర్మాణ రంగంలో పని కోసం వెళ్లిన ఛోటే లాల్ బిండ్ 12 రోజులకే ఉపాధి కోల్పోయి చివరికి జెరుసలేం సమీపంలోని ఓ కాస్మెటిక్స్ ఫ్యాక్టరీలో గంటకు రూ.800 సంపాదిస్తున్నాడు. వీణా నాథ్ గుప్తా ఏప్రిల్‌లో ఇజ్రాయిల్‌లో అడుగు పెట్టాడు. అతనిని వేర్వేరు నగరాలకు తిప్పుతున్నారు. ఇప్పుడు ఎక్కడ ఉన్నదీ తనకు తెలియడం లేదని చెప్పాడు. ఓ కార్మికుడిగా పని చేస్తూ పొట్ట నింపుకుంటున్నాడు. కార్పెంటర్ అమరేష్ మదేషియాదీ ఇదే కథ. టెల్ అవీవ్‌లో ఎనిమిది వారాలు కార్మికుడిగా పనిచేశాడు. ఇప్పుడు సిమెంటు బస్తాలు, ఇనుప రాడ్లు మోస్తున్నాడు.

ఇది మచ్చుకు కొందరి వ్యథ మాత్రమే. ద్వైపాక్షిక ఉద్యోగ పథకంలో భాగంగా అనేక మంది భారతీయులు ఇజ్రాయిల్ వెళ్లారు. నిర్మాణ రంగంలో పని కోసం వీరిని తీసుకుంటున్నామని చెబుతారు. గత సంవత్సరం అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడి తర్వాత ఇజ్రాయిల్‌లో పనిచేస్తున్న లక్ష మంది పాలస్తీనీయులపై నిషేధం విధించారు. దీంతో అక్కడ పనివారి అవసరం ఏర్పడింది. భారతీయులలో నిరుద్యోగాన్ని ఆసరాగా చేసుకొని వారికి వల వేశారు. ఆ వలలో పడిన అనేక మంది ఇజ్రాయిల్ బాట పట్టి ఇప్పుడు నానా అవస్థలు పడుతున్నారు. మన దేశంలో వారు చేసిన పనికి, ప్రస్తుతం అక్కడ చేస్తున్న పనికి ఏ మాత్రం పొంతన లేదు. వారి నైపుణ్యం ఎందుకూ పనికి రావడం లేదు. ఇజ్రాయిల్ తరలించే ముందు వారికి ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అయ్యాయి. నెలకు సగటున నికరంగా రూ.1.9 లక్షల వేతనం ఇస్తామని ఆశ చూపి వివిధ పనులలో నైపుణ్యం కలిగిన పనివారిని ఇజ్రాయిల్ తీసికెళ్లారు. ఇందుకు మోడీ ప్రభుత్వం సహకరించింది. ఇజ్రాయిల్ అధికారులు మన కార్మికులకు నిర్మాణ రంగంలో పని కల్పించాల్సింది పోయి వారిని నైపుణ్యం లేని పనులకు, నిర్మాణేతర రంగాలలో పారిశ్రామిక ఉద్యోగాలకు పంపారు. రెండు దేశాల మధ్య ఉన్న ముఖ్యమైన సంబంధాలు దెబ్బతినకుండా చూసేందుకే ఇజ్రాయిల్ అధికారులు ఈ ఎత్తుగడ పన్నారు. దీనిపై ఇజ్రాయిల్ రాయబార కార్యాలయ అధికారులను సంప్రదించగా నియామక ప్రక్రియతో తమకు ఎలాంటి సంబంధం ఉండదని తేల్చేశారు.

భారతీయ కార్మికులతో బయలు దేరిన మొదటి విమానం ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్‌కు చేరి నాలుగు నెలలు అయింది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా నియమితులైన ఐదారు వందల మంది కార్మికులు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం అందించిన వివరాల ప్రకారం అక్కడ ఐదు వేల మంది భారతీయ కార్మికులను నియమించారు. దానికి ముందు హర్యానా, యూపీ, తెలంగాణ రాష్ట్రాలలో మూడు విడతలుగా వారికి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. అయితే వీరిలో చాలా మందికి నిర్మాణ రంగం పనులలో అనుభవం లేదని అక్కడి అధికారులు ఫిర్యాదు చేస్తున్నారు. ఇజ్రాయిల్ బిల్డర్లు వీరితో పని చేయించుకునేందుకు నిరాకరించారని, ఇతర దేశాల నుండి కార్మికులను పిలిపించాలని కోరారని తెలిపారు. నిర్మాణ రంగంలో కార్మికుల అనుభవాన్ని సరిగా అంచనా వేయలేకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని వివరించారు. మే తర్వాత రెండు వేల మంది భారతీయ కార్మికుల వీసాలు, కాంట్రాక్టులను రద్దు చేశారని చెప్పారు.ఈ నేపథ్యంలోనే భారతీయ కార్మికులకు ఇతర పనులు అప్పగించామని జూన్ 24న ఇజ్రాయిల్ పాప్యులేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ అథారిటీ (పీఐబీఏ) ఓ అధికారిక నోట్ విడుదల చేసింది. ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చింది. కార్మికులకు ఈ నెలలోనే మరో విడత నైపుణ్య పరీక్ష నిర్వహించేందుకు ఇజ్రాయిల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

సంక్షేమంపై ప్రయి'వేటు'!

సంపాదకీయం

అద్దాల మేడల నిర్మాణంలో రాళ్లెత్తే కూలీలు వారు. రెక్కాడితే కానీ డొక్కాడని బడుగు జీవులు. అడ్డాలపై నిలబడి పనికోసం పడిగాపులు పడుతుంటారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులు, సంక్షేమ పథకాలు సాధించుకున్నారు. ఇప్పుడు ఆ పథకాల నుండి ప్రభుత్వం తప్పుకోజూస్తున్నది. ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించి చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తోంది. దీని కోసం టెండర్లను కూడా ఆహ్వానించింది. దీంతో భవన నిర్మాణ కార్మికులకు ఇబ్బందులు ఎదురుకానున్నాయి.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో 2009లో వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేశారు. దీని ఆధ్వర్యంలో 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఇందులోని ప్రమాద మరణం, సహజ మరణం, పాక్షిక, శాశ్వత అంగవైకల్యానికి సంబంధించిన పథకాలను ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగిస్తామంటూ ఆగస్టు 21వ తేదీన ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ఈ పథకాలను ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించడం వల్ల వచ్చే ఆ కాస్త ప్రయోజనాలు కూడా అందకుండా పోతాయేమోనని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. వీరి వేదనలో నిజం లేకపోలేదు. ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే అనేక తప్పులు చూపి, సాకులు వెదికి కార్మికులకు రావల్సిన నష్టపరిహారం అందకుండా చేస్తున్నారు. ఇక (ప్రయివేటు) ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగిస్తే సమస్య ఎంత జఠిలమవుతుందో ప్రత్యేకంగా చెప్పక్కరలేదు.

> ఒకపక్క అడ్డాల్లో మౌలిక సదుపాయాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేరళ, పంజాబ్, ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రాలు 60 ఏండ్లు దాటిన కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఇలాంటివేవీ అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కార్మిక సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేస్తుందనుకుంటే ముఖ్యమైన స్కీంలను హడావుడిగా ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగిస్తామంటున్నది. అందుకే కార్మికులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పునరాలోచించాలి.



ఇందులో అనేక తిరకాసులు కూడా ఉన్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డులో తమ పేర్లు నమోదు చేసుకున్న కార్మికులు 25,71,880. వీరంతా ప్రతి ఐదేండ్లకు ఓసారి రెన్యువల్ చేయించుకోవల్సి వుంటుంది. అనేక సమస్యలతో ప్రస్తుతం 15,10,330 మంది మాత్రమే రెన్యువల్ చేయించుకున్నారు. ప్రభుత్వం వీరిని మాత్రమే కార్మికులుగా గుర్తిస్తోంది. మిగిలిన వారిని ఈ స్కీమ్ పరిధిలో చూపించడం లేదు. మరో విషయం గిగ్ వర్కర్స్(ఆన్‌లైన్ కార్మికులు)ను కూడా ఇందులో కలుపుతామంటున్నారు. అయితే వీళ్లకు ప్రీమియం ఎవరు కడతారనేదాంట్లో స్పష్టత లేదు.

నిబంధనల ప్రకారం పది లక్షల రూపాయలకు మించి కట్టే ప్రతి భవనానికి ఆ యజమాని పర్మిషన్ల సమ యంలో ప్రభుత్వానికి ఒక శాతం చెల్లించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇలా రూ.5,700 కోట్లు బోర్డులో జమయ్యాయి. ఇందులో రూ.4,262 కోట్లు మాత్రమే కార్మికుల సంక్షేమానికి అందాయి. మిగిలిన మొత్తం గత ప్రభుత్వ హయాంలో ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు ఖర్చు చేసుకున్నారు. చట్టం ప్రకారం ఒక శాఖకు చెందిన నిధులను మరో శాఖకు మళ్లించే హక్కు ప్రభుత్వానికే లేదు. అయినా న్యాయంగా కార్మికులకు అందాల్సిన నిధులను అధికారులు దారి మళ్లించారు. వాస్తవానికి 1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డుకు కార్మిక సంఘ నాయకులతో ఓ అడ్వయిజరీ కమిటీ నియమించాలి. నిధులు ఖర్చు పెట్టాలన్నా, మార్పులేమైనా చేయాలన్నా ఈ కమిటీ నిర్ణయించాలి. అలాంటి కమిటీ మన రాష్ట్రంలో అసలు లేకపోవడమే ఈ సమస్యలకు ప్రధాన కారణం.

మరో ముఖ్యమైన విషయం ఈ పదేండ్లలో రాష్ట్రంలో కేవలం 5639 మంది మరణం ద్వారా, 627 మంది అంగవైకల్యం ద్వారా ఈ పథకాల నుండి ప్రయోజనం పొందారు. కానీ ప్రీమియం మాత్రం ప్రభుత్వం ప్రతి ఏడాది అందరికీ చెల్లిస్తుంది. దాంతో పెద్ద మొత్తంలో అందులో డబ్బు జమవుతుంది. వడ్డీ కూడా బాగానే వస్తుంది. ఇదంతా ప్రస్తుతం వెల్ఫేర్ బోర్డ్ ఆధ్వర్యంలో ఉంది. అయితే ఐఆర్‌డీఏ పరిధిలోని ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగిస్తామని అంటున్నారు. అందులో ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రయివేటు కంపెనీలు కూడా ఉన్నాయి. ఏ కంపెనీలకు అప్పగిస్తారనేదాంట్లో స్పష్టత లేదు. ఒకవేళ ప్రయివేటు వారికి అప్పగిస్తే కార్మికుల నిధిని ఇన్సురెన్స్ కంపెనీలు స్వాహా చేసే ప్రమాదముంది.

ఒకపక్క అడ్డాల్లో మౌలిక సదుపాయాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేరళ, పంజాబ్, ఢిల్లీ, హర్యానా, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రాలు 60 ఏండ్లు దాటిన కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం ఇలాంటివేవీ అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కార్మిక సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేస్తుందనుకుంటే ముఖ్యమైన స్కీంలను హడావుడిగా ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగిస్తామంటున్నది. అందుకే కార్మికులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పునరాలోచించాలి. కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి. ఎట్టిపరిస్థితుల్లో కార్మిక సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అమలు చేయాలి. ఒకవేళ అప్ప గించాల్సి వస్తే ఎల్‌ఐసీ వంటి ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే అప్పగించాలి. అప్పుడే కార్మికులకు మేలు జరుగుతుంది. అలాగే వెంటనే వెల్ఫేర్ బోర్డ్ అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ఇది సర్కారు బాధ్యత.

ఆకాశం నిప్పుల వాన
కురిపిస్తుంది
మృత్యువు వికటాట్టహాసం
చేస్తుంది
నేల నలుదిక్కుల నెత్తురు
చిమ్ముతుంది
నెనరు లేని ఆకాశం రక్త
వర్ణంలో
మరో రోజుకు
పురుడు పోస్తుంది
పసి మొగ్గలు అర్థాంతరంగా
అంతర్థానమవుతాయి
రెక్క విరిగిన తెల్ల పావురం
నిశ్శబ్దంగా కన్నీటి చుక్క
విడుస్తుంది
మృత్యు శిశిరం
మరో ఆకు రాలుస్తుంది

నెత్తుటి రుతువు



ఆయుధాలు రాజకీయాలని
నిర్ణయిస్తాయి
వాణిజ్యం యుద్ధాల్ని
ఎగుమతి చేస్తాయి
లాభాలు భావజాలానికి
దర్శకత్వం వహిస్తాయి
శిఖరాగ్ర సమావేశాల్లో
రెండు క్షిపణులు
చిరునవ్వులతో కరచాలనం
చేసుకుంటాయి
మరో రెండు
యుద్ధ ట్యాంకులు
పశ్చిమాసియాలో శాంతి
కోసం పరితపిస్తాయి
రహస్యంగా మరో యుద్ధానికి
ఒప్పందం జరిగిపోతుంది

ఆయుధ కాంట్రాక్టు పత్రాలపై
చేసిన సంతకాల సిరా
ఆరకముందే
రెండు ఆసుపత్రులు
నేలమట్టమవుతాయి
మరుక్షణం మరో రెండు
స్కూళ్లు
బూడిద కుప్పలౌతాయి
పసిపిల్లలు అనాథలవుతారు
ప్రపంచం కన్నీటితో
నివాళులర్పిస్తుంది

మానవత్వ హననానికి
ప్రపంచ పెట్టుబడి
ఐక్యరాజ్యసమితి సాక్షిగా
మరోసారి
ప్రతిన బూనుతుంది

- టి.హరికృష్ణ.
9494037288

ఒక యుద్ధంతో సంభాషణ



రమేష్ రాంపల్లి


సాయంకాలపు నీరెండకు ఆకాశం వెండిమబ్బులతో కొత్త కాంతులీనుతోంది. వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉంది. మెల్లగా వాన చినుకులు రాలుతుండగా ఆ సాయంత్రం మిత్రులతో కలిసి ఒక యోధుడిని చూడటానికి వెళ్లాను. చుట్టూ పచ్చని చేలు, చేల గట్టున పెద్దపెద్ద చెట్లు, ఆ చెట్ల మధ్యన పదో పదిహేనో ఇండ్లు. అందులో ఓ ఇంట్లో...పరుగులు తీసి, పరవళ్లు తొక్కి, ప్రళయగర్జనలు చేసి శాంతించిన జీవనదిలా ఉన్నాడాయన. ముగ్గుబుట్టలాంటి జుట్టు, కాంతులీనే కళ్లు, బంగారు రంగులో నిగనిగలాడే వళ్లు, తెల్లని దోవతీ, ఏ ఆచ్ఛాదనా లేని ఒంటిపై ఎర్రని కండువాతో ఓ నులక మంచంలో కూర్చుని ఉన్నాడు.

నాతోపాటే వచ్చిన మిత్రబృందమంతా "నమస్తే కామ్రేడ్" అని పలకరించింది.

పిడికిలి బిగించి "లాల్ సలామ్" అని బదులిచ్చాడు.

"ఎట్లున్నవే.." అంటూ పక్కన కూర్చుని సంభాషణ ప్రారంభించాం..

"రెండేండ్ల కింద జారిపడ్డ. తుంటిబొక్క ఇరిగింది. ఆపరేషన్ చేయించుకున్న. అప్పటి నుంచి మంచానికే కట్టేసినట్లైంది" ఒకింత బాధను వ్యక్తం చేస్తూ చెప్పుకొచ్చాడు. అంతలోనే తేరుకుని "నా బాగుకేంగానీ మన పార్టీ ఎట్లుంది కామ్రేడ్? మన నాయకులేమంటుండ్రు?" అని అడిగాడు. నేనేదో సమాధానం చెప్పబోతుండగానే..."ఏం ఫికర్లేదు... ఎదురుదెబ్బలకు జడువొద్దు. ఎప్పటికైనా మనదే గెలుపు" అని ఆయన చెపుతుంటే... ఆత్మవిశ్వాసానికి నిలువెత్తురూపంలా కనిపించాడు. రెపరెపలాడే ఎర్రజెండాలా అనిపించాడు. నూటా ఆరేళ్ల పైబడుతున్నా నిరాశా నిస్పృహలను దరిచేరనివ్వని ఆ పండుటాకును గుండెలకత్తుకుని, పాదాలకు ప్రణమిల్లకుండా ఉండలేకపోయాం.



ధర్మాపురం పడమటి తండా ఓ తెల్లవారుజామున కన్న కల ధర్మ్యానాయక్. ఆ కల నిజమై కడవెండి కొండల్లో నడకనేర్చి, పాలకుర్తి దారుల్లో సంఘమై నినదించి ఒక మహోన్నత పోరాటానికి, చరిత్రకూ నేడు ప్రతినిధిగా నిలబడి ఉన్నాడు దర్మ్యానాయక్. తనను మొదటిసారి కలిసిప్పుడు ఆయనకు నూరేళ్లు. ఇప్పుడు నూటా ఆరేళ్లు. అప్పటికీ ఇప్పటికీ ఆయన ఒంట్లో బలం తగ్గిందేగానీ ఆలోచనల్లో పదును తగ్గలేదు. ఆయన తన తెలంగాణ సాయుధ పోరాట అనుభవాలను ఒక్కొక్కటిగా వివరిస్తుంటే మా కళ్లు చెమ్మగిల్లి, వళ్లు జలదరించిన సందర్భాలు అనేకం....

"నరహంతకులు విసునూరు దేశముఖ్‌లు... తండ్రి రాంచంద్రారెడ్డే క్రూరుడనుకుంటే, వాని కొడుకు బాబు దొర (జగన్మోహన్ రెడ్డి) మహాక్రూరుడు. కనిపించిన పడుచుపిల్లనల్లా పాడుచేస్తూ, ప్రజలను చిత్రహింసలు పెట్టిన ఆ నరరూప రాక్షసున్ని నా చేతులమీదుగా మట్టుబెట్టడం నా జీవితానికో తృప్తి" అంటూ ఆయన ఆనాటి ఘటనను వివరిస్తుంటే శరీరం రోమాంచితమయింది.

"దొరల అరాచకాల మీద జనం కోపంతో రగిలిపోతున్న రోజులవి. సాయుధ పోరాటం ఊపందుకుంది. గెరిల్లా దళాలు సమరోత్సాహంతో ప్రజాకంటకులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పల్లెపల్లెకు విస్తరించిన సంఘం అండతో ప్రజలు తిరుగబడుతున్నారు. అప్పటివరకూ ఆడిందే ఆటగా అరాచకాలు సాగించిన దొరలూ జాగీర్దార్లూ గడీలు దాటి బయటికి రావడానికే భయపడుతున్నరు. ఊర్లనొదిలి పట్టణాలకు పారిపోతున్నరు. అలాంటి రోజుల్లో 'బాబుదొర పారిపోతుండు' అనే వార్త మా దళానికి చేరింది. అర్ధరాత్రి ఒంటరిగా కచ్చడం కట్టుకుని బయలుదేరిన దొరోడు జనగాం రైల్వేస్టేషన్‌లో రైలెక్కి పట్నం పారిపోవాలనుకున్నడు. ఆ వార్త తెల్వంగనే గబ్బెట తిరుమల్‌రెడ్డి నాయకత్వంలోని మా దళం రహస్యంగా జనగాంకు చేరుకుంది. ఆ నరహంతకున్ని ఎలాగైనా పట్టుకుని మట్టుబెట్టాలన్నది మా లక్ష్యం. కానీ ఆశ్చర్యంగా అప్పటికే ఎటుచూసినా జనంతో జనగాం కిటకిటలాడు తోంది. అంత జనాన్ని చూసి ఇక ఏ పోలీసూ మమ్మల్ని ఏం చేయలేదని నిర్ధారించుకున్నాం. అప్పటివరకూ రహస్యంగా ఉంచిన మా ఆయుధాలను బయటకు తీసి భుజాలకు ధరించాం. అది చూసి జనం జయజయధ్వానాలు చేశారు. ఇంతలో దొరోడు పోలీస్ స్టేషన్లోనే దాక్కున్నాడనే జాడ తెలిసింది. స్టేషన్ మీదికి దండెత్తాం. భయపడ్డ అమీనోడు వాడ్ని దొడ్డిదారిన బయటికి తోలిండు. దూరంగా స్టేషన్ వెనుకవైపునుంచి చేతిలో పిస్తోలుతో పారిపోతూ దొరోడు నా కంటబడ్డడు. నేను వాని వెంటబడ్డ.. నా వెనుకే మా సాయుధ దళం.. రైల్వేస్టేషన్‌కు దూరంగా ఆగివుంది ఓ మాల్‌గాడీ. వంగ బడి దాని కిందంగ పట్టాలు దాటుతుండు.. వెనుకనుండి గల్లా పట్టి గుంజి ఈడ్చుకుంట రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న మర్రిచెట్టుకింద పడేసిన. తుపాకీ మడమతో డొక్కలో ఒక్క గుద్దు గుద్దితే గెక్కుమని బొక్కబోర్ల పడ్డడు కొడుకు. రెండో దెబ్బ వేద్దామని తుపాకీ పైకి లేపిన.. కానీ అప్పటికే అక్కడ కిక్కిరిసిన జనం నాకా అవకాశం ఇవ్వలేదు. ఒక్కసారిగా మీదబడి కుక్కను కొట్టినట్టు కొట్టబట్టిండ్రు. తుప్ప తుప్ప ఊంచుకుంట, చెప్పులతో కొడుతుంటే దొరోడు 'దూప దూప' అంటూ ఆయాసపడుతుండు. అదిగో అప్పుడొచ్చింది మా వదిన పూలమ్మ... మహా అందగత్తె. దొరోడు ఎన్నిసార్లు చెరబట్టాలని చూసినా ఆమె వాడి చేతికి చిక్కలే.. భర్తను సాయుధ పోరాటానికి పంపింది. కొడుకును కొరియర్‌గా మార్చింది. ఆమె సాయుధ దళాలకు అన్నం పెట్టే అమ్మయింది. ఇంటినే ఓ పోరాట కేంద్రంగా మార్చింది. కక్ష గట్టిన దొరోడు ఆ కుటుంబాన్ని ఎన్ని చిత్రహింసలు పెట్టినా ఆమె వాడికి లొంగలే. కానీ, గుండెల్లో ఎంత బాధను మోసిందో ఏమో.. కండ్లల్లో నీళ్లతోపాటే నిప్పులూ కురిపిస్తూ సివంగిలా దూసుకొచ్చింది. చేతికి చిక్కిన దొరోడి గుండెలమీద కాలు పెట్టి, బిగ్గరగా మాట్లాడటం మొదలుపెట్టింది...

'మనలను నరకయాతనలు పెట్టిన వీడు ఈ రోజు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండు. జీవిగంజి కోసం అల్లాడుతుండు. వీనికి నేను జీవిగంజి పోస్తున్నా.. మీరందరూ నాకు కొడుకుల్లాంటోళ్లే.. నేను మీ అమ్మలాంటిదాన్ని.. మీరెవరూ ఏమనుకోవద్దు బిడ్డా...' అంటూ బోరున ఏడుస్తూ అందరూ చూస్తుండగానే వాడి నోట్లో మూత్రం పోసి, ఎడమ కాలితో మొహం మీద ఒక తన్ను తన్ని పక్కకు జరిగింది. అంతే.. కట్టలు తెగిన ఆవేశంతో జనం వాడ్ని అక్కడికక్కడే తొక్కితొక్కి చంపిండ్రు." అని చెపుతూ కంటనీరు బెట్టుకున్నాడు. ఈ భావోద్వేగపూరితమైన సన్నివేశం మా గుండెల్ని కదిలించింది. ఓ నూటా ఆరేళ్ల జీవధార తన చరిత్రను కన్నీరుగా మార్చి మా దోసిట్లో పోస్తోందా అన్న భావన కలిగించింది.

నాటి ఆ చారిత్రక రైతాంగ పోరాటంలో సాయుధులై పోరాడిన వారిలో మిగిలివున్న ఒకే ఒక్కడు కామ్రేడ్ దర్మ్యానాయక్. సంఘం నేతృత్వంలో వందల ఎకరాలు తన చేతులమీదుగా పంచినా తనకంటూ గుంటెడు భూమిని తీసుకోలేదు. పదహారేండ్లు గ్రామసర్పంచ్‌గా కొనసాగినా ఒక్క రూపాయి వెనకేసుకోలేదు. అందుకు ఆయనలో రవ్వంత కూడా బాధలేదు. పార్టీ ప్రమాణాలకు కట్టుబడి బతికానని గర్వపడతాడు. సుందరయ్య నాకు ఆదర్శమంటాడు. సుందరయ్య ప్రస్తావన రాగానే ఆయనలో ఓ అనిర్వచనీయమైన ఆనందాన్ని చూశాం.. ఆ మహానేతను తొలిసారి కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ..

"మేమొకరోజు మా స్థావరంలో సేదదీరుతుండగా కొరియరొచ్చి ఓ చీటీ ఇచ్చిపోయిండు. అది చదివి.. 'రేపు రాత్రి జనరల్ బాడీ మీటింగ్. సుందరయ్య వస్తుండట. మనమీరోజు రాత్రి బయలుదేరి రేపు రాత్రికల్లా ఎర్రగొల్లపాలెం చేరుకోవాలె' అన్నడు మా దళ కమాండర్ తిరుమల్‌రెడ్డి. ఒక్క తిరుమల్ రెడ్డి తప్ప, మాలో ఎవరమూ సుందరయ్య పేరు వినడమేగాని చూసింది లేదు. ఆయనను చూడాలని, మాట్లాడాలని ఎప్పటినుంచో కోరిక. ఇన్నాళ్లకు ఆ కోరిక తీరబోతుందన్న సంతోషంతో రాత్రి పన్నెండు గొట్టంగ బయలుదేరినం. ఎలుగు రాకముందే ఆ ఊరొడ్డుకు చేరుకుని ఏనెగుండ్ల మధ్య మోదుగుచెట్లల్ల మకామేసినం. ఎగిలి వారుతుండంగ ఓ నలుగురు ఆడోళ్ల గంపల్లో మాకు రెండుపూటలకూ సరిపడా బువ్వదెచ్చి ఇచ్చిపోయిండ్రు. తిని అక్కడే సేదదీరుతూ కొరియర్ కోసం ఎదురుచూస్తున్నం. రాత్రి తొమ్మిది గొట్టంగ వచ్చిండు కొరియర్. ఆయన వెంట ఓ గంట నడిచి పదింటికల్లా గుండ్లగుట్ట మీదికి చేరుకున్నం. ఎన్నెల ఎలుగుల్లో ఆ గుట్ట ఎండికొండలెక్కున్నది. అది ఎర్రగొల్లపాలెం, మరిగడి, మండేల్ గూడ అనే మూడు గ్రామాల సరిహద్దు. చుట్టూ దట్టమైన అడివి. మధ్యలో గుట్ట. గుట్ట మీద విశాలమైన మైదానమసోంటి స్థలం. ఆ స్థలం నడుమ ఓ ఎత్తైన గుండు. ఆ గుండు మీద నిలుచుంటే ఒక్క సెంట్రీతో నాలుగు దిక్కుల పహారా కాయొచ్చు. అప్పటికే ఆ గుండు మీద ఓ సెంట్రీ కామ్రేడ్ డ్యూటీలో ఉండు. మాకంటే ముందే అక్కడికి వందమంది దాకా చేరుకుండ్రు. చూస్తుండగానే ఆ సంఖ్య నాలుగొందలు దాటింది. ఆయుధాలతో సహా అంతమందిని ఒక్కచోట చూస్తుంటే నాలో నెత్తురు ఉప్పొంగింది. జనగాం తాలూకా గెరిల్లా దళాలన్నీ అక్కడే ఉన్నయి. అందరం పలకరింపులు, సమాలోచనల్లో మునిగివుండగా 'సుందరయ్య వస్తుండు' అంటూ సెంట్రీ తన చేతిని పడమటి దిక్కుకు చూపించిండు. నాలుగొందల తలలు ఒకేసారి ఆ ఒక్క దిక్కుకు తిరిగినయి. ఎనిమిదొందల కండ్లు ఒక్కని కోసం ఎదురు చూస్తున్నయి. దూరంగా పొదలు కదులుతున్నయి కానీ మనిషి జాడలేదు. అట్లా ఓ పదినిమిషాలు గడిచినంక ఆ కదులుతున్న పొదల్లోంచి బయటికొచ్చిండో మనిషి... ఖాకీ నెక్కరు, ఖాకీ అంగి, ఓ భుజాన గొంగడి, ఇంకో భుజాన తుపాకీ, వీపున భారీ సంచీ, వళ్లంతా ముల్లకంపలు చీరిన గాయాలతో అచ్చం మాలెక్కనే ఉన్నడు సుందరయ్య" అని చెపుతూ దర్మ్యానాయక్ ఎంత మురిసిపోయాడో..!

అన్నీ ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదుగానీ... దేశానికి స్వాతంత్ర్యం రావడం, యూనియన్ సైన్యాల ప్రవేశం, మారిన పరిస్థితుల్లో గెరిల్లా ఎత్తుగడలూ వ్యూహాల్లో మార్పులు చేర్పుల గురించి ఆ రోజు సుందరయ్య చెప్పిన అనేక విషయాలు మాకు కళ్లకు కట్టినట్టు చెప్పాడు. సాయుధపోరాటం గురించి చెపుతున్నప్పుడు అతని మాటలు ఒకసారి గాలిలో తేలివచ్చే గానంలా ఉంటాయి. మరోసారి నెత్తుటి ధారలా ఉంటాయి. ఇంకోసారి తుపాకీ గర్జనలా ఉంటాయి. ఎలావున్నా అంతిమంగా అవి చరిత్రను దృశ్యమానం చేస్తాయి. మన మెదడులో పదునైన ఆలోచనలకు ప్రాణం పోస్తాయి.

దర్మ్యానాయక్ ఆరితేరిన గెరిల్లా యోధుడు. తుపాకి కాల్చడంలో అతనిది గొప్ప నేర్పు. ఒకేఒక గుండుతో లక్ష్యాన్ని ఛేదించాలంటే ఆ ప్రాంతంలో ఏ దళానికైనా దర్మ్యానాయక్ కావాల్సిందే. కార్యమేదైనా కఠోర దీక్షతో పూర్తి చేసే సాహసి అతడు. జైలుగోడలపై జెండా ఎగరేయాలంటే ఎంత సాహసం కావాలి? చేతి గోళ్లతో చెరసాలను ఛేదించబూనాడంటే ఎంతటి దీక్ష కావాలి? యూనియన్ సైన్యాల ప్రవేశం తరువాత ఆయన అరెస్టయ్యాడు. జాల్నా జైలులో ఖైదీగా ఉన్న సమయమది. తేదీ అక్టోబర్ 1, 1949. చైనాలో విప్లవం విజయ వంతమైన సందర్భం. గుర్తుగా జైలులో జెండా ఎగరేయాలి. ఎలా? తోటి ఖైదీలతో కలిసి ఓ తెల్లగుడ్డను ఎర్రమట్టిలో ముంచి, సున్నంతో సుత్తీకొడవలి గీసి అర్ధరాత్రి జైలు బురుజుపై ఎగరేశాడు. తెల్లవారే సరికి ఎగురుతున్న ఎర్రజెండాను చూసిన జైలు అధికారులు కోపంతో రగిలిపోయారు. ఈ పని ఎవరిదని అడిగితే నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నాడు. ఆ పైన వీపుపై లాఠీల మోతమోగినా భరించాడేగానీ క్షమించమని మాత్రం అడగలేదు. ఇలాంటిదే మరో ఘటన.. ఓ అర్ధరాత్రి డ్యూటీలో ఉన్న సెంట్రీకి ఆయనను బంధించిన జైలుగది గోడను చీల్చుకుంటూ ఓ సన్నని వెలుగురేఖ కనిపించింది. అనుమాన మొచ్చి గదిలోకొచ్చి చూస్తే... ఎన్నిరోజుల నుంచి గీకుతుండో ఆ గోడను.. ఎటూ మూర వెడల్పుతో నెర్రెలుబారి చిల్లులుపడి కూలి పోవటానికి సిద్ధంగా ఉంది. ఆ చిల్లుల్లోంచి కనిపించిన గుడ్డి దీపపు వెలుగే ఆయనను పట్టించింది. ఆ పనికి అతని చేతిగోళ్లు, కట్టెపుల్లలే పనిముట్లయ్యాయంటే నమ్మగలమా? కానీ నమ్మితీరాలి. ఆ పైన పోలీసులు అతడిని నిలువెల్లా సంకెళ్లతో బంధించి ఓ నేలమాళిగలో పడేశారు. మరో ప్రఖ్యాత సాయుధపోరాటయోధుడూ, ఆ సమయంలో దర్మ్యానాయక్ సహచర ఖైదీ అయిన నల్లా నర్సింహులు స్వయంగా తన ఆత్మకథలో నమోదుచేసిన ఘటన ఇది. ఇలా చెప్పుకుంటూ పోతే దర్మ్యానాయక్ బతుకంతా ఓ సాహసాల ఊరేగింపే...

నిత్యం కష్టాలు వెంటాడుతున్నా జీవితం చివరి అంచుల దాకా కమ్యూనిజాన్నే శ్వాసిస్తూ.... ఓ అరుణపతాకంలా భాసిల్లగలవారు ఎవరుంటారు..? దర్మ్యానాయక్‌లాంటి వీరయోధులు తప్ప. దర్మ్యా నాయక్ ఓ నూటా ఆరేళ్ల చారిత్రక అద్భుతం. వెన్నెలలా నవ్వుతాడు. వేకువలా వెలుగుతాడు. కదిలిస్తే చాలు.. కురవడానికి సిద్ధంగా ఉన్న మేఘంలా ఉంటాడు. ఉత్తేజభరితమైన తన జ్ఞాపకాలతో మనలను ఉర్రూతలూగిస్తాడు. అతనితో మాట్లాడుతున్నంత సేపూ ఓ యుద్ధంతో సంభాషించినట్టే అనిపించింది.

> ధర్మాపురం పడమటి తండా ఓ తెల్లవారు జామున కన్న కల ధర్మ్యానాయక్. ఆ కల నిజమై కడవెండి కొండల్లో నడకనేర్చి, పాలకుర్తి దారుల్లో సంఘమై నినదించి ఒక మహోన్నత పోరాటానికి, చరిత్రకూ నేడు ప్రతినిధిగా నిలబడి ఉన్నాడు దర్మ్యానాయక్. తనను మొదటిసారి కలిసిప్పుడు ఆయనకు నూరేళ్లు. ఇప్పుడు నూటా ఆరేళ్లు. అప్పటికీ ఇప్పటికీ ఆయన ఒంట్లో బలం తగ్గిందేగానీ ఆలోచనల్లో పదును తగ్గలేదు. ఆయన తన తెలంగాణ సాయుధ పోరాట అనుభవాలను ఒక్కొక్కటిగా వివరిస్తుంటే మా కళ్లు చెమ్మగిల్లి, వళ్లు జలదరించిన సందర్భాలు అనేకం.

> అందరం పలకరింపులు, సమాలోచనల్లో మునిగివుండగా 'సుందరయ్య వస్తుండు' అంటూ సెంట్రీ తన చేతిని పడమటి దిక్కుకు చూపించిండు. నాలుగొందల తలలు ఒకేసారి ఆ ఒక్క దిక్కుకు తిరిగినయి. ఎనిమిదొందల కండ్లు ఒక్కని కోసం ఎదురు చూస్తున్నయి. దూరంగా పొదలు కదులుతున్నయి కానీ మనిషి జాడలేదు. అట్లా ఓ పదినిమిషాలు గడిచినంక ఆ కదులుతున్న పొదల్లోంచి బయటికొచ్చిండో మనిషి.. ఖాకీ నెక్కరు, ఖాకీ అంగి, ఓ భుజాన గొంగడి, ఇంకో భుజాన తుపాకీ, వీపున భారీ సంచీ, వళ్లంతా ముల్లకంపలు చీరిన గాయాలతో అచ్చం మాలెక్కనే ఉన్నడు సుందరయ్య'' అని చెపుతూ దర్మ్యానాయక్ ఎంత మురిసిపోయాడో..!

> నాటి ఆ చారిత్రక రైతాంగ పోరాటంలో సాయుధులై పోరాడిన వారిలో మిగిలివున్న ఒకే ఒక్కడు కామ్రేడ్ దర్మ్యానాయక్. సంఘం నేతృత్వంలో వందల ఎకరాలు తన చేతులమీదుగా పంచినా తనకంటూ గుంటెడు భూమిని తీసుకోలేదు. పద హారేండ్లు గ్రామసర్పంచ్‌గా కొనసాగినా ఒక్క రూపాయి వెనకేసుకోలేదు. అందుకు ఆయనలో రవ్వంత కూడా బాధలేదు. పార్టీ ప్రమాణాలకు కట్టుబడి బతికానని గర్వపడతాడు. సుందరయ్య నాకు ఆదర్శమంటాడు. సుందరయ్య ప్రస్తావన రాగానే ఆయనలో ఓ అనిర్వచనీయమైన ఆనందాన్ని చూశాం..

వేతనజీవులకు ఆరోగ్యసేవలు అందని ద్రాక్షేనా?



అంకం నరేష్
6301650324

పాలనా రథానికి ఉద్యోగ, ఉపాధ్యాయులే ప్రగతి చక్రాలు. వారిని భద్రతగా చూసుకోవాల్సిన బాధ్యత పాలకులదే. కానీ అనాదిగా ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం కూడా సరైన వైద్యసేవలందించడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉచిత వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌ఎస్)కు అక్రమాల జబ్బు సోకి మరుగున పడింది. గత మూడేండ్లుగా ఈ పథకం కింద వైద్య సేవల కోసం వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు కొన్ని ఆస్పత్రులు వైద్యమందించడానికి నిరాకరిస్తున్నాయి. దానికి కారణం, గత కొంతకాలంగా ఈహెచ్‌ఎస్‌కు సంబంధించి రూ.వందల కోట్ల వరకు బకాయిలు ఉండటం. దీంతో ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ పథకం పట్ల నిరాసక్తతను చూపుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వ ఉద్యోగమంటేనే కుటుంబానికే ఓ భరోసా. కానీ పాలకుల విధానాలు, మారుతున్న ధోరణుల కారణంగా ఉద్యోగం కత్తిమీద సాములా మారింది. జిల్లాల పునర్విభజన తర్వాత ఉద్యోగులపై పని భారం పెరిగింది. నలుగురు చేయాల్సిన పని ఒక్కరే చేయాల్సి వస్తున్నది. ఉద్యోగ విరమణ పొందిన వారి స్థానంలో గత దశాబ్దకాలంగా కొత్త నియామకాలు చేపట్టలేదు. దీనివల్ల సెలవులు తీసుకోకుండా రాత్రింబవళ్లూ నిరంతరాయంగా పని చేయడం వల్ల ఒత్తిడి పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అధిక రక్తపోటు, గుండెజబ్బు, మధుమేహం, దృష్టిలోపం వంటి రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా నలభై ఏండ్లు దాటిన ఉద్యోగులు అనారోగ్యంతో సతమతమవుతున్నారు.

స్వాంతన చేకూర్చని రీయింబర్స్‌మెంట్

ఉమ్మడి రాష్ట్రంలో 1972 నుంచి అమలవుతున్న సమీకృత వైద్య సహాయ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమలుల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లు డబ్బులు చెల్లించి వైద్యం పొంది చికిత్స అనంతరం బిల్లులందజేస్తే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. మొదట ఉద్యోగులు, పెన్షనర్లకు అమలు చేసిన ఈ పథకాన్ని 2005 మార్చి నుంచి ఉత్తర్వు నెంబర్ 74 ద్వారా ఉపాధ్యాయులకు వర్తింపజేసింది. కానీ పథకం ఉద్యోగులకు స్వాంతన చేకూర్చలేకపోయింది. ఆస్పత్రుల నుంచి బిల్లులు పొందడం తర్వాత వాటిని సమర్పించడం, బిల్లులు మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం నెలల తరబడి ఎదురు చూడడం ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల మంజూరు కోసం తోటి ఉద్యోగులు అధికారులకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉద్యోగులు వైద్య చికిత్సల కోసం వచ్చిన మొత్తం డబ్బులు కాకుండా అందులో సగం వరకే ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గుండె జబ్బులు, నరాలు, మెదడు సంబంధిత శాస్త్ర చికిత్సలు, డెంటల్ చికిత్సలకు కుటుంబాలకు ఎంత ఖర్చయినా రూ.2లక్షల వరకే పరిమితి ఉండటంతో ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారాయి.

భరోసానివ్వని ఈహెచ్‌ఎస్

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లకు గత తొమ్మిదేళ్లుగా గత ప్రభుత్వం అమలు పరిచిన ఈ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సరైన ఆరోగ్య భరోసా ఇవ్వలేకపోతున్నది. ఈ పథకం కింద ప్రవేశపెట్టిన హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత చికిత్సలు పొందే వీలున్నా కూడా ప్రయివేటు ఆస్పత్రుల నిర్వాకం వల్ల ఉద్యోగులు సరైన వైద్యం పొందలేకపోతున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు తమకు లాభం కలిగించే ట్రీట్‌మెంట్ మాత్రమే ఈహెచ్‌ఎస్ కింద అందిస్తున్నాయి. ఏ ఆస్పత్రిలో ఏయే చికిత్సలు చేస్తున్నారనే అంశంపై అవగాహన లేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రాథమికంగా ఓ.పి స్థాయిలో చూపించుకునేందుకు ఆయా జిల్లాలో 14 వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసినా సరైన వైద్య పరికరాలు, యంత్రాలు లేవు. మందులందక కొరత కూడా తీవ్రంగానేవుంది. రాష్ట్రంలో ఈ పథకం కింద కార్పొరేట్ ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయల బకాయి పడింది. బకాయిలు చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ కార్డులను అనుమతించడం లేదు. ఈహెచ్‌ఎస్ సరిగా అమలుకాక, దానికి సమాంతరంగా మెడికల్ రీయింబర్స్ మెంట్‌ను అమలు చేస్తున్నప్పటికీ అది కూడా అంతంత మాత్రమే వైద్యసేవలందిస్తోందని బాధిత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్యరూపం దాల్చని పథకం!

ప్రస్తుతం రాష్ట్రంలో 3.19 లక్షల ఉద్యోగులు, 1.09 లక్షలు ఉపాధ్యాయులు,2.50 లక్షల పెన్షనర్లు, వీరిపై ఆధారపడిన 15 లక్షల మంది కుటుంబ సభ్యులున్నారు. వీరందరికీ ఆరోగ్య కార్డుల ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యమందించుటకు ప్రభుత్వానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు చెప్పాయి. ఆ దిశగా ముందుకు కూడా సాగుతున్నాయి. గత ప్రభుత్వం అక్టోబర్ 2023లో 186 జీవో ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఈ ఆరోగ్య పథకం కార్యరూపం దాల్చలేదు. మూల వేతనంలో 1-2 శాతం చందా రూపంలో



ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు ఉద్యోగ సంఘాలు గతంలోనే సంసిద్ధత ప్రకటించాయి. కావున ఉద్యోగ ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీగా వ్యవహరిస్తున్న నూతన ప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది. సంఘాలు కోరినట్టు ఉద్యోగుల జీతాల నుండి కొంత శాతం ప్రీమియం రూపంలో వసూలు చేసి వచ్చిన మొత్తం నగదుకు, అంతే మొత్తం నగదును ప్రభుత్వం ఇస్తూ ఒక ట్రస్టు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలందిస్తే బాగుంటుంది. ఈ ట్రస్టు ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు నాణ్యమైన వైద్య సేవలందించడానికి ఒక ఐఏఎస్ అధికారి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తే పర్యవేక్షణ కూడా సులభమవుతుంది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తే వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తారు.

ఐలమ్మ స్ఫూర్తితో మహిళా పోరాటాలు

- ఐద్వా ఉపాధ్యక్షులు కేఎన్ ఆశాలత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళా పోరాటాలు ఉధృతంగా నిర్వహిస్తామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కేఎన్ ఆశాలత తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఐలమ్మ స్మారక భవనం(ఐద్వా రాష్ట్ర కార్యాలయం)లో ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆశాలత మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడించిన ఆ పోరాటంలో ఐలమ్మ పాత్ర చరిత్ర పుటల్లో చెరిగిపోని ముద్ర వేసిందని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తితో మహిళా పోరాటాలు నిర్వహించాలన్నారు. కుల, మతాలకతీతంగా ప్రజలు సాగించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లిం ఐక్యతను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి ఐలమ్మ తెగువ మరవలేనిదని తెలిపారు. ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కవిత, అంజయ్య, కరాటే మాస్టర్ సుబ్రమణ్యం, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యేలు

- సభ్యత్వ నమోదుకు కిషన్‌రెడ్డి నుంచి అందని ఆహ్వానం
- ఆర్థిక సంఘానికి రికమండేషన్స్ అందజేతలో కనిపించని ఎమ్మెల్యేలు
- బీజేపీ ఆఫీసులో ఎల్పీనేతకు గది కేటాయించని వైనం
- పాత నేతలకే అధిక ప్రాధాన్యం.. కొత్తోళ్లకు దూరం దూరం
- కిషన్‌రెడ్డి వ్యవహార శైలిపై పార్టీ శ్రేణుల గుర్రు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవానికి బీజేపీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం ఎందుకు అందలేదు? 16వ ఆర్థిక సంఘానికి రికమండేషన్స్ లెటర్ సమర్పించేందుకు ఒక్క ఎమ్మెల్యే కూడా ఎందుకెళ్లలేదు? ఎమ్మెల్యేగా గెలిచి పది నెలలు కావొస్తున్నా పార్టీలో వారికి ఎందుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు? బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి గదినెందుకు కేటాయించలేదు? ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్లు పెట్టడానికి కూడా సవాలక్ష ఆంక్షలెందుకు? ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న నేతలకు ప్రాధాన్యం ఎందుకు ఇవ్వడం లేదు? వారు రాజకీయంగా మీడియాలో ఫోకస్ అవుతే తమ మనుగడ సాగదనే ఆలోచనలో పాత కాపులు పడ్డారా? అందుకనే ఎమ్మెల్యేలను దూరం దూరం పెడుతున్నారా? ఈ ప్రశ్నలన్నింటి లోతుల్లోకెళ్లి పరిశీలిస్తే ఎమ్మెల్యేలకు, బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి చాలా గ్యాప్ ఏర్పడిందనీ, ఆధిపత్యపోరు నడుస్తున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. జాతీయ నాయకత్వాన్ని ప్రభావితం చేసేస్థాయిలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఒకరిద్దరు కీలకనేతలు పాతనేతలకు అధికప్రాధాన్యం ఇస్తూ కొత్తవారిని కావాలనే దూరం పెడుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.



వరుసగా వారం రోజులుగా బీజేపీలో జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీలోని అంతర్గత విభేదాలను ఎత్తిచూపుతున్నాయి. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభోత్సవానికి కిషన్‌రెడ్డి ఆహ్వానం పంపలేదనే విమర్శ ఆ పార్టీ శ్రేణుల నుంచే వినిపిస్తున్నది. వరద ప్రాంతాల్లో పర్యటించే బృందాల్లో కూడా తమకు సరైన ప్రాధాన్యత కల్పించలేదనీ, ఒక్క బృందానికి కూడా నాయకత్వం వహించే అవకాశం కల్పించలేదు. బీజేపీ ఎమ్మెల్యేలమంతా బృందంగా కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో కలిసి పర్యటిస్తామన్న ప్రతిపాదననూ రాష్ట్ర నాయకత్వం తిరస్కరించినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో 16 ఆర్థిక సంఘం పర్యటనలో అన్ని పార్టీలూ తమ అభిప్రాయాలను, రికమండేషన్స్‌ను ఎమ్మెల్యేల ద్వారా కమిటీ ముందుపెట్టాయి. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందాన్ని పంపింది. బీజేపీ రాష్ట్ర నాయకత్వం దానికి భిన్నంగా ఈటల రాజేందర్‌తో పాటు ప్రకాశ్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లును పంపింది. అందులో బీజేపీ ఎల్పీనేతగానీ, ఒక్క ఎమ్మెల్యేగానీ లేకపోవడం గమనార్హం. దీన్ని ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ నుంచి అసెంబ్లీలో పార్టీలైన్, ప్రజాసమస్యలను ప్రస్తావించే తమకు ఒక కమిటీకి రికమండేషన్స్ ఇచ్చే స్థాయి లేదా? అని ఆ పార్టీ ఎమ్మెల్యేలు లోలోన కుములిపోతున్నారు. వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కిషన్‌రెడ్డి తీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. తాము మీడియా ముందు ఫోకస్ అయితే తమకు పార్టీలో ఎక్కడ ప్రాధాన్యం తగ్గుతుందో అన్న భయం సీనియర్ నేతల్లో ఉందనే విమర్శ ఆ పార్టీ శ్రేణుల్లోనే ఉంది. సోషల్‌మీడియా వేదికగా రాష్ట్ర నాయకత్వం తీరుపై ఆ పార్టీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్పీ నేతకు రూమేది?

బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఎల్పీ నేత ఎంపిక విషయంలో రాష్ట్ర నేతల ఆటంకాలు, కొర్రీల నేపథ్యంలో జాతీయ నాయకత్వం సాగదీసి..సాగదీసి.. ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి చివరకు అప్పగించింది. ఏ పార్టీ ఆఫీసులోనైనా ఎల్పీనేతగా ఉండే వారికి కనీసం ఒక గదిని కేటాయించడం ఆనవాయితీ. ఈ విషయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వం కనీస మర్యాద పాటించలేదు. దీనిని బట్టే కిషన్‌రెడ్డికి, ఎమ్మెల్యేల మధ్య వైర్యం తీవ్ర స్థాయికి చేరిందని అర్థమవుతున్నది. అందులో భాగంగానే బీజేపీలోని పాతకాపులకు ఆయన అధిక ప్రాధాన్యం ఇస్తూ పోతున్నారనీ, ఎమ్మెల్యేలు ఎక్కడ కూడా ఫోకస్ కాకుండా జాగ్రత్త పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

మరోవైపు ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్ పెట్టాలన్నా రాష్ట్ర నాయకత్వం ఆంక్షలు పెడుతున్నట్టు తెలిసింది. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చిన తమకు రాష్ట్రకార్యాలయంలో పాతుకుపోయిన వారు అడుగడుగునా అడ్డుపడుతుండటాన్ని ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యేలు మొక్కుబడిగా వచ్చివెళ్తూ తమ పనితాము చేసుకుంటున్నారనే చర్చ నడుస్తున్నది. ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకత్వం మధ్య ఈ కలహాల కాపురం ఎంత కాలం నడుస్తుంది? ఎటు వైపు దారితీస్తుంది? చివరకు ఆ పార్టీలోనే ఎమ్మెల్యేలు ఉంటారా? లేదా? అనేది మున్ముందు చూడాల్సిందే.

వడ్డీరేట్లు తగ్గించుకోండి



ఆర్టీసీ అప్పులు రూ.6,322 కోట్లు

- మహాలక్ష్మితో పెరిగిన ఓఆర్
- సర్కారు రీయింబర్స్‌మెంట్‌తో ఆర్థిక పరిపుష్టి
- కొత్త బస్సుల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ : టీజీఎస్ఆర్టీసీపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"అవసరాల కోసం ఆర్టీసీ చేసిన అప్పులపై వడ్డీరేట్లు అధికంగా ఉన్నాయి. తక్షణం వాటిని తగ్గించుకొనే ప్రయత్నం జరగాలి. బ్యాంకర్లతో మాట్లాడండి. రుణాలను రీ షెడ్యూల్ చేయమని కోరండి. కుదరకుంటే ఎవరు తక్కువ రేటుకు రుణాలు ఇస్తే, వారికి అప్పుల్ని బదిలీ చేసి, సంస్థపై ఆర్థికభారం తగ్గించండి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆర్టీసీ అధికారుల్ని ఆదేశించారు. మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంస్థ ఆర్థిక స్థితిగతులు, అవసరాలు, అప్పులు, మహాలక్ష్మి స్కీం అమలు, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు వంటి పలు అంశాలను వివరించారు. వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్య నిధి ఖాతా (పీఎఫ్) నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలతో సహా మొత్తం రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్టు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మహాలక్ష్మి పథకం అమలవుతున్న తీరుపై వివరాలు అడిగారు. ఇప్పటి వరకు 83.42 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారనీ, దీనివల్ల వారికి రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయనీ, 7,292 బస్సుల్లో మహాలక్ష్మి స్కీం అమలవుతున్నదని వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతున్నదని అధికారులు పలు ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సంస్థపై రుణభారం తగ్గించేలా నిర్వహణ చేపట్టాలని సూచించారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన ఆక్యుపెన్సీ రేటుకు అనుగుణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న రీయింబర్స్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ కమిటీలు పునరుద్ధరించండి
రవాణామంత్రి ఆదేశం-ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం

ఆర్టీసీలో చట్టబద్ధంగా ఏర్పాటైన కార్మిక సంఘాల కార్యకలాపాలను పునరుద్ధరించాలని కోరుతున్న విషయం తెలిసిందే. కానీ దానికి భిన్నంగా వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించాలని కోరుతూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేషీ నుంచి జులై 9వ తేదీ ఆర్టీసీ యాజమాన్యానికి లేఖ రాసారు. ఆర్టీసీలోని అన్ని యూనిట్లలో కొత్త ఎంప్లాయీ వెల్ఫేర్ బోర్డుల్ని కొత్త సభ్యులతో నామినేట్ చేయాలని కోరుతూ మంత్రి ఓఎస్డీ డీ వేణు ఆ లేఖను ఆర్టీసీ యాజమాన్యానికి రాసారు. దీని ఆధారంగా ఆర్టీసీ యాజమాన్యం ఈనెల 5వ తేదీన వెల్ఫేర్ బోర్డుల నాలుగేండ్ల కాలపరిమితి ముగిసినందున, వాటి స్థానంలో కొత్తవారిని నియమించి, ఆ వివరాలను ఈనెల 10వ తేదీలోపు పంపాలని సర్క్యులర్ (01/EWB/863(1)2024-HR) జారీ చేసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సర్క్యులర్ ప్రకారం ఆయా డిపో మేనేజర్లు కొత్త వెల్ఫేర్ కమిటీల్లోని సభ్యుల వివరాలను ప్రధాన కార్యాలయానికి పంపినట్టు సమాచారం. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డుల పునరుద్ధరణకు అనుకూలంగా ఉండటంతో సీఎం సమీక్షా సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగలేదని తెలిసింది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆర్టీసీలో కార్మిక సంఘాలను రద్దు చేసి, వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీన్ని అప్పట్లో కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకి వస్తే, వెల్ఫేర్ కమిటీలు రద్దు చేసి, కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పేర్కొంది. కానీ సీఎం సమీక్షలో దాని ఊసే లేకపోవడం, వెల్ఫేర్ బోర్డుల్ని పునరుద్ధరించాలని స్వయంగా రవాణామంత్రి యాజమాన్యానికి లేఖ రాయడం, ఆ మేరకు యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు, టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి, ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి, నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు పీ కమాల్‌రెడ్డి, మర్రి నరేందర్ తదితరులు తీవ్రంగా ఆక్షేపించారు. ఈ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేసి, సంస్థలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించాలని కోరారు.



కోఠి మహిళావర్సిటీకి ఐలమ్మ పేరు

- శ్వేత ఐలమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తాం.. : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రవీంద్రభారతిలో ఐలమ్మ నృత్యరూపకం ప్రదర్శన



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ మహిళా స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ పేరును కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయానికి పెట్టాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పేదలకు భూమి హక్కు కావాలని నాటి దొరలు, భూస్వాములకు ఎదురు నిలిచి పోరాడిన చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో తదనంతర కాలంలో ప్రధాని ఇందిర గాంధీ భూ సంస్కరణలు తెచ్చారని చెప్పారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు అలేఖ్య పుంజాల తన శిష్య బృందంతో చాకలి ఐలమ్మ నృత్య రూపకం ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, బహుజనుల పక్షం నిలబడుతుందని చెప్పారు. దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాల భూములు పేదలకు చెందాలని ఐలమ్మ పోరాటం చేశారని అన్నారు. పేదల భూములను గత ప్రభుత్వం ధరణి పేరిట గుంజుకునే దుర్మార్గపు ఆలోచన చేసిందన్నారు. దాంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని హామీ ఇచ్చారు. శ్వేత ఐలమ్మ మాట్లాడుతూ.. పోరాట యోధురాలు ఐలమ్మను ప్రభుత్వం గుర్తించటం సంతోషంగా ఉందన్నారు. ప్రతి మహిళా ఐలమ్మలా నిర్భయంగా ఉండాలన్నారు. నాట్య గురువు అలేఖ్య మాట్లాడుతూ.. తాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సలహాతో ఐలమ్మ నృత్య రూపకం తీసుకొన్నానని తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమం నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ప్రొఫెసర్ కంచ ఐలయ్య, సారయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఐలమ్మ నృత్య రూపకం స్ఫూర్తి వంతం

ప్రముఖ గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించిన చాకలి ఐలమ్మ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. అలేఖ్య చాకలి ఐలమ్మగా.. ఆ ఆవేదన, హావభావాలు ప్రతిభావంతంగా ప్రదర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దొరలు, భూస్వాములతో పాటు నైజాం పాలనకు వ్యతిరేకంగా జరగ్గా కమ్యూనిస్టులు ఈ పోరాటంలో ప్రధాన భూమిక పోషించారు. ఎర్ర జెండా లేకుంటే సమగ్రత రాదు. ఏమైనప్పటికీ కొన్ని కథలకు మాత్రమే పరిమితమైన శాస్త్రీయ కూచిపూడి నాట్య ప్రక్రియకు ఆధునికత జోడించి సామాజిక అంశాలతో కాలానుగుణంగా మార్పు చెందడం శుభ పరిణామం. ఇందుకు శాస్త్రీయ నృత్యంలో ప్రతిభావంతురాలైన అలేఖ్య చరిత్ర కథను ఎన్నుకోవడం అభినందనీయం. అయితే, రూప రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ ప్రదర్శన చూడకుండానే మృతిచెందారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనంపై ధిక్కార పిటిషన్ కొట్టివేత

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హుస్సేన్‌సాగర్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం విషయంలో 2021లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు కావడం లేదంటూ దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్‌ను ప్రత్యేక డివిజన్ బెంచ్ కొట్టివేసింది. నిమజ్జనం 2022, 2023 సంవత్సరాల్లో కూడా జరిగిందనీ, మూడో ఏడాది వచ్చి ధిక్కారణ పిటిషన్ వేయడమేంటని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మూడేండ్లుగా ఆలస్యంగా కోర్టు ధిక్కార పిటిషన్ వేస్తే విచారణ చేపట్టి అనుమతించి ఉత్తర్వులు ఇవ్వబోమని స్పష్టం చేసింది.

పిటిషనర్ కావాలంటే వేరుగా మరో పిటిషన్ దాఖలు చేసుకోవచ్చునని హితవు చెప్పింది. కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలుకు ముందు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌లో నిజమజ్జనం చేస్తున్న ఫొటోలు, వీడియోలు తీసి సంబంధిత అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని అడిగింది. అధికారులకు ఫిర్యాదుల తర్వాత కూడా చర్యలు లేకపోతే కోర్టులో ధిక్కార పిటిషన్ వేయాలనే విషయం ఒక లాయర్‌గా మీకు తెలియదా? వ్యక్తిగత హోదాలో పిటిషన్ వేసిన న్యాయవాది మామిడి వేణుగోపాల్‌ను ప్రశ్నించింది. అన్ని కారణాలను లోతుగా పరిశీలించాకే పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తులు జస్టిస్ టి. వినోద్‌కుమార్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం తీర్పు చెప్పింది. 2021 సెప్టెంబర్ 9న ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకే నిమజ్జనం జరగాలి. పర్యావరణ హితమైన విగ్రహాలనే హుస్సేన్‌సాగర్‌లో నిజమ్మనం చేయాలి. పీవోపీ విగ్రహాన్ని జీహెచ్ఎంసీ చేసిన చిన్న పాంట్లలో నిమజ్జనం చేయాలి. ప్రత్యేకమైన కృత్రిమ కుంటల్లోనే చేయాలి. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేసిన కేసులో వెలువడిన ఉత్తర్వులను అమలు చేయాలని తీర్పు చెప్పింది.

ఇదే సమయంలో పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం లేదనీ, తయారీదార్లపై చర్యలు తీసుకోరాదని అధికారులను ఆదేశించింది. గతేడాది హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం కోసం 17 క్రేన్లు పెడితే ఇప్పుడు 33 క్రేన్లు పెట్టారు. వీటి వల్ల ట్యాంక్ బండ్‌కు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేస్తే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు కావడం లేదు. కాబట్టి కోర్టు ధిక్కార చర్యలు చేపట్టాలని పిటిషన్ చేసిన వాదనను తోసిపుచ్చింది

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయండి: హైకోర్టు

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పనపై సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వేషన్ల కల్పన కోసం అధ్యయనం చేయాలని సూచించింది. ఆ తర్వాత అమలుకు తీసుకునే అంశంపై నివేదికను మూడు నెలల్లోగా తమకు ఇవ్వాలని ఆదేశించింది. జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 5ను సవాల్ చేస్తూ బీసీ నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, దాసోజు శ్రవణ్ కుమార్, ఎర్రా సత్యనారాయణ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ మంగళవారం విచారించింది. అధ్యయనం చేసేందుకు మూడు నెలల గడువు కావాలని ప్రభుత్వం చెప్పడంతో అందుకు అనుమతిచ్చింది. విచారణను వాయిదా వేసింది.

4 మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్

- ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున ప్రవేశాలకు అనుమతి
- కేంద్రానికి, సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు : మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. ఇదే విషయాన్ని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం లేఖ పంపించింది. ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున మొత్తం 200 సీట్లు ఈ కాలేజీల్లో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ములుగు, నర్సంపేట్, గద్వాల, నారాయణపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4,090కి పెరిగింది. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సరి చేయడం ద్వారా నాలుగు కాలేజీలకు అనుమతిచ్చినట్టు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అవసరమైన నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, అనుమతిచ్చిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రమే సంక్షేమ నిధులు పెంచాలి

- ఆగ్రాసదస్సులో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ నిధులను పెంచాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో రెండ్రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక న్యాయం, సాధికారత సదస్సులో మంత్రి సీతక్క మంగళవారం ప్రసంగించారు. పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువుల నెలవారి పింఛన్‌ను పెంచలేదని గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులకు రూ. 200, వికలాంగులకు రూ. 300 కేంద్రం ఇవ్వటం వల్ల ఆ పథకం లక్ష్యం నెరవేరడం లేదని తెలిపారు. ఇక పేద వర్గాలకు సంబంధించిన పలు పథకాల్లో కేంద్ర ప్రభుత్వం కోతలు విధించడాన్ని ఆమె తప్పుబట్టారు. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆమె వివరించారు. దీంతో పాటు కేంద్ర పథకాల నిధులను పెంచాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో లోటు పాట్లపై తెలంగాణ ప్రభుత్వ వైఖరిని సీతక్క స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, వయో వృద్ధులు, డ్రగ్స్ బాధితులు, ట్రాన్స్ జెండర్లు, ఆదివాసీలు, సంచార జాతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, వికలాంగుల సంక్షేమంపై ఆగ్రా సదస్సులో ప్రధాన చర్చ జరగ్గా...ఆయా వర్గాలకు తెలంగాణలో అమలవుతున్న పథకాలను మంత్రి సీతక్క వివరించారు. తెలంగాణను డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలను తెలిపారు. మత్తుపదార్థాల ప్రమాదాలపై ఇప్పటికే 10 లక్షల మంది యువతకు అవగాహన కల్పించినట్టు వివరించారు.

పింఛన్లను పెంచాలి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రకుల పేదలే లబ్దిదారులుగా ఉంటున్నందున.. మానవతా దృక్పథంతో పింఛన్ల మొత్తాన్ని పెంచాలని సీతక్క కోరారు. ప్రధాన మంత్రి మాత వందన యోజన కింద పేద మహిళలకు ప్రసూతి సమయంలో కేంద్ర ప్రభుత్వం రూ. ఆరు వేల ఆర్థిక చేయుతనిస్తుందనీ, కేవలం ఒక్క కాన్పుకే ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేసిందని తెలిపారు. గత పదేండ్లలో కొత్త రేషన్ కార్డులను కేంద్రం మంజూరు చేయలేదని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఆహార భద్రత కార్డుల ఎంపిక కోసం ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాలని కోరారు. మిడ్ డే మీల్ తరహాలో పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీంను ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని కోరారు. పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఆవాస్ యోజన కింద ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలని కోరారు.

కంటేయినర్ ఆస్పత్రులను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి

జన సాంద్రత తక్కువగా ఉండే ఆదివాసీ గూడేల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం చొరవ చూపాలని సీతక్క చెప్పారు. అటవీ ప్రాంతం ములుగులో కేవలం రూ. 5 లక్షలతో నిర్మించిన కంటేయినర్ ఆస్పత్రి ఆదివాసీలకు ఎంతగానో ఉపయోగపడుతుందనీ.. ఇదే తరహా ఆస్పత్రులను నిర్మించేలా ప్రోత్సాహకాలివ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో దళితులపై అణచివేత పెరుగుతోందనీ సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. లైంగిక దాడులకు గురవుతున్న వారిలో అత్యధికులు దళితులే అన్నారు. అందుకే బాధితులకు సత్వర న్యాయం అందేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర అటవీ శాఖ ఎన్నో అభ్యంతరాలు చెబుతుందని సీతక్క తెలిపారు. కొత్త విద్యుత్ లైన్ వేయాలన్నా, రహదారి మార్గం కల్పించాలన్నా, మంచి నీటి పైపులు వేయాలన్న సవాలక్ష ఆంక్షలు పెడుతున్నారని చెప్పారు. మైనింగ్ ఇతర కార్యకలాపాల కోసం లేని అభ్యంతరాలు ..ఆదివాసీల అభివృద్ధి విషయంలో ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు.

సీతక్కకు అభినందనలు

సదస్సుకు అధ్యక్షత వహించిన కేంద్ర సామాజిక న్యాయం, సాధికారతల శాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌ను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించారు. తరచూ ఇటువంటి సదస్సులను నిర్వహించడం ద్వారా అట్టడుగు వర్గాల ఆకాంక్షలను తెలుసుకోవడంతో పాటు వారి ఆత్మవిశ్వాసం పెంచిన వారమవుతామని సీతక్క పేర్కొన్నారు. సీతక్క ప్రసంగాన్ని కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్, పలు రాష్ట్రాల మంత్రులు అభినందించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు, కేంద్ర పథకాల్లో చేయాల్సిన సవరణలను ఎవరి మనసును నొప్పించకుండా చాలా సహేతుకంగా వివరించినందుకు ఆమెను మెచ్చుకున్నారు. కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా..దేశంలో అట్టడుగు వర్గాల ఆకాంక్షలు చెప్పడంతో పాటు..కేంద్ర పథకాలను మెరుగు పరచడానికి చేపట్టాల్సిన చర్యలను మంత్రి సీతక్క సూచించడంతో పలు రాష్ట్రాల మంత్రులు సీతక్క ను ప్రత్యేకంగా కలిసి అభినందలు తెలిపారు.

జీతాల కంటే అప్పులు, వడ్డీలకే ఎక్కువగా చెల్లిస్తున్నాం

- రాష్ట్రాల అవసరాలనుబట్టే సీఎస్ఎస్‌లు ఉండాలి
- తలసరి ఆదాయం ప్రకారం నిధులివ్వటం సరికాదు
- జీఎస్‌డీపీని ప్రాతిపదికగా తీసుకోండి
- కొత్తగా చేపట్టబోయే కార్యక్రమాలకు రూ.10 వేల కోట్లు సాయం చేయండి :16వ ఆర్థిక సంఘానికి ఉప ముఖ్యమంత్రి భట్టి వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా జీతాలు, భత్యాల కోసం రూ.5 వేల కోట్ల మేర ఖర్చు చేస్తోంటే, అంతకుమించి అప్పులు, వాటి వడ్డీలకే రూ.5,200 కోట్లు కట్టాల్సి వస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇది ఆర్థికంగా రాష్ట్రంపై తీవ్ర భారాన్ని మోపుతోందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు (సీఎస్ఎస్)... రాష్ట్రాల అవసరాలనుబట్టే ఉండాలి తప్ప మూస పద్ధతిలో ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలు, వెసులుబాట్ల ఆధారంగా సీఎస్ఎస్‌లను రూపొందించుకునే అవకాశం కల్పించాలని కోరారు. వాటినిబట్టి ఏయే రాష్ట్రానికి ఎంతమేర నిధులివ్వాలనే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని సూచించారు. రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన పదహారో ఆర్థిక సంఘం ప్రతినిధి బృందంతో... మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేట ప్రజా భవన్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క... ఆ బృందాన్ని ఉద్దేశించి స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు. ఒక్కో రాష్ట్రం, ఆ రాష్ట్రంలోని ఒక్కో జిల్లాను పరిశీలిస్తే తలసరి ఆదాయంలో భారీ వ్యత్యాసాలు చోటు చేసుకుంటున్నాయని భట్టి ఈ సందర్భంగా తెలిపారు. అందువల్ల తలసరి ఆదాయం ఆధారంగా కాకుండా రాష్ట్రాల స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ప్రాతిపదికన నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాగా 41 శాతం కాకుండా 50 శాతం నిధులివ్వాలంటూ సిఫారసు చేయాలని ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించే వ్యవసాయ రంగానికి సంబంధించిన రైతు రుణమాఫీ, రైతు భరోసాతోపాటు సామాజిక పింఛన్లను ఉచితాలుగా చూడటం సరికాదని అన్నారు. వీటితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, మహిళల స్వావలంభనకు ఊతమిచ్చేందుకు వీలుగా రాష్ట్రాలకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఏర్పాటు చేయబోయే అమ్మ ఆదర్శ పాఠశాలలు, సమీకృత గురుకులాలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) తదితరాంశాలకు రూ.10 వేల కోట్ల సాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల భారీ వర్షాలు, వరదలు సంభవించిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు ఉదారంగా డబ్బులివ్వాలంటూ కేంద్రా నికి సిఫారసు చేయాలని ఆర్థిక సంఘాన్ని ఆయన అభ్యర్థించారు. గత ప్రభుత్వం సీఎస్ఎస్ నిధులను వాడుకోకుండా వదిలేసిందనీ, తాము మాత్రం వాటిని పక్కాగా వినియోగించుకుంటామని భట్టి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



సీఎం సహాయ నిధికి రూ.2 కోట్లు

- రేవంత్‌రెడ్డికి ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అందజేత

నవతెలంగాణ-ఖమ్మం

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లగా.. వారిని ఆదుకునేందుకు ప్రభు త్వానికి తన వంతుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ముందుకొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ నరసింహారెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. రేస్ క్లబ్ తరపున రూ. 2కోట్ల చెక్కును అందజేశారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

- రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నేటి నుంచి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాలు, గ్రామాల్లో నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటమని గుర్తు చేశారు.ఆ పోరాటం భూ సమస్యలను ఎజెండాగా తీసుకొచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం : కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో ఆమె పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు.

నటుడు రాజ్ తరుణ్‌పై నార్సింగి పీఎస్‌లో లావణ్య ఫిర్యాదు


- రూ.12 లక్షల విలువ గల బంగారం పోయిందని ఆరోపణ

నవతెలంగాణ-గండిపేట్

హీరో రాజ్‌తరుణ్, లావణ్య కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా తన బంగారం, పుస్తెలతాడు దొంగిలించాడంటూ మంగళవారం రాజ్‌తరణ్‌పై నార్సింగి పోలీసులకు లావణ్య ఫిర్యాదు చేసింది. ఈ బంగారం విలువ సుమారు రూ.12 లక్షలు ఉంటుందని అంచనా. పోలీసులు, లావణ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల రాజ్‌తరుణ్, మాల్వీత్రా ముంబైకి వెళ్లారు. వారిని వెతుక్కుంటూ లావణ్య సైతం వెళ్లింది. వారున్న రూమ్‌కి వెళ్లిన లావణ్య.. రాజ్‌తరుణ్‌ను తనవెంట రావాలని, తనతోనే ఉండాలని కోరింది. ఈ క్రమంలో మాల్వీత్రా, లావణ్యకు మధ్య గొడవ జరిగింది. అయితే హైదరాబాద్‌లోని లావణ్య ఇంటి బీరువా తాళాలు రాజ్‌తరుణ్ వద్దే ఉన్నాయి. వాటిని ఇవ్వాలని లావణ్య పట్టుబట్టడంతో రాజ్‌తరుణ్ బీరువా తాళాలు ఇచ్చాడు. తిరిగి హైదరాబాద్ ఇంటికి వచ్చిన లావణ్య.. బీరువా తాళాలు తీయగా అందులో ఉన్న పుస్తెలతాడు, గాజులు, ఇతర బంగారు నగలు కనిపించలేదు. దాంతో తన బంగారు నగలు రాజ్‌తరుణ్, మాల్వీత్రానే దొంగిలించారని ఆరోపిస్తూ నార్సింగి పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. తను డ్రగ్స్ కేసులో జైల్లో ఉన్నప్పుడు ఆ నగలు తీసి ఉంటారని పేర్కొంది. తనకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని, రాజ్‌తరుణ్‌ను తానే దక్కించుకుంటానని ఈ సందర్భంగా లావణ్య తెలిపింది.

రైతులను నిండా ముంచిన తుఫాను

- ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలంటూ రైతుల డిమాండ్



నవతెలంగాణ-చంద్రుగొండ

ఇటీవల కురిసిన భారీ వర్షాలు రైతులకు కన్నీరు మిగిల్చాయి. వర్షాలతో వరద పంట పొలాల్లోకి చేరి నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో వరద నీరు పంట పొలాల్లోకి చేరడంతో వేర్లు కుళ్ళి పోయి పంట ఎండిపోతోంది. పత్తి చేను పూర్తిగా ఎరుపు రంగులోకి మారి మొక్కలు చనిపోతున్నాయి. ఈ సందర్భంగా రైతులు నాగరాజు, రామారావు తదితరులు మాట్లాడుతూ.. వర్షాలతో వేసిన పత్తి, మిర్చి పంటంతా వరదకు కొట్టుకుపోయిందన్నారు. కుళ్లిన మొక్కలను మందుల షాపులకు తీసుకువెళ్లి అడిగితే.. దీనికి ఎలాంటి మందులు లేవని చెబుతున్నారని వాపోయారు. ఎకరానికి సుమారు రూ.25 నుంచి 30 వేల పెట్టుబడి పెట్టామని, మిర్చి మొక్క నాటిన దగ్గర నుంచి వర్షాలు మొదలవడంతో తమ గోస ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది మిర్చి పంట రోగాల బారిన పడి దిగుబడి తక్కువ రావడంతో అప్పుల పాలయ్యామని, ఈ ఏడాదైనా దిగుబడి ఎక్కువగా వచ్చి అప్పులు తీరుతాయనుకుంటే.. తుఫాను నిండా ముంచిందని తెలిపారు. ప్రభుత్వం పత్తి, మిర్చి రైతులను ఆదుకోవాలని, ఎకరానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

దోస్త్ రిజిస్ట్రేషన్‌కు నేడే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు బుధవారం వరకే గడువున్నది. వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు కూడా బుధవారమే చివరి తేదీ. గురువారం దోస్త్ ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. అదేనెల 13 నుంచి 16 వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి, ఫీజు చెల్లించాలి. అదేనెల 13 నుంచి 16 వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలి.

ప్రభుత్వానికి పట్టణీకరణపై అధిక దృష్టి

పేద రాష్ట్రాలకు ఎక్కువ సాయం చేయాల్సిందే

రాజ్యాంగంలోని నియమమదే

విలేకర్ల సమావేశంలో పదహారో ఆర్థిక సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం నగరాల అభివృద్ధి, పట్టణీకరణపై ఎక్కువగా దృష్టి సారించిందనీ, రోజురోజుకి జనాభా పెరుగుతున్న క్రమంలో ఇది మంచి పరిణామమేనని పదహారో ఆర్థిక సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా వ్యాఖ్యానించారు. అయితే పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన్నే ఉంటుందని ఆయన తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన ఆర్థిక సంఘం ప్రతినిధుల బందంతో మంగళవారం బేగంపేటలోని ప్రజా భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు హరిత, కృష్ణభాస్కర్ తదితరులు హాజరయ్యారు.

అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పనగారియా మాట్లాడుతూ...దేశంలో అత్యంత పేదరికం ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఇతోధికంగా సాయం చేయాల్సిందేనని అన్నారు. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన నియమమేనని తెలిపారు. అదే సమయంలో వృద్ధిరేటుతోపాటు స్థూల జాతీయోత్పత్తిలో ముందున్న రాష్ట్రాలకు కూడా ఆర్థిక సాయాలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఆర్థిక సంఘాలన్నీ కేంద్రానికి ఇదే రకమైన సిఫారసులను చేస్తుంటాయని పేర్కొన్నారు. పదహారో ఆర్థిక సంఘం అందుకు భిన్నంగా ముందుకెళ్లబోదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వంతో నిర్వహించిన సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఆర్థిక సంఘం, కేంద్రానికి చేయబోయే సిఫారసులు, సూచనలు, సలహాల గురించి వివరించామని తెలిపారు. పట్టణీకరణతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, మహిళాభ్యుదయానికి అధిక నిదులివ్వాలంటూ ఇక్కడి ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందన్నారు. ఆ విజ్ఞప్తిని ఆర్థిక సంఘం సానుకూలంగా పరిశీలిస్తుందని హామీనిచ్చారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటాల పంపకం, సెస్‌లు, సర్ ఛార్జీలు తదితరాంశాలన్నీ విధానపరమైనవనీ, వాటిలో ఆర్థిక సంఘం జోక్యం చేసుకోబోదని పనగారియా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కేంద్ర పన్నుల్లో కేవలం 31 శాతాన్నే రాష్ట్రాలకు పంచుతున్నామనే వాదనలో వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. 41 శాతం మేర ఆ నిధులను పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. 'ఆర్థిక సంఘం చేసే సిఫారసులను కేంద్రం పట్టించుకోనప్పుడు... అసలు ఆ సంఘం ఉండి ఏం ప్రయోజనం..?' అని అడగ్గా... పనగారియా జవాబివ్వకుండా దాటవేయటం గమనార్హం.

మీడియా సమావేశంలో పదహారో ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ్ ఝా, అన్నీ జార్జ్ మాథ్యూస్, డాక్టర్ మనోజ్ పాండా, సౌమ్య శాంతి ఘోష్, కార్యదర్శి రిత్విక్ పాండే తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు తవ్వే హక్కు సింగరేణికే ఉండాలి

- లేదంటే పరిణామాలు తీవ్రం : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య హెచ్చరిక
- పార్టీ ఆధ్వర్యంలో సభ, సంతకాల సేకరణ



నవతెంలగాణ-కొత్తగూడెం

రాష్ట్రంలో సింగరేణికే బొగ్గును తవ్వే హక్కు ఉండాలని, కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా వేలంపాట విధానం తీసుకొచ్చి.. సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం వచ్చేలా ప్రయత్నం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని భద్రాద్రి కొత్తగూడెం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభ, సంతకాల సేకరణ కార్యక్రమాల్లో కనకయ్య మాట్లాడారు. రాష్ట్రాలను ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో పెడుతూ ఒక్కొక్క ప్రభుత్వ సంస్థను కార్పొరేట్ సంస్థలకు ముట్ట చెబుతూ ప్రజల్ని మోసం చేస్తోందని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్థికంగా, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలను కల్పిస్తూ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణిని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తే తీవ్ర పరిణామాలను చవిచూడక తప్పదని హెచ్చరించారు. సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు ఇప్పటికే బొగ్గు బ్లాక్‌ల ప్రయివేటుకరణకు వ్యతిరేకంగా దశల వారీ ఉద్యమాలు చేస్తున్నట్టు చెప్పారు. రానున్న ఆరేండ్లలో సగం బొగ్గు బావులు మూతపడ తాయని, 18 వేలమంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సింగరేణి పరిరక్షణకు కేంద్రంపై పోరాడాలని తెలిపారు. సభ అనంతరం సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి.వీరన్న, జునుమాల నగేష్, ఎంఎస్. ప్రకాష్, వై.వెంకటేశ్వర్లు, కూరపాటి సమ్మయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలి

- రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదం : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, దాని రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం "రాజ్యాంగం ఎదుర్కొం టున్న సవాళ్లు" అనే అంశంపై కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి.. విభిన్న వైవిధ్యాలు కలిగిన భారత దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బీజేపీ.. దేశ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందని ఆరోపించారు. దీన్ని సామాజిక శక్తులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యా విధానంతో అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తోందన్నారు. మతాన్ని, దేవున్ని రాజకీయాల్లోకి చొప్పిస్తూ.. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బీజేపీ, ఎంఐఎం పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయన్నారు. దేశ సమైక్యత సమగ్రతల కోసం.. లౌకిక విలువల కోసం యువతరం కట్టుబడి ఉండాలని సూచించారు. రాజ్యసభ స్థానాల్లో రిజర్వేషన్లతో పాటు ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సెమినార్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంతటి కాశన్న, పులిజాల పర్శరాములు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, ఆవాజ్ నాయకులు ఎండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సురేందర్, నాయకులు ఎస్.హనుమంతు, సంజీవ్, రాజు, సాయి, శేషు, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

- యూపీ, ముంబైకు చెందిన ఐదుగురికి రిమాండ్
- రూ.కోటి విలువ చేసే 254 కేజీల గంజాయి, 32 దేశీయ పిస్టల్, పదకొండు రౌండ్ల బుల్లెట్స్ సీజ్ : రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడి





నవతెలంగాణ-మియాపూర్

గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో రాజు అనే వ్యక్తి నుంచి ముఠా సభ్యులు గంజాయిని కొనుగోలు చేశారు. అరకు నుంచి హైదరాబాద్ మీదుగా యూపీ, ముంబైకు తరలించేందుకు ప్రణాళిక ప్రకారం గంజాయిని తీసుకువెళ్తున్నారు. పక్కా సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహించి, రాజేంద్రనగర్‌లో గంజాయి ముఠాను అరెస్టు చేశారు. వారిని విచారించగా.. మూడు నెలలుగా ముంబైకి 100 కిలోలపైగా గంజాయిని సప్లై చేసినట్టు వెల్లడైంది. నదీమ్, సక్లేన్, సలీం.. ముంబైలో క్యాబ్ డ్రైవర్‌గా ఉంటూ అక్కడ సప్లయర్‌గా పని చేస్తున్నారు. యూపీలో సచిన్‌సింగ్ అనే వ్యక్తి వద్ద దేశీయ తయారీ తుపాకీని నిందితులు కొనుగోలు చేశారు. వీరి నుంచి 254 కేజీల గంజాయి, 32 దేశీయ పిస్టల్, 11 రౌండ్ల బుల్లెట్స్, రెండు కార్లు, 7 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఉదయం నుంచి సోషల్ మీడియాలో పోలీసులపై గంజాయి ముఠా కాల్పులు జరిపారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని డీసీపీ తెలిపారు. కేవలం పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించి, ముఠాను అరెస్టు చేసినట్టు చెప్పారు. మీడియాలో వచ్చిన వార్తలను ఖండించారు.

స్పీకర్‌ను బీఆర్ఎస్, బీజేపీ అవమానిస్తున్నాయి

- మంత్రి శ్రీధర్‌బాబు ఆవేదన



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు శాసనసభ స్పీకర్‌ను అవమానిస్తున్నాయని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ నిబంధనలను, సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మెన్ చట్టసభలను నిర్వహిస్తారని తెలిపారు. అంతేగానీ ఏకపక్షంగా వ్యవహారాలు చేయరని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వ్యక్తులపై భిన్నాభిప్రాయాలున్నప్పటికీ ప్రతి ఒక్కరూ వ్యవస్థను గౌరవించాల్సిందేనని చెప్పారు. సభాపతి ఒక ప్రక్రియ ప్రకారం అసెంబ్లీ కమిటీలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై ఎవరూ మాట్లాడేందుకు లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ వ్యవహారాలపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని పాలించేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు లేకుండా చేశారని తెలిపారు.ఆ పార్టీని ప్రజలు జీరో చేసినప్పటికీ బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని విమర్శించారు. అధికారం కోల్పోయామన్న బాధతో బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలను తారుమారు చేసి అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కను ఇబ్బంది పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు కాకుండా పీఏసీ పదవి ఎవరికిచ్చారని ప్రశ్నించారు.

అగ్రిసెట్ అండ్ అగ్రి ఇంజనీరింగ్ సెట్ 2024 ఫలితాలు విడుదల



నవతెలంగాణ రాజేంద్రనగర్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అగ్రిసెట్ అండ్ అగ్రి ఇంజనీరింగ్ సెట్-2024 ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురామిరెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈ అగ్రిసెట్‌ను గత నెల 24న నిర్వహించారు. పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేశారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి మృతి

- అంత్యక్రియలకు హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు



నవతెలంగాణ -జడ్చర్ల

బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి సోమవారం రాత్రి మృతిచెందగా.. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచలో అంత్యక్రియలు నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చెన్నైయ్‌లో చికిత్స పొందారు. పరిస్థితి విషమించి మృతిచెందారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, నేతలు నివాళులర్పించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే హరీశ్‌రావును చూడగానే లక్ష్మారెడ్డి బోరున విలపించారు. ఆయనను హరీశ్‌రావు ఓదార్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, గంగుల కమలాకర్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, గువ్వల బాలరాజ్, రాష్ట్ర సంగీత అకాడమీ మాజీ చైర్మెన్ శివకుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

జిబ్రానిక్స్ నుంచి సరికొత్త మానిటర్లు



చెన్నయ్ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ జిబ్రానిక్స్ కొత్తగా వంపు (కర్వ్‌డ్) మానిటర్లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇది ప్రొఫెషనల్స్, గేమింగ్ ఔత్సాహికులకు అత్యున్నతమైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిందని ఆ కంపెనీ కో ఫౌండర్, డైరెక్టర్ ప్రదీప్ దోషి తెలిపారు. ఈ నూతన శ్రేణీలో జిబ్ ఎస్49ఎ, జిబ్-ఎస్34ఎ, జిబ్-ఎస్30ఎ వేరియంట్లు ఉన్నాయన్నారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లో అందుబాటులో ఉండే వీటి ధరల శ్రేణీని రూ.31,999- రూ.79,999గా ఆ సంస్థ నిర్ణయించింది.

సీఐటీయూ ఆధ్వర్యంలో వరద సహాయ నిధి సేకరణ

- ఖమ్మం జిల్లాకు రూ.1 లక్ష, మహబూబాబాద్‌కు రూ.50 వేలు విజయవాడకు రూ.50వేలు, త్రిపురకు రూ.50 వేలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారీవర్షాలు, వరదల్లో నష్టపోయిన ఖమ్మం, మహబూబాబాద్, విజయవాడ ప్రజలతో పాటు త్రిపుర రాష్ట్రంలోని కార్మికుల కుటుంబాలకు సహాయం నిమిత్తం 9,10 తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల నుంచి సహాయ నిధి సేకరించారు. ఆ నిధి నుంచి ఖమ్మం జిల్లాకు లక్ష రూపాయలు, మహబూబాబాద్ జిల్లాకు రూ.50వేలు, విజయవాడకు రూ.50వేలు, త్రిపుర రాష్ట్రంలోని కార్మికులకు రూ.50 వేలు తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున అందజేశారు. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, అధ్యక్షులు చుక్కరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నిధులను ఆయా ప్రాంతాల్లోని సీఐటీయూ కమిటీల ద్వారా వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందజేయనున్నట్టు పేర్కొన్నారు. విరాళాలు ఇచ్చిన, సేకరించిన కార్మికులందరికీ సీఐటీయూ రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు. కేరళలోని వాయనాడు వరద బాధితులకు కూడా కార్మికుల నుంచి సేకరించిన రూ.7 లక్షలు పంపామని వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల కోసమే కాకుండా సామాజిక బాధ్యతను కూడా నెరవేరుస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులోనూ సామాజిక స్పృహతో పనిచేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.


టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సైబర్ నేరాల నియంత్రణలో ఉత్తమ పనితీరును కనబరిచి జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రాన్ని అందుకున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ విజ్ఞాన్ భవన్ వేదికగా జరిగిన ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవంలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్‌కి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. సైబర్ నేరాల కట్టడికి జాతీయ స్థాయిలో 'సమన్వయ్' పేరుతో అనుసంధాన వ్యవస్థను రూపొందించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషించిన పాత్రకు కేంద్రం నుంచి ప్రశంసలు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల్లోనూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ కీలక పాత్ర పోషించాలని అభిలాషించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనమివ్వండి

- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : పాఠశాల విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ ప్రసాద్‌కు సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మధ్యాభోజన కార్మికులకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్, మిడ్డేమీల్ ఇన్‌చార్జి ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పాఠశాలల్లో కార్మికులు వంట చేసేందుకు గ్యాస్‌ను సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గౌరవవేతనాన్ని, గుడ్ల బిల్లులను వెంటనే ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందించే పనిని హరే రామ హరే కృష్ణ, తదితర సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాచేస్తే 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి మూడు కోడిగుడ్లు పెట్టాలనీ, రాగిజావ పోయాలని కార్మికులపై ఒత్తిడి పెంచడం సరిగాదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు రెండు గుడ్లకే సరిపోవడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలనీ, లేనిపక్షంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మాదిరిగానే స్కూళ్లకు కూడా ప్రభుత్వమే సప్లయ్ చేయాలని కోరారు. రాగిజావ చేయడానికి అయ్యే ఖర్చులను కట్టివ్వాలని విన్నవించారు. గౌరవవేతనాలను కార్మికుల ఖాతాల్లోనే వేయాలని కోరారు.

బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్‌కు సన్మానం



నవతెలంగాణ- హయత్ నగర్

తెలంగాణ బీసీ కమిషన్ నూతన చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రాజశేఖర్, డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్, మహేష్ గౌడ్, దేశిని లక్ష్మన్, గుణగంటి వెంకటేష్, పోలె సురేష్ తదితరులు..

జిల్లా పరిషత్ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత, తరగతి గదుల నిర్మాణ విషయమై డిఈఓతో ఫోన్‌లో మాట్లాడారు. పాఠశాల పరిశుభ్రత, టాయిలెట్స్ విషయంపై స్థానిక మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలోని వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి.. విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, తొర్రూర్ గ్రామ యువకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ 7వ డివిజన్‌లోని ప్రైమ్ ఫార్చ్యూన్, ఆదిత్య నగర్ కాలనీలో, 6వ డివిజన్‌లోని వినాయక నగర్ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులను కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్‌తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి : కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లోని కాలనీలలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను వివిధ కాలనీల అధ్యక్షులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మా డివిజన్‌లోని కాలనీలలో ఉన్న స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ, రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు. రోడ్లు లేని కాలనీలలో కొత్త రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. వీలైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరిందర్ రెడ్డి, నాగార్జున కాలనీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, రాజిరెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్, వెంకటరమణ కాలనీ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, నవీన్, సతీష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచాలి'

నవతెలంగాణ - వనస్థలిపురం



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కెజిబివి, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు తదితర హాస్టళ్లల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర విద్యార్థులకు ఇస్తున్న కాస్మొటిక్ చార్జీలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు డాగుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విద్యాలయాలలో కనీస సదుపాయాలు కరువై విద్యార్థులు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో టీచర్లు, వార్డెన్లు, ప్రయివేట్ కాంట్రాక్టర్ల దేఇష్టారాజ్యాంగా మారడంతో పిల్ల లు తమ సమస్యల పరిష్కా రానికి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకు ల కెజిబివి విద్యార్థినుల పోరాటాన్ని గుర్తుచేశారు. ఆహారంలో నాణ్యత కరువైనందని, పురుగుల అన్నం, నీళ్ల చారు దిక్కైందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలకనుగుణంగా డైట్ చార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో అల మటి స్తున్నారని అన్నారు. నిత్యావసర సరుకులు, కూర గాయలు, గుడ్డు, చికెన్, మటన్ ధరలు రోజు రోజు కూ పెరుగుతుండటంతో నిర్వాహకులు పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని చెప్పారు. కాస్మొటిక్ చార్జీలను పెంచక 16 సంవత్సరాలు దాటిందని అన్నారు. ఇకనైన ప్రభుత్వం నిర్లక్ష్యం, వివ క్షను విడనాడి ప్రభుత్వ విద్యాలయాలలో వసతులనుమెరుగుపరిచి,నాణ్యమైన విద్యాబోధన చేయాలని కోరారు.

పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ



నవతెలంగాణ-నాగోల్

భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నాగోల్ కూడలిలో నాగోలు డివిజన్ రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కృష్ణ, చుకయ్య, మహేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద తెలంగాణ వీర మాత చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - పెద్దఅంబర్‌పేట్

కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, దాసరి ప్రసాద్, చిర్రా శేఖర్, కేతరాజు నరసింహ, డావుల రాములు, వేషాల నరసింహ, రవి, పుల్లయ్య, పొన్నాల యాదగిరి, నిరంజన్, ఆవుల యాదగిరి, ముఖ్య వినోద్ నాయక్, సాకలి నరసింహ, సైదులు ముదిరాజ్, నరేష్, భాను, మహిళా సంఘం నాయకురాలు కాటి అరుణ, వట్టి నవనీత, లావణ్య, దేవమ్మ, చందన, సుజాత, సావిత్రి పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్



సీపీఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను హయత్‌నగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, హయత్ నగర్ మండల నిర్మాణ బాధ్యులు సామిడి శేఖర్ రెడ్డి, ఏఐఎస్ఆఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశీవర్ధన్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శిలు రామావత్ సక్రు నాయక్, శ్రీదేవి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చెంది వెంకట్, మండల కార్యవర్గ సభ్యురాలు అనిత, సౌజన్య, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి శోభన్, కౌన్సిల్ సభ్యులురాలు రేణుక, సోషల్ మీడియా వారియర్స్ వెంకట్, బాలరాజు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



శివాజీ స్టాచ్ వద్ద రజకులు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక హక్కుల పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతువు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ దూదిగామ వీరన్న, సూర్యాపేట ఓబీసీ అధ్యక్షులు అక్కెనపల్లి రమేష్, రావుల శ్రీధర్, పగిండ్ల రాజు, ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు నిరంజన్, మల్లేష్, వీరేష్, ఎర్ర వెంకన్న, సర్పంచ్ మారేడు లక్ష్మయ్య శేఖర్ మారల్లి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

మలక్‌పేట్ యాకత్‌పురా సీఐటీయూ రంగం శాఖ మహాసభ సీఐటీయూ కార్యాలయంలో కామ్రేడ్ జి. యాదమ్మ అధ్యక్షతన చిట్యాల ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి అబ్బాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ యాకత్‌పురా కన్వీనర్ ఎం. బాలునాయక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మీనా, పార్టీ సభ్యులు విజయలక్ష్మి, ఇంద్రమ్మ, సైదమ్మ, పూలమ్మ, లాలమ్మ, చంద్రమ్మ, సైతమ్మ, సమంత తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఎల్బీనగర్



చిట్యాల ఐలమ్మ గొప్ప వీరనారి అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ ప్రైమరీ పాఠశాలలో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షుడు అరుణ్, నాయకులు రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాకు వారసత్వంగా వచ్చిన భూమి..

రాజకీయ నాయకులకు ఎలాంటి ప్రమేయం లేదు

బుక్క ప్రదీప్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 743,746,747,748,749,750లలో ఉన్న భూమి బుక్క వెంకట్ రెడ్డి మా నాన్న నుండి కుమారులమైన మాకు వారసత్వంగా వచ్చినదని, ఈ భూమి విషయంలో ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సంబంధం లేదని బుక్క ప్రదీప్ రెడ్డి, ప్రకాష్ రెడ్డిలు అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వెంచర్ ఏర్పాటు చేసిన భూమిలో ఉన్న పార్కులను షాడో మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కుమ్మక్కై, పార్కు స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు గడించారని ఆరోపించారు. ఈ భూమి పూర్వ కాలంలోనే మా తాత బుక్క పకీర్ రెడ్డి భూమి పట్టాదారు 1981సంవత్సరంలోనే నాదర్ గుల్ గ్రామంలోని రెవెన్యూ పరిధిలో ఉన్న 50 ఎకరాల భూమిని 1979సంవత్సరంలో మాధవరావు అను వ్యక్తికి అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. 2012 సంవత్సరంలోనే మా నాన్న బుక్క వెంకట్ రెడ్డి నుండి మేము బుక్క ప్రదీప్ రెడ్డి, ప్రకాష్ రెడ్డలము వారసత్వ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో భూమిని కొనుగోలు చేసిన మాధవరావు వెంచర్ ఏర్పాటు చేసికొని ప్లాట్లను విక్రయించటం జరిగిందని, చివరకు అతని వద్ద మాకు ఇవ్వవలసిన డబ్బు పూర్తి స్థాయిలో ఇవ్వక పోవటంతో 2023లో వెంచర్‌లోని 3వేల గజాల స్థలంను మాకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందన్నారు. మా భూమికి అన్ని విధాల రిజిస్ట్రేషన్ డ్యాకుమెంట్లు మా వద్ద ఉన్నాయని వారు తెలిపారు. ఈ ప్లాట్లకు సంబంధించిన 23 ప్లాట్ల డ్యాకుమెంట్లకు 2023 ఎల్ఆర్ఎస్ కూడా చెల్లించటం జరిగిందని తెలిపారు. ఈ ప్లాట్ల విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

తెలంగాణ పీసీసీ అధ్యక్షునిగా నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి.. పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అహ్మద్ బామ్, నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాగర్ రోడ్ సమీపంలో ఉన్న అక్షర జూనియర్ కళాశాలలో వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు చైర్మెన్, ప్రిన్సిపాల్ సి.లవకుమార్‌రావు తెలిపారు. ఈ వేడుకలలో వైస్ చైర్మెన్ ఎస్. నరేష్ రెడ్డి, కరస్పాండెంట్ పి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ బి.నర్సింహ, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీశైలం, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పరిధిలోని పిండి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్-1లో వినాయక మండపం వద్ద కాలనీ ప్రతినిధుల సమక్షంలో గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహించినట్టు హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాలనీ అధ్యక్షులు నీలం మధుసూదన్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మల్లిడి కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.భూపతి రావు, సంయుక్త కార్య దర్శులు ఎం.గోవింద్ రెడ్డి, వి.లక్ష్మారెడ్డి, కోశాధికారి కే.లక్ష్మి నరసింహా రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్.ప్రభాకర్ రెడ్డి, డి.సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూజలో మద్ది కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - చంపాపేట్

చంపాపేట్ డివిజన్‌లోని శుభోదయం కాలనీ రోడ్ నెంబర్ 9 జై భజరంగ్ దళ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని పూజకు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్, గోగు శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జై భజరంగ్ దళ్ కమిటీ సభ్యులు మదన్, శివ, నాగబాబు, షాన్ విక్కీ మహేష్, బన్ని భరత్, దిలీప్, శ్రీను పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో చిలక ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాగణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్టు గణేష్ ఉత్సవాల కమిటీ చైర్మెన్ చిలక ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరూర్ నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి.. వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ కాలనీ అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, అష్టలక్ష్మి దేవాలయ చైర్మెన్ సోమ సురేష్ అక్షయ ట్రస్ట్ సెక్రెటరీ సుధాకర్ గుప్తా, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు బంధం దామోదర్, గౌరిశెట్టి అరుణ్, కమిటీ సభ్యులు గౌరీ శంకర్, వనమా సుదర్శన్, తమ్మన్న శ్రీధర్, మాలే అనిల్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, గ్రంధి రమేష్, గందే శ్రీకాంత్, డాక్టర్. రాంకిషన్, శుభకర్, హనుమంత్ రెడ్డి, మేఘమాల, సుజాత, లక్ష్మీ, భ్రమరాంబా, లావణ్య, అరుణ, వనజ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ - ఎల్బీనగర్

సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై గణేష్ నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత తెలిపారు. మంగళవారం అధికారులతో కలిసి ఆమె సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు అధికారులతో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీల్లో డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ అధికారులు, వాటర్ బోర్డ్ అధికారులతో కలిపి సంయుక్తంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు సంయుక్తంగా అన్ని ఏర్పాట్లను ప్రతిరోజు పరిశీలిస్తూ నిమజ్జనానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై భారీ విగ్రహాల నిమజ్జనం కోసం భారీ క్రేన్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మినీ ట్యాంక్ బండ్‌పై విద్యుత్ దీపాలతో లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గణేష్ నిమజ్జనం కోసం సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌పై పరిసర ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ సిబ్బందితో రోడ్లను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు.



నవతెలంగాణ-హయత్‌నగర్



జీహెచ్ఎంసీ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి హయత్ నగర్ బాతుల చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాతుల చెరువు పరిసరాలను శుభ్రం చేయాలని సూచించారు. ఇంకా బాతుల చెరువు చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదయ్య, డీఈ దామోదర్, ఎలక్ట్రికల్ ఈఈ పున్న నాయక్, గుడి చైర్మెన్ శ్రీనివాస్, స్ట్రీట్ లైట్ లక్ష్మన్, ఎస్ఎఫ్ఏ యాదయ్య మాన్సూన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఈ నెల 25న నిర్వహించనున్న మత్స్యకారుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌ను మంగళవారం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తొర్రూర్‌లోని క్యాంప్ ఆఫీస్‌లో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, ముదిరాజ్ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కావాలి నర్సింహులు మత్స్యకార నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం బొంగ్లూర్ ఎస్ ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మత్స్య శాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, ముదిరాజ్ సొసైటీ కో ఆపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య కార సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. తెలంగాణలో రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 90 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జల వనరులు, చెరువులు, కుంటలు, నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి ఎఫ్‌టిఎల్ హద్దురాళ్ల నాటి ఫెన్సింగ్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంకేఎంకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.కొండల్, జిల్లా సహాయ కార్యదర్శి బోద్రమోని నర్సింహ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, మంచాల మండల గౌరవ అధ్యక్షులు చింతకింది చక్రపాణి, మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రధాన కార్యదర్శి కావలి రాములు, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కావాలి లక్ష్మయ్య, కర్నాటి వెంకన్న, బి.శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమస్తే తెలంగాణ సమాచారం
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలి

● కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ● కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే పెండింగ్ పనులకు, ఇతర అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు. దీనికి కమిషనర్ త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా హామీ ఉత్తదే

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసాను అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఉత్తదే అని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడి మే, జూన్ నెలలో అందాల్సి ఉన్నా, ఖరీఫ్ సీజన్ పంట పూర్తి కావస్తున్నా రైతులకు రైతు భరోసా డబ్బులు రాలేదన్నారు. వచ్చే నెల అక్టోబర్‌లో రబీ పంట సాగు మొదలవుతుదనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు. రైతు భరోసా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గణనాథుడికి ఎమ్మెల్యే బండారి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కాప్రా

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ, చండియా నగర్, వెంకటరమణ కాలనీ, బ్రాహ్మపురి కాలనీలోని వివిధ మండపాల వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, వివిధ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

చర్లపల్లి చెరువును సందర్శించిన బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని చర్లపల్లి చెరువును కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ మంగళవారం సందర్శించారు. చర్లపల్లి డివిజన్‌లోని కాలనీలు, వివిధ బస్తీలల్లో ప్రతిష్ఠించిన వినాయకులను నిమజ్జనం చేయడానికి వచ్చే వారికి చర్లపల్లి చెరువు వద్ద మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జీహెచ్ఎంసీ అధికారులు, భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు, డివిజన్ నాయకులు, తదితరులున్నారు.

రజక చైతన్య కో-ఆపరేటివ్ సొసైటీ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో రజక చైతన్య కో - ఆపరేటివ్ సొసైటీ అంబేద్కర్ నగర్ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మైలారం జనార్ధన్, కాప్రా మండలాధ్యక్షుడు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీమకొండూరు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా పొలాస సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా పొలాస అశోక్, కోశాధికారిగా చిట్యాల పరశురాములు, సంయుక్త కార్యదర్శిగా కొన్నే సంపత్, కార్యవర్గ సభులుగా కృష్ణ, నాగరాజ్, ప్రభాకర్, శ్రీకాంత్, రాములు, వెంకటేష్, సాంబయ్య, సమ్మయ్య, నరేష్, లత, సలహాదారులు సత్తయ్య, సిద్ధయ్య, ఉపేందర్ లను ఎన్నుకున్నారు.

అంటువ్యాధులపై అవగాహన సదస్సు



మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రతపై అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజకు అవగాహన కల్పించుటకు ఆట, పాట, మాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జవహర్ నగర్‌లో ప్రజలు అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నగేష్ బాబు, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్స్ కృష్ణప్ప, కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, బీఎల్‌వోలు, టీఎస్ఎస్ కళాకారులు టీం లీడర్ అర్జున్ రావు, డప్పు బాబు, స్పందన, భార్గవి తోపాటు పలువురు పాల్గొన్నారు.


డ్రయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలోని డ్రయినేజీ పైపులైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తామని హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ తదితరులున్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా'



నవతెలంగాణ-పోచారం

ఉమ్మడి ఘట్కేసర్ మండలంతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఓబీసీ విభాగం గొల్ల కురుమల సెల్ రాష్ట్ర కో కన్వీనర్ రాజా రమేష్ అన్నారు. చాలా కాలంగా పార్టీలో కొనసాగుతూ గడపగడపకూ, వాడవాడకు బీజేపీని తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి పార్టీ పెద్దలు తనకు ఈ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కేటాయించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పోచారం అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సురేష్ నాయక్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



ఘట్కేసర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు



కాప్రాలో స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఐలమ్మకు నివాళి



కాప్రాలో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ నివాళి



ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమాలు బలోపేతం చేయాలి

● కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

● సీపీఐ(ఎం) మండల నాయకులు ఎన్. సబిత, చింతల యాదయ్య

● ఘనంగా చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి

నవతెలంగాణ-ఘట్కేసర్

భూస్వాముల ఆగడాలను ప్రతిఘటించిన వీరవనిత చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు ఎన్. సబిత, చింతల యాదయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజీగూడ రాజీవ్ గృహకల్పలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ అండతో ఐలమ్మ తన భూమిని, పంటను కాపాడుకుందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఎర్ర జెండా చేతబట్టి పోరాడిందన్నారు. పాలకుర్తి గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రజలను చైతన్యం చేసి నిజాం రజాకార్ల అరాచకాలను, తిప్పికొట్టడానికి ముందుకెళ్లిన ఐలమ్మ ధీరత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని పేర్కొన్నారు. మతోన్మాద బీజేపీ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోరాటాన్ని హిందూ, ముస్లిం పంచాయతీగా మారుస్తుందన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించబోరని తెలిపారు. ఆమె ఆశయాలను సాధించడమే నిజమైన ఆమెకు నివాళి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ అరుణ, సునీత, దేవి, శోభ, సరళ, సాయమ్మ లక్ష్మి, శాంతి, రాములమ్మ, వనజ, అనసూయ, జయమ్మ, విజయ, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో..

కాప్రా..

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించగా కోమటి రవి, గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, శివరామకృష్ణ, శివన్నారాయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు జె చంద్రశేఖర్, కేకే ఉన్నికృష్ణన్, ఎన్. శ్రీనివాస్, భగత్ సింగ్ శ్రీనివాస్‌లు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం సర్కారుకు వ్యతిరేకంగా, జాగిర్దార్ విసునూరి రామచంద్రారెడ్డి దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చిట్యాల ఐలమ్మ అని చెప్పారు. కోమటి రవి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో బలహీనవర్గాలకు అండగాకమ్యూనిస్టు పార్టీలు పని చేశాయని పేర్కొన్నారు. సంఘాన్ని ఏర్పాటు చేసి పేదలను ఐక్యపరచి, దొరల ఆగడాలకు ఎదురొడ్డి నిలిచారని అన్నారు. సంఘం సహకారంతోనే ఐలమ్మ దొరల తొత్తులను తరిమికొట్టి తమ హక్కులను సాధించుకున్నారని చెప్పారు. తర్వాత కాలంలో కమ్యూనిస్టులకు అండదండలుగా నిలిచారని చెప్పారు. ఐలమ్మ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం సాయం చేయాలని కోరారు. అనంతరం శివన్నారాయణ వందన సమర్పణ చేశారు. సభ్యులందరూ ఐలమ్మ గారి విగ్రహానికి పూలను వేసి నివాళులర్పించారు.

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో..

చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఈసీఐఎల్‌లోని ఐలమ్మ విగ్రహానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డిలు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సమితి గౌరవ అధ్యక్షులు ఎస్. అశోక్, అధ్యక్షులు ఎం.రాములు, ప్రధాన కార్యదర్శి సోమయ్య ,రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో..

చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని ఐలమ్మ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని మణిపాల్ రెడ్డి, సతీష్ బాబు, రహీం, రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అశోక్, రాష్ట్ర అధ్యక్షులు రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి రవి, కోశాధికారి సత్యనారాయణ, యాకయ్య ,కొమురయ్య, కుమార్ రమేష్ , పగిండ్ల లింగయ్య మల్లంపల్లి కుమార్, సాయి , సంపత్ , వెంకట్,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో రజక సంఘం నాయకులు, బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసర్ల నాగరాజు మాట్లాడుతూ.. భూస్వాముల పాలలో చిత్రమవుతున్న బతుకులకు నెత్తుటి తిలకం దిద్దిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎస్.బాబు, పి.కనకయ్య, మామిడాల రవీందర్, బి. రాజు, ఎన్. దేవయ్య పి. సత్యనారాయణ, సాయి, బీ సీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు కాముల ఐలన్న బీసీ ఐక్యవేదిక నాయకులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, బత్తిని నరసింహా గౌడ్, కే.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ అందరికీ ఆదర్శం

-కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

తెలంగాణ వీరవనిత ఐలమ్మ అందరికీ ఆదర్శనీయమని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మంగళవారం ఇందిరా నెహ్రు నగర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేసీఆర్ చొరవతో పాఠశాల విద్యలో ఆమె జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు రాము యాదవ్, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట స్ఫూర్తిని, భూ పోరాటానికి నాంది పలికి, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధం రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ అని కొనియాడారు.

ఉప్పల్‌లో..

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ 39వ వర్ధంతిని ఉప్పల్ రింగ్ రోడ్డు అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా బాంచన్ దొర నీకాళ్ళు మొక్కుతా అనే నినాదానికి చరమగీతం పాడారని కొనియాడారు. ఐలమ్మ విగ్రహాన్ని వచ్చే జయంతిలోగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సట్టురవి, జిల్లా ఉపాధ్యక్షురాలు యాదమ్మ నాయకులు ఉమ, లక్ష్మీ, సర్దార్ అశోక్, జ్యోతి వెంకటయ్య, సదయ్య వెంకటేశ్వరరావు, బాలరాజు, అశోక్, ఈశ్వర్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, కృష్ణ, రమేష్, నరసింహ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్ వార్డు కార్యాలయంలో..

ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను చిలుకనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి కార్పొరేటర్ బన్నాల గీత పూలమాల లేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, రజక సొసైటీ ఉప్పల్ అధ్యక్షులు కొల్లూరి శ్యామ్ తదితరులున్నారు.

జవహర్ నగర్‌లో..

చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ భావితరాలకు స్ఫూర్తిదాయకమని కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ కొనియాడారు. మంగళవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్ నగర్‌లో ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శాగంటి వెంకటేష్, జనార్దన్, సాయి కుమార్, అశోక్, సిద్దులు యాదవ్, మహేష్ గుప్తా, సోమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబ రాజ్ కుమార్, సిద్దయ్య, పరుశరామ్, క్రాంతి, కృష్ణ, ఉపేందర్, గిరి, రంజిత్, స్వరూప, నర్సమ్మ ఉన్నారు.

బీజేఆర్ నగర్‌లో...

తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత ఐలమ్మ అని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీఐ నాగరాజు కొనియాడారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీజేఆర్ నగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతికి హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బలరాం, కోశాధికారి కనకరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్, నాయకులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, సోమ నరసింగరావు ముదిరాజ్, భాస్కర్, యాదగిరి యాదవ్, బుజ్జి, ఉపేందర్ తదితరులున్నారు.

అల్వాల్‌లో..

ఐలమ్మ వర్ధంతిని అల్వాల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఈ సేవ, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, స్వామి, సురేష్, సోమయ్య, భీమమ్మ, మల్లేష్ గౌడ్, అనిల్, కిషోర్ గౌడ్, పరమేష్, చంద్రశేఖర్ , యాదగిరి, చరణ్, హనుమంతు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్‌లోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో చౌరస్తాలో ..



నేరేడ్‌మెట్‌లో కార్పొరేటర్ మేకల సునీత ఆధ్వర్యంలో..



ఉప్పల్ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ..



ఉప్పల్‌లో.. చిల్కానగర్ వార్డు కార్యాలయంలో..



జవహర్‌నగర్‌లో కార్పొరేటర్ రోజా ఆధ్వర్యంలో..



జవహర్‌నగర్‌లోని బీజేఆర్ నగర్‌లో..



అల్వాల్‌లోని రజక సంఘం ఆధ్వర్యంలో..



మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేమర్రి రాజశేఖర్‌రెడ్డి

బస్టాప్ షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ మెయిన్ రోడ్డు మీ సేవా నుండి సూచిత్ర మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు బస్టాప్ షెల్టర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వేలమంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో అల్వాల్, సూచిత్ర మార్గంలో ప్రయాణిస్తారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో బస్సు షెల్టర్ లేక వర్షంలో తడుస్తు అనారోగ్యాలకు గురవుతున్నారు. అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రయివేటు సెక్టార్‌లో పని చేస్తున్న ఎలక్ట్రిషన్ల కోసం ప్రతి ఏడాదీ వైర్ మాన్ సూపర్‌వైజర్ పరీక్షలు నిర్వహిస్తున్నది. పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం 15 ఏండ్లుగా ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈనెల 13 నుంచి 22వ తేదీ వరకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ మెంబర్ నేమాల బెనర్జీ తెలిపారు. గతేడాది లాగే ఈ సారి కూడా మింట్ కాంపౌండ్ ఆవరణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో ఈ తరగతులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్‌నెంబరు 7989349899, 9848258202 సంప్రదించగలరని కోరారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్‌కె నగర్‌లో రూ.28లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ శానిటేషన్ సిబ్బంది పనితీరును స్థానిక కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కనీసం మూడురోజుకోసారి రోడ్లు ఊడవాలని సిబ్బందిని కోరారు. సీసీ రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, శివానంద్, జయంతి, వసంత, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విలీన గ్రామాల రికార్డులు స్వాధీనం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోకి విలీనమైన గ్రామాలు గోధుమకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార, బోగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోకి విలీనమైన గ్రామాలు నర్సంపల్లి, తిమ్మాయిపల్లి, చీరాల, కీసర, అంకిరెడ్డిపల్లి, యాద్గార్‌పల్లి గ్రామాలు కాగా, తెలంగాణ రాష్ట్ర సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌లు రాజేంద్ర కుమార్, నాగమణి సంబంధిత అధికారులు మంగళవారం మున్సిపల్‌లో విలీనమైన గ్రామ పంచాయతీల రికార్డులను స్వాధీనం చే చేసుకున్నారు. అన్ని గ్రామపంచాయతీలల్లో గ్రామ పంచాయతీ బోర్డులను తొలగించి మున్సిపల్ కార్యాలయాల బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఎంపీడీవో గ్యామా నాయక్, ఎంపీఓ నందకిషోర్, మున్సిపల్ మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం , పంచాయతీ కార్యదర్శులు సురేష్ రెడ్డి, గంగన్న , తిరుపతిరెడ్డి, గీత, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

250 మండపాలకు ఉచితంగా లడ్డులు పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక మండపాలకు వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముద్దం సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో 250 వినాయక మండపాలకు ఉచిత లడ్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి కుమారుడు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ధర్మేష్ యాదవ్, టిల్లు రవికాంత్, కిరణ్ పాల్గొన్నారు.

చైతన్య సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27న రవీంద్రభారతిలో జరగనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి రాజు, గ్రేటర్ కార్యదర్శి ఎల్లేష్, శ్రీశైలం, మహారాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో "గ్లాండ్ ఫార్మా లిమిటెడ్" ఎండీ శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కె. రఘురామన్‌ల సహాయ సహకారాలతో దాదాపు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పరిచాలన్నారు. మండల విద్యాధికారి హరిశ్చంద్ర, పాఠశాల హెడ్ మాస్టర్ యదగిరి, ఎంఆర్పీ రమేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజ్ కుమార్, కట్టు అశోక్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీ నారాయణ, తారా సింగ్, తదితరులున్నారు.

నూతన కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) బాచుపల్లి మండల నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతనంగా నియమితులైన కమిషనర్ సౌజన్యని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సీపీఐ(ఎం) పార్టీ బాచుపల్లి మండల కమిటీ నాయకత్వం శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి.వెంకట రామయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆల్విన్ పూర్వ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీగా ఏర్పడి ప్రగతి నగర్ ఏర్పాటు చేశామన్నారు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన గ్రామపంచాయతీగా కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని సీపీఐ(ఎం) మండల పార్టీ తరఫున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం చంద్రశేఖర్ బాల వెంకటేశ్వరరావు వెంకటరాజ్యం పాల్గొన్నారు.

9వ ఫేజ్‌లో పార్కు స్థలాన్ని హెచ్ఎండీఏకు కేటాయించాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని 9వ ఫేజ్‌లో గల 2.75 ఎకరాల పార్కు స్థలం, మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాల స్థలాన్ని హెచ్ఎండీఏకి కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వీటి అభివృద్ధి కోసం అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవ తీసుకున్నారన్నారు. ఎన్నికలు రావడంతో పనులు జాప్యం అయ్యాయని ..త్వరితగతిన ఈ స్థలాలను హెచ్ఎండీఏకు కేటాయిస్తే ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో చర్చి ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ కాలనీ ఎల్ఐజీ ఫ్లాట్స్ మూడో ఫేస్ వద్ద నూతనంగా నిర్మించిన చర్చిని మంగళవారం కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు జాన్ భాస్కర్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, దినేష్ కుమార్, శివ చౌదరి బచ్చుమల్లి తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు మరమ్మతులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు ప్రక్కన జయానగర్ కాలనీకి వెళ్లే మట్టి రోడ్డును తాత్కాలికంగా చదును చేస్తున్న పనులను, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో డ్రయినేజీ నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులను జయానగర్ రోడ్డుకు దారి మళ్లించి పంపించడం జరుగుతుందన్నారు. అయితే జయానగర్ రోడ్డు గుంతలు పడి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి, వాహనదారులు, ప్రజల విజ్ఞప్తి మేరకు, గుంతల రోడ్డును తాత్కాలికంగా చదునుచేసి లెవిలింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, విష్ణు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి


● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని, ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులనుకార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన, వరద నీటి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని, అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేసి పనులలో పురోగతి సాధించాలని తెలియజేశారు. ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, మహాదేవ్, కాంగ్రెస్ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మోజెస్, షౌకత్ అలీ మున్నా, విష్ణు, పాల్గొన్నారు.

క్రీడలలో సత్తా చాటిన నేతాజీ హై స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

డెక్కన్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో హైదరాబాద్ పేరిట ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ చాంపియన్-2024 ఫర్ కులీ కుతుబ్ షా స్టేడియం హైదరాబాద్ లో జరిగిన క్రీడల్లో కుత్బుల్లాపూర్ నుంచి నేతాజీ హై స్కూల్ ల్ విద్యార్థులు పాల్గొని అన్ని క్రీడలలో మొదటి స్థానంలో నిలిచారు. ఖో ఖో 17 సంవత్సరాల బాలికల విభాగంలో మొదటి స్థానం, ఖో ఖో 14 సంవత్సరాల బాలికల విభాగంలో మొదటి స్థానం, ఖో ఖో 14 సంవత్సరాల బాలల విభాగంలో మొదటి స్థానంతో పాటు షార్ట్ పుట్‌లో 12 ఇయర్స్ బాలికల విభాగంలో కుమారి సిరి వర్షాకు 3వ స్థానం, షార్ట్ పుట్ లో 17 ఇయర్స్ బాలల విభాగంలో హిమషు కు 2వ స్థానం, రన్నింగ్ అండర్ 17 విభాగంలో తనూజకు మొదటి స్థానం రాగా, అబ్బాయిల విభాగంలో మానవ్ భాటి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ముఖ్య అతిథులుగా స్థానిక చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫెకర్ అలీ, ప్రెసిడెంట్ మహమ్మద్ విక్వార్ అహ్మద్ పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

సూరారం విలేజ్ ఫీడర్‌లో బహదూర్‌పల్లి రెండు పడకల ఇండ్ల కోసం రాజీవ్ గృహకల్ప సూరారం సబ్‌స్టేషన్ నుంచి బహదూర్ పల్లి వరకు కొత్త డెడికేటెడ్ ఫీడర్ ఏర్పాటు కారణంగా బుధవారం ఉదయం 10 గంటలనుండి 2:00 గంటల వరకు సూరారం విలేజ్ ఫీడర్ పరిధిలో మరాఠీ బస్తీ,రాజీవ్ గృహకల్ప,తెలుగు తల్లి నగర్,మైత్రి నగర్ సూరారం కాలనీ,60 గజాలు, రాజీవ్ గృహ కల్ప బ్లాక్స్,తులసాయి కన్స్ట్రక్షన్స్,గ్రీన్ హిల్స్ కాలనీ,సంతోష్ నగర్, దయానంద్ నగర్,సూరారం మార్కెట్, సుందర్ నగర్ ,సూరారం కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డీపీపల్లి విద్యుత్ శాఖ ఏఈ ఎస్.సురేందర్ రెడ్డి తెలిపారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో



వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు చేపట్టిన ఏర్పాట్లను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. మంగళవారం మేడ్చల్ మండలంలోని సుతారి చెరువు, శామీర్‌పేట, మేడ్చల్ పెద్ద చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని ప్రత్యేకాధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుల లోతు ఎంతవరకు ఉందనీ, ఎన్ని క్రెయిన్లను ఏర్పాటు చేస్తున్నారని అడిగి, అవసరమైతే అదనపు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చెరువుల దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనీ, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు ఎంత మంది వస్తారనే అంచనాతో సరిపడా మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా దగ్గరగా ఉన్న చెరువులకు మళ్లించాలని సూచించారు. నిమజ్జనానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంట మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి, మేడ్చల్ తహసీల్దార్ సునీల్, ఇరిగేషన్ ఈఈ సునిత, ఏసీపీ వెంకటరెడ్డి, ఎంపీడీఓలు వసంత లక్ష్మి, మమతాబాయి, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు ఉన్నారు.

చెరువులను పరిశీలించిన ఏడీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



వినాయ నిమజ్జనం సందర్భంగా చెరువుల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం కాప్రా, సఫిల్‌గూడ, అల్వాల్ చెరువులలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని ప్రత్యేకాధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉందనీ, ఎన్ని క్రెయిన్లు ఏర్పాటు చేస్తున్నారని అడిగి, అవసరమైతే అదనపు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెరువుల దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనీ, ప్రజల అసవరాల మేరకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజు, తహశీల్దార్లు సుచరిత, రాములు, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు ఉన్నారు.

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

● సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకాని లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుదామని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకుని సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం ,భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు, జాకీర్దారులకు ఎదురించి నిలబడిన వీర వనిత ఐలమ్మ అన్నారు. విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దొరకు అయన గుండాలకు భయపడకుండా కమ్యూనిస్ట్ పార్టీ అండతో మల్లు స్వారాజ్యం భీంరెడ్డి నర్సింహా రెడ్డి నాయకత్వంలో ఐలమ్మ తను పండించిన పంటను దక్కించుకోవటం కోసం చేసిన పోరాటం అమోఘమైనదని గుర్తు చేశారు. చిన్న , సన్నకారు రైతులు, సూక్ష్మ పరిశ్రమలకు చేయూతనివ్వాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి నప్పుడే సమాజం అభివృద్ధి దశలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈ దేవదానం, ఖలీల్, శ్రీనివాస్, దుర్గా నాయక్, మల్లేష్ ,మహారాజ్ , జహీర్, మడేలా ప్రజా రజక సేవ సంఘం నాయకులు మణికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు తోడ్పాటునందించాలి

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ వెన్నెలగడ్డలో "గ్లాండ్ ఫార్మా లిమిటెడ్" ఎండీ శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కె. రఘురామన్‌ల సహాయ సహకారాలతో దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తును నిర్మించడంలో గురువులు, పాఠశాలలో సదుపాయాలు ఎంతో ముఖ్యమని.. పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర, పాఠశాల హెడ్ మాస్టర్ శిరీష, ఎంఆర్పీ రమేష్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నరేందర్ రెడ్డి, నర్సింహా, బీరప్ప, యేసు, బాల మల్లేష్, సిద్ధిక్, విజయ్ హరీష్, నదీమ్ రాయ్, సత్య నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



● కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్టు 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డలో స్థానికులతో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దూర్వాసన, గుర్రపు డెక్క, రోడ్డు, డ్రయినేజీ, కలుషిత మంచినీటితో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. డెంగ్యూ , చికెన్ గున్యా ,వైరల్ జ్వరాలతో వివిధ ఆస్పత్రుల్లో పెరుగుతున్న కేసులపై కార్పొరేటర్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, కష్ణ, బీరప్ప, బాలమల్లేష్ , ఎశ్వంత్, మహేష్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్,మహేష్ గౌడ్, మహేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం

● ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేరాల నియంత్రణలో, వేగవంత దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా దోహదపడతాయని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన 32 సీసీ కెమెరాలను(కంట్రోల్ రూమ్)ముఖ్యఅతిథిగా హాజరై ఆ ప్రాంతవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం దష్ట్యా ప్రధాన చౌరస్తాల్లో వీధుల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల చేయడం వల్ల నేరాల నియంత్రణ, సమగ్రమైన దర్యాప్తులు పోలీసులకు సులభతరం అయ్యాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో శ్రీనివాస్ నగర్ ప్రాంతం సేఫ్ కాలనీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్సై ఆంజనేయులు,సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ,మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు, మక్సూద్ అలీ, కెపి.వెంకటేష్ గౌడ్, బస్వరాజ్, ప్రకాష్,శేఖర్ రావ్,వహీద్,ప్రభాకర్ గుప్త,షౌకత్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావ్, సభ్యులు శంకర్,నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ


నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళవారం కాంగ్రెస్ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షులు ఎండీ.చున్ను పాషా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయి మ్, టింకు, సచిన్, మోసిన్, పాషా, షకీల్, అను, ఖాజా, ఇర్ఫాన్, జీషాన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అనితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మెన్ తూము వినయ్ కుమార్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి శుభాకాంక్షలు, తెలియజేశారు. మహేష్ కుమార్ గౌడ్ నేతత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికష్ణ, సంతోష్ కుమార్, వివేక్, అవినాష్, టింకు పైల్వాన్, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గణేశుని నవరాత్రి ఉత్సవాలు ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీ, సోమయ్యనగర్, షిరిడి హిల్స్, భూదేవి హిల్స్, రింగ్ బస్తీ, సీసలబస్తీలలో ఆయా ప్రాంతవాసులతో పాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఏర్పాటు చేసిన గణనాథునికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుమారుడు, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల సాయి నరసింహ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్ల అధ్యక్షులు, రుద్ర అశోక్,దొండేటి విజయ్ రాంరెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్,పాపిరెడ్డి,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ఐలమ్మ





ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత ఐలమ్మ అనిఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 129 సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమి నాది, పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ..పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో నిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహనీయురాలు ఐలమ్మ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్,ఇబ్రహీం, శ్రీనివాస్, వెంకటేష్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, నవీన్, శ్రీ మడేల ప్రజా రజక సేవా సంఘం అధ్యక్షులు చంద్రం, ప్రధాన కార్యదర్శి మణికొండ శంకర్, సంఘం సభ్యులు అంజయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ మంగ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ ధోబీ ఘాట్ లోని ఆమె విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నోముల సుందర్, శంకర్, యాదగిరి, స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ

గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పీఏసీ చైర్మెన్‌గా ఎమ్మెల్యే గాంధీ నియమితులైన సందర్భంగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, ఎల్లమ్ నాయుడు, నాగేశ్వర్‌రావు, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, అబ్దుల్,సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్

ఎమ్మెల్యే గాంధీని పీఏసీ చైర్మెన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత, పలువురు కాలనీ సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్‌లో

పీఏసీగా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని నివాసంలో కార్పొరేటర్లు, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పల పాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, వివిధ డివిజన్లకు చెందిన ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ నుంచి సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, రాధ బాయి, శివ సాగర్, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాళ్లు



నవతెలంగాణ - కంటోన్మెంట్

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మడ్ ఫోర్ట్ లోని దోబి ఘాట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళలోకానికి మకుటమన్నారు ఆనాడు నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి నేటి మహిళా లోకానికి ఆమె ఒక ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి , అరుణ్ యాదవ్, బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్ ,నగేష్ యాదవ్, సదానంద్ గౌడ్ , తేజ్ పాల్ , అష్రఫ్ , సదానంద్ బారీ ఎత్తున రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏఐసీసీ పరిశీలకురాలిగా డా. కోటా నీలిమ



నవతెలంగాణ-బేగంపేట

మహారాష్ట్రలోని అమరావతి జిల్లా లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏఐసీసీ పరిశీలకురాలిగా ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ, ఏఐసీసీసభ్యురాలు, కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోటా నీలిమ, నియమితులయ్యారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించిన డా. కోటా నీలిమ నిబద్ధత, కృషి ఆధారంగా ఏఐసీసీ ఆమెను మహారాష్ట్రలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పరిశీల కురాలిగా నియమించింది. ఏఐసీసీ ఆమె తన అత్యుత్తమ సామర్థ్యాలతో సహకరించగలరని విశ్వసిస్తున్నది. ఆమె అనుభవం, నిబద్ధతతో పార్టీ అభ్యర్థిని విజయం వైపు నడిపిస్తారని, వెంటనే మహారాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిని సంప్రదించాలని ఆదేశాలు జారీ చేసింది.

వీధి వ్యాపారులకు సీపీఐ(ఎం) అండ..



- సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ నాయకులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ ఎస్పీ ఆర్ హిల్స్ దగ్గర జీహెచ్ఎంసీ సర్కిల్ 19 అధికారులు, బోరబండ పోలీస్ అధికారులు, చిన్నచిన్న వీధి వ్యాపారస్తుల మీద జేసీబీ లాంటి పరికరాలు తీసుకొచ్చి తమ ప్రతాపం హైడ్రా అధికారుల వలె చూపించారని, ఇలాంటి చర్యలు చాలా దుర్మార్గం అని సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ నాయకులు అన్నారు. వీధి వ్యాపారులకు సీపీఐ(ఎం) ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. మంగళవారం సీపీఐ(ఎం) నాయకత్వంలో యూసఫ్ గూడా సర్కిల్ 19 డీఎంసీ జికియ సుల్తానాను కలిసి కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి వ్యాపారులు గత పదేండ్ల నుంచి అక్కడే చిన్న చిన్న టీ దుకాణాలు, పాన్ షాపులు, బజ్జీ దుకాణం, పూలమ్మే దుకా ణం పెట్టుకొని వారి కుటుంబాలనుపోషించుకుంటున్నారని తెలిపారు. జీహెచ ఎంసీ వారు వాళ్లకు ఐడీ కార్డులు కూడా ఇచ్చారన్నారు. అయితే సోమవారం అకస్మాత్తుగా జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలవారు వచ్చి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దుకాణాలు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి దుకా ణాలు అక్కడే ఉండేటట్టు వెంటనే చర్యలు తీసుకోవాలని డీఎంసీని కోరారు.

ఈ సందర్భంగా డీఎంసీ స్పందిస్తూ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ను కలిసి మాట్లాడాలని చెప్పారని పార్టీ నాయకులు టీ సాయి శేషగిరి రావు తెలియజేశారు. అయితే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ స్పందిస్తూ తమకు దుకాణాలకు తొలగించాలని ఎలాంటి ఆదేశాలు రాలేదని, పోలీసు వారు సహాయం చేయమంటే మాత్రమే అక్కడకు వెళ్లామని తెలిపారు. అసలు జేసీబీ వేరే చోటకి వెళుతుంటే పోలీసులు రిక్వెస్ట్ చేస్తే మాత్రమే అక్కడికి వచ్చామని తెలిపారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ పదేండ్ల నుంచి వినాయకుడి విగ్రహాలకు ఈ చిన్న వ్యాపారస్తుల దుకాణాలు ఎప్పుడూ అడ్డుగా లేవని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తమకు ఇటువంటి చర్యలు ఎదురు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ మీదే చర్యలు తీసుకోవడం తమ నోటి కాడ మట్టి కొట్టడమేనని సీపీఐ(ఎం) నాయకులకు తెలిపారు. ఏదేమైనా అక్కడే మరలా దుకాణాలు పెట్టుకునే అవకాశం కల్పించకపోతే జీహెచ్ఎంసీ అధికారుల మీద, పోలీస్ డిపార్ట్మెంట్ మీద కూడా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులను పార్టీ నాయకులు హెచ్చరించారు. పేదల మీద ప్రతాపం చూపెట్టవద్దని కోరారు.కార్మిక సంఘం నాయకుడు జాకటి స్వామి ,లక్ష్మణ్ ,భాగ్యరాజ్, దేవదాస్, బాలయ్య, గాబ్రియల్ ,చిట్టి సత్యనారాయణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

- ప్రతి పీహెచ్‌సీలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో 2023-24 సంవత్సరంలో సంభవించిన మాతృ మరణాలపై వైద్యాధికారులు, కమిటీ సభ్యులు, మృతుల కుటుంబ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా ప్రవిత్రమైనదని, ప్రతి పీహెచ్ సీలో గర్భిణీగా నమోదైనప్పటినుంచి ఆమెకు నిర్వహించే వైద్య పరీక్షల వివరాలు ఎంపీపీ కార్డులో నమోదు చేయాలన్నారు. గర్భి ణీకి వైద్య సేవలు అందించే సమయంలో ప్రోటోకాల్ పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలకు అవసరమైన చికిత్సకు ఉన్నతస్థాయి ఆస్పత్రికి రిఫర్ చేసి రక్షించాలని సూచించారు. రక్తహీనత ముందుగానే గుర్తించి అవగాహన కల్పించాలని, శిశు మరణాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. 2023-24 సంవత్సరంలో జరిగిన మాతృ మరణాలను సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఆస్పత్రులలో డెలివరీ పాయింట్స్ వద్ద అవసరమైతే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని, మాతృ మరణాలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. గర్భిణీ లకు వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రయివేట్ వైద్యశాలలపై తరు చుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, రెఫరల్ ఆస్పత్రిలో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వెం కట్, డీసీహెచ్ఎస్ రాజేంద్రనాథ్, నోడల్ అధికారులు డాక్టర్లు సుచిత, సాధియా బేగం, జయమలీని, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోమ్ నిక్ ఆంథోనీ మృతి చాలా బాధాకరమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యేతలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయగూడకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు డోమ్ నిక్ ఆంథోనీ సోమవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం న్యూ బోయగూడ లోని వారి నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, రమణ, రాజేందర్ తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-బేగంపేట

బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఓయూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్‌కు ఓయూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల నోటిఫికేషన్ ఇవ్వలేదని, ఎన్నోసార్లు ఓయూ వీసీ , రిజిస్ట్రార్ లకు విద్యార్థి సంఘ నాయకులు విన్నవించినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీలకు వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలను దూరం చేస్తూ వస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో వీసీ, రిజిస్ట్రార్‌లతో రివ్యూ మీటింగ్ పెట్టి గత 20 సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ స్పందిస్తూ 20 సంవత్సరాల నుంచి ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తప్పకుండా ఒక వారం రోజులలో ఆల్ యూనివర్సిటీల వీసీ, రిజిస్ట్రార్లతో రివ్యూ మీటింగ్ పెట్టి పూర్తి సమాచారం తీసుకొని నోటిఫికేషన్ల కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫోరం ప్రెసిడెంట్ ఆరేపలి రాజేందర్, ఓయూ విద్యార్థి నాయకులు డాక్టర్ కొత్తపల్లి తిరుపతి , దర్శనం జాన్, డాక్టర్ చావనపల్లి చంద్రయ్య, డాక్టర్ చింద్యాల పవన్ కుమార్, డాక్టర్ మాడుగుల నరసింహ,ములుగు రాజు పాల్గొన్నారు.

కృష్ణ కాంత్ పార్కు వద్ద ఐలమ్మ 39వ వర్ధంతి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

కృష్ణ కాంత్ పార్కు వద్ద గల చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద ఆమె 39వ వర్ధంతిని రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జి. బిక్షపతి, కె. యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, జనగామ జిల్లాకు వీరనారి ఐలమ్మ పేరు పెట్టాలని కోరారు.

ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత ఐలమ్మ అని అన్నారు ఆ రోజుల్లో నిజాం నిరంకుశత్వ పరిపాలనకు తన కొంగు నడుము చుట్టి, కొడవలి చేత పట్టి ఎదురు తిరిగిన ధీరవనిత అని గుర్తు చేసుకున్నారు ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన పెట్టాలని ,లేదంటే అన్ని డివిజన్ జోన్లలో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని తెలిపా రు. జోన్ సీనియర్ నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ రజకులకు రక్షణ చట్టం చేయాలని, రజక పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, బీసీ రుణాలలో రజకులకు మొదటిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. చంద్రశేఖర రావు, బండి యాదగిరి,కే ఉపేందర్,తడకపల్లి సిద్ధులు టి కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాణా ప్రతాప్ యువసేన మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బోయినపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద రానా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆల్ ఇండియా అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్‌లు మంగళవారం సందర్శించారు. వినాయకుడిని దర్శించుకొని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ నేతృత్వంలో గత 29 ఏండ్లుగా గణపతి మండపం ఏర్పాటు చేసి నవరాత్రులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం మండపాన్ని సందర్శించి పూజలు చేస్తామని అన్నారు. సుభాష్ అగర్వాల్ మాట్లాడుతూ విద్య గణపతి విగ్రహానికి అలంకరించిన ఐదు కిలోల వెండి కిరీటం, కిలో బంగారం నగలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్, రాము గౌడ్, రవీందర్, సాయిబాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భుజం కండరాలు దెబ్బతింటే....

ఆర్థో స్కోపి, ఎండోస్కోపీ విధానాలతో ఆధునిక చికిత్సలు



- డాక్టర్ చంద్రశేఖర్
- కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో భుజం గాయాలు ఫ్రాక్చర్స్ పై వర్క్ షాప్

నవతెలంగాణ-బేగంపేట్

ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లడంతో పాటు భుజం గాయాలు, ఫ్రాక్చర్స్, కండరాలు దెబ్బ తినడం, ఫ్రొజన్ షోల్డర్ వంటి సమస్యలకు ఆధునిక శాస్త్ర చికిత్స పద్ధతులు ఆర్థో స్కోపి ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చీఫ్ ఆఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో షోల్డర్ సమస్యలకు ఆధునిక శస్త్ర చికిత్సలు అనే అంశంపై లైవ్ సర్జరీతో పాటు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఆస్పత్రి చీఫ్ ఆఫ్ షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భుజాలకు సంబంధించి ఫ్రోజన్ షోల్డర్, కండరాల గాయాలు, ఫ్రాక్చర్స్, రొటేట్ కప్ మజిల్స్ దెబ్బతినడం వంటి సమస్యలను ఆధునిక శస్త్ర చికిత్స విధానాలైన ఆర్థోస్కోపీ, ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స విధానాల వల్ల వెంటనే నొప్పి కోల్పోవడంతో పాటు తిరిగి స్పోర్ట్స్ ఆడేందుకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో శాస్త్ర చికిత్సకు ముందే పేషెంట్ ప్లానింగ్ టెక్నాలజీ ద్వారా ఏ సైజు జాయింట్ వేయాలనే విషయాలను ముందుగానే నిర్ధారించుకునే అవకాశాలు కూడా ఈ టెక్నాలజీ ఆధారంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ ఆధునిక శస్త్ర చికిత్స విధానాలను శస్త్ర చికిత్స నిపుణులకు తెలియజేసేందుకు వర్క్ షాప్‌ను నిర్వహించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆస్ట్రేలియా, బ్రిస్ బేయిన్ కు చెందిన షోల్డర్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఆసీస్ గుప్తా ప్రత్యేకంగా హాజరయ్యారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఆసీస్ గుప్తా భుజం నొప్పి నిర్వహణ, భుజం గాయాలు, శస్త్ర చికిత్సలు వంటి కీలక అంశాలపై ప్రసంగించారు. వర్క్ షాప్‌లో భాగంగా సర్జరీ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ ఆర్థో స్కోపి సర్జన్ డాక్టర్ కుషాల్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో నుంచి 80 మంది శస్త్ర చికిత్స నిపుణులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు లేఖతో పోస్టు కార్డు ఉద్యమం..

నవతెలంగాణ-ఓయూ



ఓయూలో విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో యూనివర్సిటీ సమస్యలపై గవర్నర్‌కు లేఖ రాస్తూ పోస్ట్ కార్డ్ ఉద్యమన్ని మంగళవారం ప్రారంభించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొన్నాయని.. యూనివర్సిటీలకు వీసీలను నియమించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు. సరైన బోధన సిబ్బందిని భర్తీ చేయకపోవడంతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని యూనివర్సిటీలో వీసీలను వెంటనే నియమించాలని,యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, ప్రత్యేక చొరవతో యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి సేన ఓయు అధ్యక్షులు భాస్కర్, నరేంద్ర, శ్రీనివాస్, సాయితేజ, మోహన్ రెడ్డి, సంధ్య, సుజాత, శ్యామల పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు, అన్నదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని అరుంధతి హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మెన్ మర్రి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ మర్రి ధీరజ్‌రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

బోరబండ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో నెలకొల్పిన గణపయ్య విగ్రహాల నిమజ్జనోత్సవం ఏర్పాట్ల గురించి, అలాగే నవరాత్రుల సందర్భంగా పలు బస్తీలోని గణేష్ కమిటీల ఇబ్బందుల గురించి మంగళవారం బోరబండ డివిజన్ సైట్ వన్ కాలనీలోని తురేబాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో జూబ్లీహిల్స్ నియోజవర్గానికి చెందిన అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, రోడ్లు, భవనాల సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితర అధికారులతో కార్పొరేటర్ బాబా బాబా ఫసియుద్దీన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రతి మండపం వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజు వినాయకులను తరలించే విషయంలో, మండప నిర్వాహకులతో సమన్వయం చేసుకొని పోలీసులు తగిన ఏర్పాట్లు చేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు . యూసుఫ్ గూడ సర్కిల్ డిప్యూటీ కమిష నర్, జికియ సుల్తానా, బోరబండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి శేఖర్, అన్ని శాఖల అధికారులు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



మధ్యాహ్నం కల్లా మహా వినాయకుడి నిమజ్జనం

- సీపీ సీవీ ఆనంద్

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఖైరతాబాద్ మహా వినాయకుడిని రెండో సారి నగర సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ కుమార్, ఇతర అధికారులు మంగళవారం దర్శించుకున్నారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే కమిటీ అధ్యక్షులు దానం నాగేందర్ భక్తులకు ఉచితంగా లడ్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా మధ్యాహ్నం కల్లా మహా వినాయకుడి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు.వేల సంఖ్యలో భక్తులు దర్శనానికి రావటం జరుగుతుందనీ అన్ని రకాల వసతులతో పాటు చోరీలకు పాల్పడిన వారిపై పోకిరీలపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు చెప్పారు. పండగ అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని శాఖలు వినాయక భక్తులు నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకుల సహకారంతో నిమజ్జనం విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. పూర్తిస్థాయి పోలీసు బందోబస్తు మధ్య పండగ విజయవంతంగా జరుగుతుందని తెలిపారు.

ఖైరతాబాద్ గణపతికి డిప్యూటీ మేయర్ పూజ



నవతెలంగాణ-ఓయూ

ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించిన 70 అడుగుల వినాయకున్ని మంగళవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ దంపతులను శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. గత 70 వసంతాల నుంచి ఖైరతాబాద్ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో యూనియన్ సభ్యులు కలిసి వినాయకుని ప్రతిష్ఠించారు. మంగళవారం 4వ, రోజు పూజను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి దంపతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు రాజు, మహేష్, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.





తార్నాకలోని వెంకన్న జూనియర్ కాలేజీలో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని పూజించాలని, యువతను ఈ ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని పిలుపునిచ్చారు. కాలేజీ జీవితంలో మాత్రమే సరదా ఉంటుందని, కానీ చదువులోను రాణించడం ముఖ్యం అని తెలిపారు. చైర్మెన్ కోరే వెంకన్న, అకడమిక్ డీన్ సునీల్ కుమార్, ప్రిన్సిపాల్ రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, కమిటీ సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఐలమ్మ వర్ధంతి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి.శ్రీను ఆధ్వర్యంలో సనత్ నగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి రాపర్తి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కేశరాజు, యాదగిరి హాజరయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పైన ఐలమ్మ విగ్రహాన్ని పెట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు, అరాచకాలను, ఆపడానికి రజకులకు రక్షణ చట్టం చేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రజకునికీ పెన్షన్ మంజూరు చేయాలని, ఇల్లు లేని రజకులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అన్నారు. ఐలమ్మ ఉద్యమ ఆశయాల కోసం రజక వృత్తిదారుల సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, శ్రీదేవి, రజక సంఘం అధ్యక్షులు పి, సింహాచలం, కార్యదర్శి వి వెంకన్న, ఎం సత్తిబాబు, ఎం వీరబాబు, ఏం వెంకటేష్, ఎస్ గణేష్, వి సత్యనారాయణ, కే. రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

ప్రెస్ క్లబ్ వద్ద నిరసనకు సున్నం చెరువు బాధితుల యత్నం





- అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు
- అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు : బాధితులు...

నవతెలంగాణ-బంజారాహిల్స్

దినసరి కూలీలుగా పని చేసుకుంటూ రూపాయి రూపాయి కూడ పెట్టి 20 సంవత్సరాల నుంచి నగరంలో ఉంటూ నీలువ నీడలేని తమకు డబ్బులు ఇచ్చి ప్రభుత్వ అనుమతులతో గూడు ఏర్పరచుకుంటే అధికారిక ప్రకటనలు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టి రోడ్డున పడేయడం తగునా అని సున్నం చెరువు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవితాలు రహదారులపైనే గడిచిపోవాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తమపై జాలి చూపాలని సున్నం చెరువు సమీపంలో నిర్మించుకున్న ఇండ్లను ప్రభుత్వమే నేలమట్టం చేయడం ఏమిటని సున్నం చెరువు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా ఆడుతున్నదని మండిపడ్డారు. తమ పక్షాన ఏ పార్టీ నాయకులు నిలవకపోవడం సిగ్గుచేటని అందుకే ఉద్యమాలతో పోరాటం చేస్తున్న విద్యార్థుల రాజకీయ పార్టీ అధ్యక్షులు సునీల్,రమణ, కమలాకర్, మహేష్,అనిల్ తదితరులు తమకు అండగా ఉండి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలియజేశారు. ప్రెస్‌క్లబ్‌లో అన్యాయాన్ని వివరించారు.అనంతరం రహదారిపై నిరసనకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ప్రెస్ క్లబ్ గేటు వద్ద ఒకసారిగా నిరసనకు దిగారు. గత ఎన్నో ఏండ్లుగా నివసిస్తుంటే తమ ఇండ్లను ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రెస్ క్లబ్ ముందు ధర్నాకు దిగారు.సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించి ఉన్న పోలీసులు విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.2851 OF 2024

Between:-
Kancharla Subramanyeswar Rao alias Kancharla Subramanyeswara Rao s/o K.Krishna Murthy Aged 60yrs, Occupation: Pvt Service, Resident of H.No.1-2-51/6, Devi Prasad Bagh, Domalguda, VTC Himayathnagar, Hyd-500029 ...Plaintiff
AND
1.The Thasildhar Himayathnagar Mandal, Hyderabad
2.All Concerned ...Defendants
To,
All Concerned
Please take notice that Plaintiff filed the above suit against you for declaring him as the legal heir of deceased Smt Naga Chandravathi K before the Hon'ble Court and the same is posted for your appearance **on 26.09.2024.** If any person or persons have objections may appear before the Hon'ble Court either in person or through an Advocate on the said date. If you fail to appear in person or through Advocate, the same will be decided exparte.
//By Order of Court//
SRINIVAS BAZAR
ADVOCATE
H.No 10-5-74/1, Tukaramgate, North Lalaguda, Secunderabad. Secunderabad-500 017.
Cell: 9848280996

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY, SANGAREDDY DIST
O.S.No.199 OF 2023

Between:
Sri.Sara Kishan Rao & 7 others Rep. by. their GPA holder, Sri. V.Hanumanth Reddy, ...Plaintiffs
AND
Mr.Ahmed Mohinuddin Khan, & another ...Defendants
To
1.Mr.Ahmed Mohinuddin Khan, S/o.Sri.Muzafaruddin Khan, Aged about: 70yrs, Occ: Business, R/o.H.No.1-59, Akthapur, Rajendranagar, Hyderabad.
2.Mrs.P.Madhavi, W/o.Sri. P.V.Mohan, Aged about: 49yrs, Occ: Housewife, R/o.H.No.11-46, Madhuranagar, Vengalraonagar Colony, Hyderabad-500 038.
Take notice that the above said O.S.No.199 of 2023 for Declaration and Recovery of Possession against the defendants and the same was posted **on 18-09-2024** for your appearance **at 10.30 AM** before the Hon'ble II ADDL. District Judge, at Sangareddy, Sangareddy District. If you fail to appear accordingly, the case will be heard and decided ex- party.
(BY ORDER OF THE COURT)
EREHURAMAIAH
P.CHENCHURAMAIAH
ADVOCATE
Office: G-1, Behind Sri Krishna Grand Hotel Balaji Nagar, Road-2, Near Miyapur 'X' Road, Hyderabad-500 049.
Cell: 9391359017, 7095663481

IN THE COURT OF THE IX ADDL.DISTRICT & SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B.NAGAR
I.A.NO.254 OF 2024
IN
O.S.NO. 778 OF 2022

Between:
Baby Miriyanam Shruthi and others ...Petitioners/Plaintiffs
AND
Sri M.Veerappa and others ...Respondents/Defendants
To
4.M.Anil Kumar, S/o.M.Veerappa, Aged about 35 rs, Occ;Agriculture, R/o.G-1, S.V.Homes, Sri Nilayam Apartments, Karmanghat, R.R.Dist
8.M.Shiva Kumar @ Shivappa, S/o.Late.M.Challappa, Aged Major, R/o.Plot No.122, Kranthi Nagar, Karmanghat, R.R.Dist., (Respondent/Defendant No. 4 and 8)

NOTICE
Please take notice that the above mentioned IA.No 254/2024 is filed by the petitioners/Plaintiffs against you Respondent/ Defendant No.4 and 8 in OS No.778/2022 and the same stands posted **to 18.09.2024** for your appearance either in person or through your Advocate on the above said date **by 10:30am** before the Hon'ble IX Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar, otherwise the case will be decided as per law. Hence, this Notice.
(By order of the Hon'ble Court)
Dr.B.SHAI REDDY
Advocates
Flat No.G-3, SRI SAI NIVAS APTS, H.No. 17-98, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad.060.Cell: 9441186886

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 864/2022
I.A. No. 865/2022
I.A. No. 866/2022
I.A. No. 784/2022
O.S. No.121/2022

Between:
Akula Suryavathi and another ...*Petitioner*
AND
Vadamenu Venkata Durga Srinivas and Others ...*Respondents*
R-1: Vadamenu Venkata Durga Srinivas, wrongly claimed as Bagala Venkata Durga Srinivas, S/o. Vadamenu Subba Rao, Hindu, aged about 40 years, Employee, R/o. Uppl, Beerappagadda, H.No. 12-27, Opp. Konark High School, D.No. 2-12/34/1, Hyderabad, Telangana State. ...*1st Respondent*
పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 13-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి 09-9-2024
కె.భరణికుమార్
అడ్వకేట్, రాజమండ్రి

TOWHOMSOEVER IT MAY CONCERN
My Client M/s. State Bank of India, RACPC, Kompally represented by its Asst. General Manager states that the following original documents were found to be missing and the reason assigned to such missing was that this might have happened during transit from RACPC, Moula-Ali to RACPC, Komaplly in the year 2022.

Details of missing documents

SL	Document No	Name of the document holder	SRO
01	1455/2014	John Ranjan Rimple Ranjan	Vallabh Nagar
02	15188/2003	K. Sudarshanachary M. Madhavulu	Medchal
03	9696/2004	K. Sudarshanachary	

Those who have found the above documents may handover the same to the under signed or to the PS, Pet Basheerabad within 7 days from the date of this publication or else my client will proceed in accordance with the law.
CH. T. SREERAMA MURTY
ADVOCATE

I ADDL. JUNIOR CIVIL JUDGE - CUM XII ADDL. METROPOLITAN MAGISTRATE, AT : KUKATPALLY
O.S.NO. 275 OF 2024

Between :
Smt. T Nagamani & others ...Plaintiffs
And
To All concerned & another ...Defendants

NOTICE
Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Tirupathi Srinivasa Reddy, and the same is posted on 20/09/2024. That if any person/s has got any kind of objection in the above matter may appear before I Addl. Junior Civil Judge- cum XII Addl. Metropolitan Magistrate, Medhcal - Malkajgiri Judge Hon'ble Court on 20/09/2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.
//BY THE ORDER OF THE COURT//
Sourabh giri
Advocate
Counsel for the Plaintiff
Phone : 9676026137

నోటీసు
UNDER ORDER 38 RULE 5
మహారాజశ్రీ శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No 629/2020
IN
O.S No 137/2020

Between:-
Bandarupalli Mastan Rao ...Petitioner/Plaintiff
-Vs-
1. Kothapati Naga Malleswari & 2 Others ...Respondents/Defendants
To:RESPONDENT NO.3 / DEFENDANT NO.3:-
Yerramsetty Anjana Devi W/o. Venkata Siva Hari Krishna, R/o. Rajeev Nagar, Moti Nagar, Khairathabad,Yusufguda, beside Government Hospital,HYD - 45
పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఫైల్ జప్తు కోరుచూ పిటీషనర్ పై కోర్టువారిని ఉత్తర్వులు జరీ చేయుగలందులకు ప్రార్థించి నందున పై నెంబర్ పిటీషన్లో శ్రీ పై కోర్టు వారి ద్వారా మీకు నోటీసు, రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము మీకు తెలియజేయునది, పై నంబర్ పిటీషన్లో మీ హాజరు నిమిత్తము 2024 వ సం: అక్టోబర్ నెల 04 వ తేదికు వాయిదా యున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని ఉదయం గం: 10.30ని:లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల మనవి చేసుకొనగలరు. అట్లు లేని ఎడల, ఇందు విషయమై మీ పరోక్షమందు, విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
షెడ్యూలు Item No.1:- గురజాల గ్రామ D.No 1893/2A 5 Ac.1.14 cents, D.No 1845/4 Ac.0.43 Total A.c 1.57 cents, Iteam No 2:- గురజాల గ్రామ D.No 1845/3లో Ac.0.22 cents, D. No 1845/6 లో Ac.0.78 cents D.No 1892లో Ac.1.54 cents మరియు D.No 1891 లో Ac.0.51 cents total Ac.2.05 cents.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా 04-10-2024
పంగులూరి అంజనేయులు చౌదరి,
అంటె శివ బాబు
వాది తరపు న్యాయవాదులు
చిలకలూరిపేట-522 616.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: VUYYURU
I.A. NO. 199/2021
IN
O.S. NO. 85/2020

Between:
A. Krishna Kishore ...Petitioner/2nd Defendant
And
G. Harish and 2 Others ...Respondants
Substitute Service Summons
Respond No.3: G. Lakshmi Prasad S/o Late Venu Gopal Rao Flat No. 402, Mayuris Sushanth Estates, Bhagya Nagar Colony, KPHB, Hyderabad (1st Defendant)
పై నెంబరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటీషన్ నెం. 199/2021 నోటీసులు పంపగా తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషన్‌ను సంగతులు తెలియచేయవలసినగా పై కోర్టువారు ఆదేశించియున్నారు కావున ది: 26-09-2024 వ తేదీన ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియచేయుడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 26-09-2024
Vuyyuru
03-09-2024
B.Suryanarayana Kumar
B.Com., B.L.(BSNK)
B. Sai Krishna Karithk
MBA.LLB(BSNK),
Vijayawada-520010.
Ph: 9848017859, 8185956019

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE AT: SANGAREDDY
O.S No: 92 Of 2022

BETWEEN:
Mr. K. Shankar and ors .....Plaintiffs
A N D
Mr. Boda Steaven and ors ...defendants No.1& 5
To,
M/S FESTOON RESORTS Pvt.Ltd., Rep.by its Director Shri Mukesh Vijayvargiya having its regd.office at 3-6-709, Street No: 11, Himayatnagar, Hyderabad Telanagana-500029 ..Defendant No.5

NOTICE
The above named Plaintiffs have filed Suit for declaration of title , recovery of possession and consequential perpetual injunction against the defendants No. 1 to 5 before the HON'BLE II ADSJ, AT: SANGAREDDY. It is further intimated that on dt:22-08-2024 the Hon'ble Court permitted the plaintiffs to issue Paper Publication for Defendant No.5 Any person or persons having objection or claim may appear through pleader with the relevant documents if any before the above court at 10.30 am on 19-10-2024, or else the matter may be decided exparte.
//BY ORDER OF THE COURT//
Sd/- J. THULSIRAM,
Advocate
Counsel for Petitioners
Office: 1-1-343, Mallepally's Tower, Chikkadpally, Hyderabad – 20.
Cell: 9246712777

దావాసమను
OR 5 RULE 20 R/W 1 & 5
మహారాజశ్రీ శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S No 137/2020.

Between:-
Bandarupalli Mastan Rao .. Plaintiff
V/S
1. Kothapati Naga Malleswari & 2 Others ... Defendant
To:
DEFENDANT NO.3:-
Yerramsetty Anjana Devi W/o. Venkata Siva Hari Krishna, R/o. Rajeev Nagar, Moti Nagar, Khairathabad, Yusufguda, beside Government Hospital, HYDERABAD - 500 045
పై నెంబర్ దావా నందు శ్రీ పై కోర్టు వారి ద్వారా దావా సమను శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము మీకు తెలియజేయునది, పై నంబర్ దావా మీ హాజరు నిమిత్తము 2024 వ సం: అక్టోబర్ నెల 04 వ తేదికు వాయిదా యున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని ఉదయం గం:10.30ని:లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల మనవి చేసుకొనగలరు. అట్లు లేని ఎడల, ఇందు విషయమై మీ పరోక్షమందు, విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా
తేది. 04-10-2024
పంగులూరి అంజనేయులు చౌదరి,
అంటె శివ బాబు
వాది తరపు న్యాయవాదులు
చిలకలూరిపేట-522 616.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE :: MEDCHAL MALKAJGIRI DISTRICT COURTS:: AT MALKAJGIRI
OS No. 385 / 2022

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ......Plaintiff
And
Ms Jogu Chaitanya and others .....Defendants
To
Ms Jogu Chaitanya
D/o Jogu Kumar Swamy
R/o H.No. 4-21, Vaihbav Colony, Venkatapur, Ghatkesar Mandal,
Please take notice that the above named plaintiff instituted the suit against you as Defendant no.1 for recovery of **Rs 1,65,769/-.** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **26-09-2024 at 10.30 AM.** Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.
By order of the Court.
Ms. D.K Lakshmi Kumari,
Flat No. 304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code- 500 039.
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DIST. JUDGE, R.R DIST, AT: L.B.NAGAR
I.A.NO.308 OF 2024
IN
O.S.NO.1635 OF 2013

BETWEEN:
Smt.Zaheera Begum & others. ...Petitioners/ Plaintiffs No.2 to 8
AND
M.A.Aziz & others. ...Respondents/Defendants No. 1 to 10/ Proposed Defendants No. 11 to 14
To,
Variganti Venkatesh, S/o. Chandraiah, Aged about 72 yrs, Occ: Business, R/o.H.No:17-1-38 3/A, Vinay Nagar Colony, Saidabad, Hyderabad, 500059. ...Respondents No.13/ Proposed Defendant No.13

NOTICE
The above named Petitioners/ Plaintiffs have filed the above I.A.No.308 of 2024 in OS No.1635 of 2013 to implead You and Respondents No.11, 12 & 14 as necessary parties in the above suit. The said above I.A.No.308 of 2024 in OS No.1635 of 2013 in stands posted **on 20-09-2024 at 10-30 A.M** before the said Hon'ble Court. Therefore, You please make it convenient yourself to attend the Hon'ble Court **on 20-09-2024 at 10-30 AM** by person or through Advocate, failing which the matter will be decided on merits
//By order of Hon'ble Court.//
GAFFAR MAHAMMAD
ADVOCATE
H.No.10-4-125/P/4, Althaf Nagar, Bairamalguda, L.B.Nagar, Hyderabad-500074,
Cell: 9441077060

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD.
E.P.No.29 OF 2023
IN
ABR/CF/No. 491 OF 2019

Between:-
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., ...Decree Holder.
And
Mr.Sunil Prasad & Others., ...Judgement Debtors.
To
Mr.J.K.Prasad Rao, S/o.Late. J.B.Kanthaiah, R/o.H.No.12-1-119 0/2, Near Water Tank, Shanthi Nagar, North Lalaguda, Secunderabad. ...JDR.No.5

TO WHOMSOEVER IT MAY BE CONCERN
In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt Rs.63,39,364/- Auction is going to be held **on 27.09.2024** at Court premises **at 10:30 A.M.** Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

PROPERTY BELONGING TO JDR.No.5 MR.J.K.PRASAD RAO. REGISTERED VIDE DOCUMENT NO. 773/2011, DT. 02.05.2011. SUB-REGISTRAR OFFICE: MARREDPALLY.
All that the Portion H.No.12-1-1190/2, Consisting of G+2 Floors with built- up area of 1080 Sq.Fts., admeasuring 40 Sq. Yards., or 33. 44 Sq.Mts., situated at Shanthi Nagar, North Lallaguda, Secunderabad and bounded as follows:-
BOUNDARIES OF HOUE
North: Portion Of H.No.12-1-1187.
South: Portion Of H.No. 12-1-1190/2.
East : Road.
West: Neighbour's House.
//BY ORDER OF THE COURT//
M.RAHUL & A.LAVAN KUMAR
ADVOCATE FOR RESPONDENT/JDR
PLOT NOS.107 & 203, V2, TNR SHAKUNTALA APTS. L.B.NAGAR, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.1743 of 2024

Between:
Kusum Devi Daga ...PLAINTIFF
AND
Chain Roop Daga and 4 others ...DEFENDANTS
To
5) All concerned

NOTICE
Whereas the above named plaintiff have filed above suit for Declaration to declare the plaintiff as Legal Heir of Late. Rakesh Kumar Daga who expired intestate **on 25.09 2023**, the matter is posted for any claims or objections from any concerned. Hence if any person is /are having any claims or objections they may appear before the above Hon'ble Court **on 17.09.2024 at 10.30 A.M**, either in person are through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in your absence.
// By Order of the court //
P.R.B.CHARY
Advocate
Flat No.402,Sri Rama Enclave, H.No. 3-3-68, Chappal Bazar. kachiguda, Hyderabad-27
Mobile No. 9849502859

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST:: AT: MAHESHWARAM
O.S.No.192 OF 2024

Between:
P.V.Lakshmi ...Plaintiff
And
The Tahsildar, Maheshwaram Mandal & others ...Defendants
To,
All Concerned ...Defendant No.3
Please take notice that the above named Plaintiff has filed the above SUIT to
Declare her as legal heir of P.B.U. HARI PRASAD S/O. LATE P.CHINNA RAO in
respect of half of the Suit Schedule Property and the same has been posted for
objections if any on 26-09-2024.

SUIT S C H E D U L E P R O P E R T Y
All the piece and parcel of the Semi-finished House on plot no.63, Northern part and 64 southern part admeasuring 200Sq. Yds or its equivalent to 167.23 Sq.Meters having with built up area 1180 Sq. Ft in RCC Roof in Maytri Suvidha in Survey no. 56 AA, 56 AA. 107 A, 107 AA, 107 E, 113 A, 113 AA, 113 E, 114 AA and 114E situated at Nagaram village and grampanchayath, SRO Maheshwaram Revenue Mandal, Ranga Reddy Dist, Under Registration Sub District, S.R.O, Maheshwaram and bounded by:-
NORTH : Plot No. 64 Northern Part
SOUTH: Plot No.63 Southern Part
EAST: 33 ft. Wide Road
WEST: Plot Nos.67 Southern part and 68 Northern Part
Hence, anybody is having any objection, to declare the Plaintiff herein as legal heirs P.B.U.HARI PRASAD S/o.LATE P.CHINNA RAO to file their objections if any before the Hon'ble Court, **on 26.09. 2024 at 10:30 AM.** Otherwise the matter will be decided against you.
**\\ By order of the court **
S.VENKATESWARLU
V. KISHAN GOUD
Advocates
R/o: Flat G2, 16-11-310/7, Ramana Sree Madhuvan Apts,Near Malakpet TV Tower, Malakpet. Ph. 9849045188.

IN THE COURT OF THE HO'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO.238 OF 2022

BETWEEN:
Mohammed Abdul Shahid & another ...Petitioner/Plaintiff
AND
Mr.Venkatesh ...Respondent/Defendant.
To
Mr.Venkatesh, S/o.Not Know to the Plaintiff, Aged about 40 Yrs, Occ: Real Estate Business, R/o.H.No. 4-2-0100y, Pasumamula Village, Abdullapur Mandal, Rnanga Reddy District
Please take notice that whereas the above named petitioner/plaintiffs herein has filed above suit vide O.S.No.238 of 2022 against you for seeking injunction and the above said suit is posted **to 26.09.2024** for your appearance before the above mentioned court **at 10.30 A.M.** either through your counsel or in person, if you failed to appear before the above court on the said date, the matter will be decided in your absence as per law.
(BY ORDER OF THE COURT)
MUNEER BASSHA SHAIKH
SYED QUTUBUDDIN HUSSAINI
T.ASHOK KUMAR,
G.VIDYASAGAR
ADVOCATES
Off-: Firasath Residency, Ground Floor, 17-9-158, Near M.N. Function Hall, Kurmaguda, Sayeedabad, Hyderabad-59
Cell: 7013220596, 8112606367, 9701487506

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DIST. JUDGE, R.R DIST, AT: L.B.NAGAR
I.A.NO.309 OF 2024
IN
O.S.NO.1635 OF 2013

BETWEEN:
Smt.Zaheera Begum & others. ...Petitioners/ Plaintiffs No.2 to 8
AND
M.A.Aziz & others. ...Respondents/Defendants No.1 to 10/ Proposed Defendants No. 11 to 14
To,
Variganti Venkatesh, S/o. Chandraiah, Aged about 72 yrs, Occ: Business, R/o.H.No:17-1-38 3/A, Vinay Nagar Colony, Saidabad, Hyderabad, 500059. ...Respondents No.13/ Proposed Defendant. No.13

NOTICE
The above named Petitioners/ Plaintiffs have filed the above I.A.No.309 of 2024 in OS No.1635 of 2013 to grant Ad-Interim Injunction Order against You and Respondents No.11, 12 & 14 in respect of petition schedule property. The said above I.A.No.309 of 2024 in OS No.1635 of 2013 is stands posted **on 20-09-2024 at 10-30 A.M** before the said Hon'ble Court. Therefore, You please make it convenient yourself to attend the Hon'ble Court **on 20-09-2024 at 10-30 AM** by person or through Advocate, failing which the matter will be decided on merits.
//By order of Hon'ble Court//
GAFFAR MAHAMMAD
ADVOCATE
H.No.10-4-125/P/4, Althaf Nagar, Bairamalguda, L.B.Nagar, Hyderabad-500074,
Cell: 9441077060

మహారాజశ్రీ అదనపు ఫ్యామిలీ జడ్జివారి కోర్టు మరియు 14వ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ
Crl. M.P. No. 47/2024
in
F.C.O.P. (M.C.) No. 1625 / 2019

Between:
వల్లూరి ఇందిరా దేవి ...పిటిషనర్/పిటిషనర్ నెం.1
మరియు
వల్లూరి రమేష్ విజయ కుమార్ ...రెస్పాండెంట్/రెస్పాండెంట్
టు: రెస్పాండెంట్/రెస్పాండెంట్
వల్లూరి రమేష్ విజయ కుమార్, తండ్రి: వల్లూరి చలపతిరావు, నివాసము: ఇంటి నెం. 5-80, కృష్ణ నగర్, మౌలాలీ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500040
పై నెంబరు పిటీషన్‌ను ఇందలి పిటీషనర్ రెస్పాండెంటు పై మనోవర్తి బాకీ వసూలు కొరకు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 27-09-2024 తేదీన వాయిదా కలదు.
కావున ఇందలి రెస్పాండెంట్ ది. 27-09-2024వ తేది ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి అభ్యంతరములు తెలియచేసుకొనవలెను. లేని యెడల రెస్పాండెంట్ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(కోర్టు వారి ఆదేశంతో)
విజయవాడ
తేది:09-09-2024.
వేపాటి రాజారత్నం
అడ్వకేట్, విజయవాడ.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-II ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS : RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO. 491 OF 2024

Between:
Monica Singh & others ..Plaintiffs
A N D
The Tahsildar,Saroornagar Mandal, R.R.District & others ..Defendants
To,
All concerned ...Defendants
Please take notice that the above named Plaintiffs have filed suit for declaration of plaintiffs as legal heirs of Late Mr. Chuhan Vittal Gneshwara Singh who is the husband of Plaintiff No.1 and Father of Plaintiff Nos.2 to 3 of plaint and consequently to declare the plaintiffs as absolute owners, possessors and title holders to the suit schedule property i.e., Semi-Finished Flat No. G-4 in Ground Floor of V.V.Towers, on Plot Nos. 9 and 10, in Sy.Nos. 55 and 56, undivided share of land admeasuring 29.5 Sq.yds., or 24.66 Sq. Mtrs, out of 622 Sq.yds., with plinth area of 935 Sft., including common area and car parking area, situated at Block No.9, Raghavendra Nagar, Jillelguda Village and Gram Panchayat,Saroornagar Mandal, Ranga Reddy District, entire bounded by:-NORTH : Plot No. 8
SOUTH : 25' Wide Road
EAST : Plot Nos. 12 and 11
WEST : 30' Wide Road
BOUNDARIES FOR FLAT NO. G-4, IN GROUND FLOOR :
NORTH : Flat No. G-3
SOUTH : Flat No. G-5
EAST : Corridor
WEST : Open to Sky
of above stated suit O.S.No.491 of 2024
The Hon'ble Court posted the above suit on 25.09.2024, If any person/s have got any claim/s, objection/s whatsoever for grant of said relief/s to the plaintiffs by the court, they shall appear on the above said date before the Hon'ble Court with their claims / objections if any, failing which the case will be heard and decided on merits.
BY ORDER OF COURT
(J. VIVEK GOUD)
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFFS
H.No.11-4-117 Srinivas Colony Saroornagar,Hyderabad
9959762834 (M)

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DIST. JUDGE, R.R DIST, AT:: L.B.NAGAR
I.A.NO.310 OF 2024
IN
O.S.NO.1635 OF 2013

BETWEEN:
Smt.Zaheera Begum & others. ...Petitioners/ Plaintiffs No.2 to 8
AND
M.A.Aziz & others. ...Respondents/Defendants No.1 to 10/ Proposed Defendants No.11 to 14
To,
Variganti Venkatesh, S/o. Chandraiah, Aged about 72 yrs, Occ: Business, R/o.H.No:17-1-38 3/A, Vinay Nagar Colony. Saidabad, Hyderabad, 500059. ...Respondents No.13/ Proposed Defendant No.13

NOTICE
The above named Petitioners/Plaintiffs have filed the above I.A.No.310 of 2024 in OS No.1635 of 2013 to grant Ad-Interim Injunction Order against You and Respondents No.11, 12 & 14 in respect of petition schedule property. The said above I.A.No. 310 of 2024 in OS No.1635 of 2013 is stands posted **on 20-09-2024 at 10-30 A.M** before the said Hon'ble Court. Therefore, You please make it convenient yourself to attend the Hon'ble Court **on 20-09-2024 at 10-30 AM** by person or through Advocate, failing which the matter will be decided on merits.
//By order of Hon'ble Court//
GAFFAR MAHAMMAD
ADVOCATE
H.No.10-4-125/P/4, Althaf Nagar, Bairamalguda, L.B.Nagar, Hyderabad-500074,
Cell: 9441077060

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI :: AT : MEDCHAL
O.S. No. 596 of 2024

Between:-
1. Smt. Konapala Kamala, W/o. Late K. Satish Kumar,aged about 29 years, Occ: Housewife
2. Kumari K. Samyuktha, D/o. Late K. Satish Kumar,Aged about 12 years, Occ: Student
3. Kumari K. Varshitha, D/o. Late K. Satish Kumar,Aged about 09 years, Occ: Student No.2 &3 are being the minors, they are represented by the Plaintiff No.1, in the capacity as a Natural Mother.
All are R/o. Flat No.102, Prestian Place Apartments,Balaji Layout, Gajularamaram,Quthullapur (M), Hyderabad-500 055, M.M. District. ...Plaintiffs No.1 to 3
AND
1) The Tahsildar, Quthbullapur Mandal,Mandal Revenue Office, 109, Venkatarama Colony, Suraram, Hyderabad-500 055, T.S.
4) All concerned. .... Defendants No.1 to 2
To,
All Concerned (Defendant No.2).
My Client Smt. Konapala Kamala and Others filed the above suit for declaration of legal heirs and the same is posted on 08.10.2024 for hearing of any objections by the general public and hence, if the general public have any objections, they are hereby advised to meet the undersigned with relevant documents within 15 days from today or to appear before the Hon'ble II Addl. Junior Civil Judge, Medchal Malkajgiri District at Mechal on 08.10.2024 at 10.30 AM or else the matter will be heard Exparte and the case will be proceeded further.
SCHEDULE "A" PROPERTY
ALL THAT the Plot No.26, South Side Part, admeasuring 111-00 Sq. Yards or 92-79 Sq. Mtrs., (Out of 146-82 Sq. Yards), in Survey Nos.110,111, 112 & 113.. situated at Gajularamaram Village, Qauthbullapur Mandal, Under GHMC Circle, Medchal-Malkajgiri Distrit and bounded as follows:
NORTH : Plot No.26 North Part
SOUTH : Neighbors Land
EAST : Plot No.25
WEST : 30' Wide Road
SCHEDULE "B" PROPERTY
ALL THAT the Plot bearing No.20/PART (Southern Part), admeasuring 139-85Sq. Yards or 116.91 Square Meters (Out of 279-71 Sq. Yards), in Survey Nos.254/AA1,AA2., AA3, AA4, E1, E2, EE1, EE2, 255/A1., A2, A3, A4, AA1, AA2 & 264/A1, A2,A3,A4, AA1, AA2., situated Khanapurt Village, Gandipet Mandal, Ranga Reddy District,T.S., and bounded as follows: **NORTH** : Plot No.20/PART (Northern Part)
SOUTH : Neighbors Land
EAST : Plot No.30
WEST : 30' Wide Road
SCHEDULE "C" PROPERTY
ALL THAT the Plot bearing No.53/PART, to an extent of 20-00Sq. Yards or equalling to 16-72 Sq. Meters & Plot bearing No.52/Part, to an extent of 60-00 Sq. Yards or equalling to 50-16 Sq. Meters, total an extent of 80-00 Sq. Yards., in Survey Nos.773/AA/4/2, 773/AA/1, 773/A/2, 773/A/3/2, 773/AA, 774/9/A & 774/9/AA1, situated at Janwada Village, Janwada Grampanchayath, Shan karapally Mandal, Ranga Reddy District, Telangana State, registration Sub-Registrar, Shankaprally, Ranga Reddy District, Talangana State.
BOUNDARIES OF SCHEDULE PROEPRTY
NORTH : Plot No.52/Part
SOUTH : Plot No.53/Part
EAST : Plot No.48 and Plot No.49
WEST : 20 Feet Wide Road
Sd/-
D. NAGABHUSHANAM,
Advocate
Counsel for the Plaintiffs
H. No.8-4-371/B//105, Plot No.47, Road No.8, Saradhi Society, Borabanda, Hyderabad-500 018.
M: 9440226342

IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.NO.668/2014

Between:
Laxmi Devi Sekani & Others ...Plaintiffs
Vs.
MRO, Balanagar Mandal & Anr. ...Defendants

SUMMONS THROUGH PUBLICATION
To
1.Mandal Revenue Officer, Balanagar Mandal
2.All Concerned
WHEREAS, the Plaintiffs namely Laxmi Devi Sekhani, Nishant Sekhani & Rahul Sekhani have filed Original Suit in OS No. 668/2024 on the file of the I Junior Civil Judge, City Civil Courts at Hyderabad seeking the court to declare them as legal heirs of the deceased Late Sri Raj Kumar Sekhani who died intestate on 16.10.2023 to enjoy all the benefits as per law.
If any person(s) has / have any objection in respect of the said claim, he/she/they may file objection by appearing before the court **on 17-09-2024 at 10.30 a.m.** personally or through Advocate along with sufficient proof of the objection, failing which the case will be decided in accordance with law.
Raghu Gurram
Counsel for Plaintiff
6-3-883/A/I, Flat No 302, 3rd Floor, Imperial Plaza, Situated at Panjagutta, Hyderabad – 500 0082
Mobile: 8096032018

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST. AT : MALKAJGIRI
O.S. No. 874 OF 2024

Between:-
1. Mr.M.Vishnu Vardhan Reddy,S/o. Madadi Narender Reddy,aged about: 43 years, Occ: Pvt Employee, R/O. H-NO – 36/136/G1, Balaji Mansion, Plot no.193, Defence Colony, Near Bhavans College,Sainikpuri Post, Medchal-Malkajgiri Dist.
2. Mr. Madadi Chandra Shekar Reddy, S/o.Madadi Narender Reddy,Aged about: 40 years, Occ: Pvt Employee, R/O. H-NO – 36/136/G1, Balaji Mansion, Plot no.193, Defence Colony, Near Bhavans College, Sainikpuri Post, Medchal-Malkajgiri Dist.
3. Mr. Madadi Narender Reddy , S/o. Late. Ranga Reddy,aged about: 76 years, Occ: Retired Employee, R/O. H-NO – 36/136/G1, Balaji Mansion, Plot no.193, Defence Colony, Near Bhavans College, Sainikpuri Post, Medchal-Malkajgiri Dist. ...Plaintiffs
AND
1. The Thahasildhar/ MRO O/o. Neredmet X Road, Near P.S. Neredmet, Malkajgiri Mandal, Malkajgiri, Medchal-Malkajgiri Dist-Pin. 500094.
2. All concerned. ...Defendants
TO,
D-2. All concerned.
Whereas the Plaintiffs filed the above suit against you and others for declaration of legal heirs, that the plaintiffs are the legal heirs of Late. M.Sudha @Madadi Sudha, W/o. Madadi Narendar Reddy. The above suit is posted to 20-09-2024. You are hereby summoned to appear either in person or through you pleader with your defense if any at 10-30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
(A.VISHWANATHA)
Advocate
Office: 30-268/132, Shop No.5, Brundavan Residency , Santhoshima Nagar, Old Safilguda, Secunderabad- 56.
Cell: 9885201643.

IN THE COURT OF THE HON'BLE IX Addl. DISTRICT JUDGE, R. R. DISTRICT, AT:L.B.NAGAR
I.A. NO.655 OF 2023
IN
O.S. NO. 57 OF 2015

BETWEEN:
Kolan Guruva Reddy ....Decree Holder/Plaintiff
AND
Smt. Mallela Laxmi ....Judgement-Debtor/Defendant
To,
Smt Mallela Laxmi W/o. M.Satyanarayana, aged about 49 years, Occ:House-hold, R/o. Gandhinagar Colony, Shadnagar, Farooqnagar Mandal, Ranga Reddy District.
Please take notice that Decree Holder/plaintiff filed E.P.No.655 of 2024 as per the judgment and decree passed in O.S.No.57 of 2015 dated 19-03- 2021, on the file of Hon'ble Principal District Judge, Mahabubnagar and the same is transferred to Ranga Reddy District, Hon'ble IX Additional District Judge court, as per the adjustment of areas and formation of new districts, to execute sale deed in respect of the suit schedule property in favour of the decree holder and the same is posted to 28-09-2024 for your appearance in the above said E.P as such, you are here by directed to appear in person or through an advocate on 28-09-2024 at 10.30 a.m. before the Hon'ble IX ADDL. DISTRICT JUDGE COURT, R.R. DISTRICT, AT:L.B.Nagar, otherwise the matter will be decided on merits.
//By Order of the Court//
M.Indrasena Reddy
Advocate
11-14-311, Sirinagar Colony, L.B. Nagar, R.R. District

పెండింగ్ సమస్యలపై దృష్టి సారించండి

- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి పెండింగ్ పనులు ప్రజా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు డివిజన్ లోని అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని ఇటీవల కురిసిన వర్షాలకి రోడ్లు, డ్రయినేజీ, సీసీ రోడ్లు తదితర అంశాలపై కమిషనర్ కలిసి సమస్యలను దృష్టి చేయడం జరిగిందని కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.



జలమండలి ఎండీ కే.అశోక్‌రెడ్డిని మంగళవారం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జీ.నిర్మలా, చైర్మెన్ సీహెచ్ సంపత్ కుమార స్వామీ, ఉపాధ్యక్షురాలు ఏ.జే.సుగంధిని, వర్కింగ్ ప్రెడెంట్ రామరాజు, శంకర్ తదితరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆత్మహత్యల నివారణలో సమాజం భాగస్వామ్యం కావాలి

- హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఆత్మహత్యల నివారణలో సమాజం భాగస్వామ్యం కావాలని హైదరాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి పిలుపునిచ్చారు. మంగళవారం కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఆత్మహత్యల నివారణ ఒక వైద్యుడు లేదా మానసిక వైద్యుడి పని మాత్రమే కాదని, సమాజం లోని ప్రతి ఒక్కరి పని అన్నారు. ఆత్మహత్యల గురించి గొప్పగా చెప్పకుండా సెన్సిటివ్ రిపోర్టింగ్ చేయడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ నివేదిత అందరి వైద్యులతో ప్రతిజ్ఞ చేయించారు. సెప్టెంబర్ 10వ తేదీన నిర్వహించాలని డబ్ల్యూహెచ్ఓ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, సైకియాట్రిస్ట్ డాక్టర్ నివేదిత, కింగ్ కోఠి క్లస్టర్ ఎస్పిహెచ్ఓ డాక్టర్ సాయి బాబా, వైద్యులు, స్టాఫ్ నర్సులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాదారులకు సహకరించిన అధికారులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి'

- ఆలిండియా జైహింద్ పార్టీ అధ్యక్షులు ఎన్.దశరథ రామిరెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



కబ్జాదారులకు సహకరించిన అధికారులను గుర్తించి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆలిండియా జైహింద్ పార్టీ అధ్యక్షులు ఎన్.దశరథ రామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'హైడ్రా అమలు' అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా విషయంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తమ పార్టీ సమర్థిస్తూ సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైడ్రాను పారదర్శకంగా, నిష్పక్షికంగా, రాజకీ య పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అమలు చేస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరావాలి

- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ఈ నెల 15న గాంధీభవన్ లో జరిగే నూతన తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి గౌడ కుల సంఘాలతో పాటు బహుజన కులాలకు చెందిన వారంతా పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 ఏండ్ల తర్వాత బహుజన జాతికి చెందిన మహేష్ కుమార్ గౌడ్‌కు అధ్యక్ష పదవి అప్పగించడం హర్షనీయమన్నారు. త్వరలో అన్ని గౌడ సంఘాల ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్‌కు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, పోతగాని ఐలన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవించడం ప్రతి ఒక్కరి హక్కు..

- తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయం ఎస్ఓ ప్రొఫెసర్ సరస్వతమ్మ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ప్రతి ఒక్కరి జీవితంలో సమస్యలు ఉంటాయని, వాటిని అధిగమించి జీవించడమే హక్కు అని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మ తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రం, భౌగోళిక శాస్త్ర విభాగాలు అడ్వాన్స్ సైకాలజికల్ సర్వీసెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై నిర్వహించిన రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ సభకు హాజరైన మాట్లాడుతూ.. ఆత్మ హత్యలను సామాజిక సమస్యగా పరిగణించాలని, సమాజంలోని అన్ని వర్గాల వారు వీటి నివారణకు కృషి చేయాలని కోరారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో సైకాలజిస్టులు, క్లినికల్ సైకాలజిస్టులు డాక్టర్ స్వాతి, డాక్టర్ షణ్ముఖి, డాక్టర్ వీరేందర్, సైకాలజిస్ట్ విశేష్, డాక్టర్ శిల్ప పన్నాల, డాక్టర్ గంగాధర్ బారెడ్డి తదితరులు ఆత్మహత్యల నివారణలో వివిధ అంశాల గురించి వివరించారు. సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ సరస్వతమ్మ, రిసోర్స్ పర్సన్స్‌ని సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ రవి, అధ్యాపకురాలు వినీత పాండే, భౌగోళిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ ఆనంద్, అడ్వాన్స్ సైకాలజికల్ సర్వీసెస్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు కృష్ణ భరత్, ఉపాధ్యక్షుడు మోహన్ దేశ్ పాండే, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రేణుక లింగాల, ఉపాధ్యక్షుడు శివరాం ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు వీరభద్రరావు, కార్యదర్శి విజయ అంబటి, జాతీయ కోశాధికారి తేజ పాల్గొన్నారు.



అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఏర్పాటుచేసిన గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, నాగభూషణం చారి, మహేష్ ముదిరాజ్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు

- అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 70కిపైగా ఏర్పాటు
- జిల్లాలో మొత్తం 970 అంగన్‌వాడీ కేంద్రాలు
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న మహిళా శిశు సంక్షేమ శాఖ



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. జిల్లాలోని అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మరో 70కిపైగా కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. చాలా ప్రాంతాల్లో జనాభాకనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య తక్కువగా ఉండటంతో పాటు ప్రస్తుతం ఉన్న కేంద్రాలపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో ఐసీడీఎస్ కేంద్రాలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే వివరాలను ఇప్పటికే సంబంధిత అధికారులు వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు నివేదికను సిద్ధం చేసి.. ఆయన ఆమోదానికి పంపించనున్నారు. కలెక్టర్ ఆమోదం లభించిన వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ఆమోదానికి పంపిస్తారు. కమిషనర్ ఆమోదంతో సంబంధిత ప్రక్రియ ప్రారంభించనున్నారు. జిల్లా పరిధిలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం(ఐసీడీఎస్) కింద అయిదు ప్రాజెక్టులున్నాయి. జిల్లాలోని చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్‌లోని ఆయా ప్రాజెక్టుల పరిధిలో 970 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. వీటిల్లో 842 మంది టీచర్లు, 750 మంది ఆయాలు పనిచేస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, 1నుంచి ఆరేండ్లలోపు వయసు ఉన్న చిన్నారులతో కలిపి మొత్తం జిల్లావ్యాప్తంగా 1.67 లక్షల మంది లబ్దిదారులున్నారు. ఈ లబ్దిదారుల సంఖ్యకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలు లేకపోవడంతో జనాభాకు అనుగుణంగా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా పరిమితికి మించిన జనాభా ఉన్నచోట, ఇప్పటివరకు కవర్ చేయని స్లమ్ ఏరియాల్లో ఈ కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేస్తున్నారు. దీంతో కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు చేయడంతో బాలింతలు, గర్భిణీలతో పాటు 1 నుంచి ఆరేండ్లలోపు పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం లభించనుంది. పలువురు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో రాబందులు కీలకం..

- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ ఎలుసింగ్ మేరు..

నవతెలంగాణ-ధూల్‌పేట్



పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో రాబందులు కీలకమని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ డాక్టర్ ఎలుసింగ్ మేరు అన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ లో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ (వరల్డ్ వైడ్ ఫండ్) ఇండియా సహకారంతో అంతర్జాతీయ రాబందు అవగాహన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రాబందుల ప్రాముఖ్యత గురించి క్లుప్త ఉపన్యాసం ప్రసంగించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో రాబందులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో వాటి పరిరక్షణ, సంతానోత్పత్తి కార్యక్రమం కోసం వైట్ బ్యాక్డ్ వల్చర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏవియన్ కన్జర్వేషనిస్ట్ డాక్టర్ పెర్సీ అవారీ మాట్లాడుతూ.. 'డిక్లోఫెనాక్' అనే ప్రాణాంతక మందు వల్ల ప్రకృతిలో రాబందులు తగ్గుముఖం పడతాయని, ఈ మందును పశువులకు నొప్పి నివారిణిగా ఉపయోగిస్తారని వివరించారు. ప్రకృతిలో రాబందు దాదాపు 40-45 సంవత్సరాలు నివసిస్తుందన్నారు. అయితే పరి రక్షణ కేంద్రంలో దీర్ఘాయువు పెరుగుతుందన్నారు. నేచర్ స్కావెంజర్ హంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఎం.బర్నోబా, అసిస్టెంట్ క్యూరేటర్-1, 2, 3 లు విష్ణువర్ధన్, అమృతమ్మ బి.లక్ష్మణ్ లు, ఎఫ్ ఎస్ ఓ వెంకట్ రావు, పీఆర్ఓ హనిఫుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై తీర్పును స్వాగతిస్తున్నాం

- బహుజన రాష్ట్ర కమిటీ మహాసభలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసన తీర్పును స్వాగతిస్తున్నామని క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని బహుజన రాష్ట్ర కమిటీ మహాసభలో పలువురు వక్తలు తెలిపారు. మంగళవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న అధ్యక్షతన బహుజన రాష్ట్ర కమిటీ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య ప్రొఫెసర్ కాశీం, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, బహుజన పొలిటికల్ సెంటర్ నాయకులు సాదు మాల్యాద్రి, బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర జాన్సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా వీధి పోరాటాల నుంచి అత్యున్నత న్యాయస్థానాల వరకు ఎస్సీ రిజర్వేషన్ పోరాటం కొనసాగిందన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జనగణనలో కుల గణన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మహాసభలలో బహుజన మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బీఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్య ప్రకాష్, తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిలింగ్ మెంబర్ చలకాని వెంకట్ యాద వ్, వడ్డెర హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు తన్నీరు ధర్మారాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు నాలుగు నెలలు కొన్ని ఆస్పత్రుల్లో ఆరు నెలలుగా వేతనాలు అందకపోవటాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని ఆస్పత్రుల్లో ఒక గంట ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం కింగ్ కోఠి ఆస్పత్రిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ.. 2024 ఫిబ్రవరి నుండి టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి బిల్లులు విడుదల కానందు వల్ల చాలా ఆస్పత్రుల్లో కార్మికులకు వేతనాలు అందక అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని నరసింహ విమర్శించారు. టీవీవీపీ కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసిన వారు స్పందించకపోవడంతో నేటి నుంచి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు తెలియజేశారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని టీవీ ఆస్పత్రుల్లో కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు.

భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చిట్యాల ఐలమ్మ

నవతెలంగాణ-ముషీరాబాద్



భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.పురుషోత్తం అన్నారు. మంగళవారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని బీబీ భవన్ జయ ప్రకాష్ నారాయణ హాల్‌లో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం హాజరై మాటాడుతూ తెలంగాణ ఉద్యమకారినిగా గుర్తింపు పొందిన ఐలమ్మ వీర వనితగా తొలి భూ పోరాటం ఉద్యమానికి నాందిపలికి పెత్తందారుల వ్యవస్థను కూకటి వేళ్లతో పేకిలించిన వీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ నాయకులు వి భీమ్ నాయక్, పి సురేష్, బి సుజాత, పి జ్యోతి, పి మహేశ్వరి, పి మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయిధ రైతాంగ పోరాటం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా మట్టి మనుషులే ఉక్కు మనుషులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ చాడ వెంకట్ రెడ్డి అన్నారు. అంతటి మహోత్తరమైన పోరాటాన్ని ఫాసిస్టు బీజేపీ హిందూ, ముస్లీం గొడవలుగా చిత్రీకరించేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. సాయుధ పోరాటానికి మతం రంగు పులిమే బీజేపీ కుటిల ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మంగళవారం ట్యాంక్ బండ్‌పై సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట" యోధుల చిత్రాలతో కూడిన ఫొటో ఎగ్జిషన్ చాడ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి, హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్ర కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఈ.టి. నరసింహ, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, సామాజిక వేత్తలు వినాయక్ రెడ్డి, మోటూరి కృష్ణ ప్రసాద్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అనిల్ కుమార్ , ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిజాం, భూస్వామ్య, పెత్తందారులు, దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందన్నారు. అమరుల జ్ఞాపకార్థం స్మృతివనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయుసీ నాయకులు ఏసురత్నం, సీపీఐ రాష్ట్ర నాయకులు చందునాయక్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు పదాల నళిని, నెర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, షంషుద్దీన్, నగర నాయకులు చక్రీభాయ్,మహమూద్,మామిడిచెట్ల వెంకటయ్య, గొడ్డుపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి



- సీఐటీయూ హైదరాబాద్ రైల్వే అధ్యక్షులు ఎం.వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని హైదరాబాద్ డివిజన్ కాచిగూడ రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూ నియన్ సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం వరకు విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్ హాజరై వారు మాట్లాడుతూ కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలల వేతనాలు ఇవ్వకపోవడం మూలంగా కార్మికులు ఇంటి కిరాయిలు కట్టలేక, నిత్యావసర సరుకులు కొనడానికి కూడా డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నార న్నారు. చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపు కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఉన్న కింగ్స్ సెక్యూరిటీ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, పే స్లిప్పులు ఇవ్వాలని ఈఎస్ఐ, ఈపీఎఫ్ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే అతిపెద్ద వ్యవస్థ అయినా రైల్వే వేలకోట్ల నిధుల బడ్జెట్ ఉన్న కనీసం కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని కేంద్ర ప్రభుత్వం కావాలనే కాంట్రాక్టు ఉద్యోగుల పైన కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. రైల్వే అధికారులు పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని తెలపాడంతో ధర్నా విరమించారు. లేనియెడల భవిష్యత్తులో భారీ ఎత్తున నిరసన కార్యక్రమా లు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతులు గౌడ్, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసింది

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జాల విజయ్



నవతెలంగాణ-ముషీరాబాద్

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జాల విజయ్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పంచాయతీరాజ్ సిబ్బంది రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బెజ్జాల విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జిలను నియమించారు. ఈ సందర్భంగా బెజ్జాల విజయ్ కుమార్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం రాక్షస పాలనలో కెసిఆర్ గ్రామపంచాయతీ వ్యవస్థలో మల్టి పర్పస్ వర్కర్స్ విధానాన్ని తీసుకువచ్చి గ్రామపంచాయతీ కారోబార్లు బిల్ కలెక్టర్లు సిబ్బంది జీవితాలను నాశనం చేశాడని, రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను సర్వనాశనం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాకు పూర్తి స్థాయిలో విశ్వాసం ఉందని గ్రామపంచాయతీకు పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొన్నారు

డాక్టర్ గడ్డం వివేక్‌కు మంత్రి పదవి కేటాయించాలి

నవతెలంగాణ-ముషీరాబాద్



డాక్టర్ గడ్డం వివేక్‌కు మంత్రి పదవి కేటాయించాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి వల్లభనేని ప్రసాద్, భారతి, ఉపాధ్యక్షులు కాటమోని వెంకటేష్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వనీ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రి పదవిలో గడ్డం వివేక్ అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా వికలాంగులకు మహిళా శిశు సంక్షేమ శాఖను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

జీవితం జీవించడానికే.. చావడానికి కాదు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



జీవితం అత్యున్నతమైన విలువ కలిగిందని, ఉద్వేగ నియంత్రణ కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, జీవితం జీవించడానికే.. చావడానికి కాదని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్, తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై తెలంగాణ రాష్ట్రస్థాయి సూసైడ్ ప్రివెన్షన్ కాంటెస్ట్-2024 ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మహత్యల నివారణకు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డులు అందించారు. ఈ కార్యక్రమం నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి జయకృష్ణ, సబ్జెక్ట్ నిపుణులు రవి, షాజీయ ఫరత్, జయసుధ, సంగీత, వనజ అశోక్, అఫ్రీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మహత్యల నివారణకు హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు. అందులో మానసిక రుగ్మతలకు లోనై వారు ఆత్మహత్య తలంపు తీవ్ర స్థాయిలో ఉన్నపుడు ఫోన్‌లో సంప్రదించవలసిన వివరాలు, ఫోన్ ద్వారా ఉచిత కౌన్సెలింగ్ సేవలు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 9440488571 లేదా 040-35717915 నెంబర్లు అందుబాటులో ఉంటాయని సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం తెలిపారు.



శీతల్ దేవి... పరిచయం అవసరం లేని పేరు. తన కుడి కాలుతో విల్లును పైకెత్తి, కుడి భుజం సహకారంతో తీగను వెనక్కి లాగి, దవడ బలాన్ని ఉపయోగించి గురి పెట్టి బాణాన్ని వదులుతుంది. ఇటీవల పారిస్ పారాలింపిక్స్‌లో తన ప్రదర్శనతో కోట్లాది మంది గుండెల్లో చోటు సంపాదించుకుంది. రెండు చేతులు లేకపోయినా ఆత్మవిశ్వాసంతో కాళ్లతో బాణాలు సంధించి విశ్వక్రీడల్లో పతకం సాధించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



చేతులు లేకున్నా గురి తప్పదు

ఇటీవలె ముగిసిన పారాలింపిక్స్‌కు వెళ్లక ముందు 'స్వర్ణం గెలవాలనే స్ఫూర్తితో ఉన్నా. నేను గెలిచిన పతకాలను చూసినప్పుడల్లా మరిన్ని గెలవాలనే స్ఫూర్తి కలుగుతుంది. నేను గెలవడం ఇప్పుడే మొదలుపెట్టాను' అని ఆమె అన్నారు. 'శీతల్ విలువిద్యను ఎంచుకోలేదు, విలువిద్యే ఆమెను ఎంచుకుంది' అని శీతల్ ఇద్దరు జాతీయ కోచ్‌లలో ఒకరైన అభిలాష చౌదరి చెప్పారు.

చేతులు లేకుండా పుట్టినా...

జమ్ము కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో 2007, జనవరి 10న పుట్టింది శీతల్. పుట్టుకతోనే ఫోకోమెలియా అనే అరుదైన రుగ్మతతో పుట్టింది. అంటే రెండు చేతులు లేకుండానే పుట్టింది. ఓ చిన్న గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శీతల్ 15 ఏండ్లు వచ్చే వరకు విల్లు, బాణం పట్టలేదు. 2019లో కిష్త్వార్‌లో జరిగిన ఓ యువ కార్యక్రమానికి ఆమె హాజరయ్యింది. అక్కడ భారత సైన్యానికి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్స్‌చే ఆమె గుర్తించబడింది. ఫలితంగా ఆమె విద్యా, వైద్యానికి సైన్యం సహాయం అందించింది.

కాళ్లతోనే బాణం ఎక్కుపెట్టి

తెలిసిన వ్యక్తి సూచన మేరకు 2022లో ఆమె ఇంటికి దాదాపు 200 కి.మీ. దూరంలో ఉన్న కత్రాలోని మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ చూసేందుకు వెళ్లింది. ఆ తర్వాత శీతల్ జీవితం మారిపోయింది. అక్కడే ఆమె అభిలాష చౌదరి, మరో కోచ్ కుల్దీప్ వెద్వాన్‌లను కలుసుకున్నారు. శీతల్‌కు విలువిద్యను వెద్వాన్ పరిచయం చేశారు. శీతల్ వెంటనే కత్రా నగరంలోని శిక్షణ శిబిరానికి వెళ్లింది. ఆమె సంకల్పానికి కోచ్‌లు ఆశ్చర్యపోయ్యారు. శీతల్ కాళ్లు,శరీరం పైభాగంలోని బలాన్ని ఉపయోగించి బాణం సంధించడంపై కోచ్‌లు దృష్టి పెట్టారు. చివరికి విజయం సాధించారు.



ప్రయాణం ఇలా సాగింది

కోచ్‌లు మొదట ఆమెకు ప్రోస్తెటిక్స్(కృత్రిమ చెయ్యి)తో సహాయం చేయాలనుకున్నారు. అయితే ఆమె విషయంలో ఇది సాధ్యం కాదని వైద్యులు చెప్పారు. శీతల్‌కు తన కాళ్లను ఉపయోగించి చెట్లను ఎక్కడ ఎంతో ఇష్టమని తెలుసుకున్నారు. స్నేహితులతో కలిసి పాదాలతో రాయడం, చెట్లను ఎక్కడం వంటివి సాధన చేయడం వల్ల ఆమె పాదాలు ఎంతో బలంగా తయారయ్యాయి. కోచ్‌లకు ఇంతకు ముందు అవయవాలు లేని వ్యక్తికి విలువిద్యలో శిక్షణ ఇచ్చిన అనుభవం లేదు. అయినప్పటికీ మాట్ స్టట్జ్‌మాన్ గురించి కొంత పరిశోధన చేసి విలువిద్య కోసం కాళ్లను ఉపయోగించడంలో శిక్షణ ఇచ్చారు. అయితే ఆమెకు కొన్ని సందేహాలూ వచ్చాయి. 'ఇది నాకు అసాధ్యం అనుకున్నా. నా కాళ్లలో నొప్పిగా ఉండేది, అయినా ప్రయత్నించాను' అని ఆమె పంచుకున్నారు. అమెరికన్ ఆర్చర్ 'మాట్ స్టట్జ్‌మాన్' నుంచి శీతల్ ప్రేరణ పొందింది. ఆయన కస్టమైజ్ పరికరాన్ని ఉపయోగించి పాదాలతోనే గురిపెడతారు. శీతల్ కుటుంబం ఇలాంటి మెషీన్ కొనలేకపోయింది. దీంతో శీతల్ కోసం విల్లు తయారుచేసే బాధ్యత కోచ్ వెద్వాన్ తీసుకున్నారు. స్థానికంగా లభించే మెటీరియల్‌తో అక్కడే ఆమె శరీరానికి అనుగుణంగా దాన్ని తయారు చేయించారు. ఇందులో శరీరం పైభాగాన బిగించడానికి ఒక పట్టీ, బాణాన్ని వదలడంలో సాయపడేలా శీతల్ నోటితో పట్టుకోవడానికి ఒక చిన్న పరికరం ఉన్నాయి.

ఇద్దరు కోచ్‌లతో కలిసి

స్థిరమైన విలువిద్య టెక్నిక్ కోసం శీతల్ కేవలం తన కాళ్లను మాత్రమే ఉపయోగించకుండా మరో మార్గాన్ని కనుగొనడం కోచ్‌లకు ప్రధాన సవాలు. 'శీతల్‌కు బలమైన కాళ్లు ఉన్నాయి. కానీ షూట్ చేయడానికి ఆమె తన వీపును ఎలా ఉపయోగించవచ్చో మేం కనిపెట్టాలి' అని అన్నారు. ఆమె కాళ్లలో బలాన్ని బ్యాలెన్స్ చేసి, దాన్ని టెక్నికల్‌గా ఉపయోగించడానికి ప్లాన్ చేసినట్లు అభిలాష వివరించారు. ఇద్దరు కోచ్‌లతో కలిసి శీతల్ రోజువారి శిక్షణ మొదలుపెట్టారు. శీతల్ విల్లుకు బదులుగా రబ్బరు బ్యాండ్ ఉపయోగించి కేవలం 5 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను గురిపెట్టడంతో శిక్షణ ప్రారంభించారు. నాలుగు నెలల్లోనే శీతల్ నిజమైన విల్లును ఉపయోగించడం ప్రారంభించింది. 50 మీటర్ల దూరం (కాంపౌండ్ ఓపెన్ కేటగిరీ పోటీ ప్రమాణం)లో లక్ష్యాలపై బాణం ఎక్కుపెట్టింది. శిక్షణ ప్రారంభించిన 11 నెలలలోపే 2022 ఆసియా పారా గేమ్స్‌లో మహిళల సమ్మేళనం విల్లులో పాల్గొంది. భారతదేశానికి రెండు బంగారు పతకాలను తెచ్చింది.

రెండేళ్ల నుంచి ఇంటికెళ్లలేదు

శీతల్ 2023లో జరిగిన ఆసియా పారా గేమ్స్‌లో మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్‌లో స్వర్ణం గెలిచింది. ఆమె ఫైనల్‌లో ఆరు సార్లు 10 చొప్పున పాయింట్లు సాధించింది. ఆ పోటీలలో ఒక్క షాట్‌లో ఆర్చర్ సాధించే గరిష్ట పాయింట్ల సంఖ్య 10. 'నేను తొమ్మిదికి షూట్ చేస్తే, తదుపరి షాట్‌లో దాన్ని పదికి ఎలా మార్చగలనని ఆలోచిస్తుంటాను' అని శీతల్ చెప్పింది. ఆమె కష్టపడి ఇంత దూరం రావడమే కాదు. ఈ దారిలో శీతల్ చాలా త్యాగాలు చేసింది. శిక్షణ కోసం రెండేండ్ల కిందట కత్రాకు వచ్చానని, అప్పటి నుంచి ఒక్కసారి కూడా ఇంటికి వెళ్లలేదని ఆమె పంచుకుంది. పారాలింపిక్స్ పతకంతో తీసుకొనే తిరిగి వెళ్లాలని ఆమె నిర్ణయించుకుంది.

అత్యుత్తమ ప్రదర్శన

2024 సమ్మర్ పారాలింపిక్స్‌లో మహిళల పారా ఆర్చరీలో పోటీ పడిన అతిపిన్న వయస్కురాలు శీతల్. ఆమె ఎలిమినేట్ అయినప్పుడు ప్రేక్షకులు నిరాశ చెందారు. ఆ సమయంలో ఆమెకు 3,12,000 మంది ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్లు ఉన్నారు. కానీ 2024 సమ్మర్ పారాలింపిక్స్‌లో రాకేష్ కుమార్‌తో కలిసి ఓపెన్ మిక్స్‌డ్ టీం కాంపౌండ్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా ఆమె ప్రేక్షకుల హృదయం గెలుచుకుంది. 'నేను ఎవరికీ పరిమితులు ఉండవనుకుంటాను. నీకు కావాల్సింది కోరుకోవడం అంటే దాని కోసం కష్టపడటమే. నేను చేయగలిగినప్పుడు ఎవరైనా చేయగలరు' అని ఆమె అంటుంది. 2023లో ఆమె ఆసియా పారాలింపిక్ కమిటీ నుండి ఉత్తమ యూత్ అథ్లెట్ అవార్డు, భారత ప్రభుత్వం నుండి అర్జున అవార్డును అందుకుంది. ■

నిమ్మరసం తాగితే..

నిమ్మరసం ఆరోగ్యానికి అన్ని విధాలా మేలు చేస్తుంది. బరువు తగ్గడం మొదలు రోగనిరోధక శక్తి పెంపు వరకు ఎన్నో సమస్యలకు ఉపయోగపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం తాగితే బరువు తగ్గుతారు. అయితే నిమ్మరసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పడంలో ఎంత నిజం ఉందో... కొందరిలో ఇది అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగడం వల్ల కలిగే నష్టాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

- అసిడిటీ సమస్యతో బాధపడుతున్న వారు నిమ్మ రసాన్ని తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్య మరింత వేధిస్తుందని అంటున్నారు.



- దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఉదయం నిమ్మరసాన్ని తీసుకోకూడదు. దంతాల సున్నితత్వం ఉన్న వ్యక్తులు, నిమ్మరసాన్ని తీసుకోకూడదు. పళ్లపై ఉండే ఎనామిల్ దెబ్బతింటుంది. దీనివల్ల దంతాలు బలహీనంగా మారే అవకాశం ఉంటుంది.
- నిమ్మకాయల్లో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు.
- కిడ్నీ సమస్యలున్న వారు కూడా ఖాళీ కడుపుతో నిమ్మరసం తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది కిడ్నీలపై ఒత్తిడి పెంచుతుంది. దీర్ఘకాలికంగా మూత్ర పిండాల సమస్యలతో బాధపడేవారికి నిమ్మరసంతో సైడ్ఎఫెక్ట్స్ ఉంటాయి.
- నోటి అల్సర్లతో బాధపడేవారికి కూడా నిమ్మరసం ప్రతికూల ప్రభావం చూపుతుంది. మౌత్ అల్సర్‌తో బాధపడేరు వారు నిమ్మరసం తీసుకోకూడదు. జిడ్డు చర్మానికి నిమ్మరసం మేలు చేస్తుంది.
- జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిమ్మరసంకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసంలోని యాసిడ్ కంటెంట్ కారణంగా కడుపులో మంటగా ఉంటుంది. ■

దిగ్గజ కంపెనీల నుంచి సెబీ చీఫ్‌కు ఆదాయం

(మొదటిపేజి తరువాయి)

మంగళవారం కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. మాధబి అగోరా ప్రయివేట్ లిమిటెడ్‌కు అక్రమ ఆదాయాలు సమకూరాయని సంచలన ఆరోపణలు చేసింది. సెబీ ఛైర్‌పర్సన్‌గా ఉంటూనే ఆమె ఉద్దేశపూర్వకంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని తెలిపింది. మాధబి 2017లో సెబీలో చేరగా.. 2022లో ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 2019 నుంచి ఈ కంపెనీని తన భర్తే నిర్వహిస్తున్నారని మాధబి పేర్కొన్నప్పటికీ.. ఇప్పటికీ అందులో ఆమెకు వాటాలున్నాయని రిపోర్టులు వస్తున్నాయి.

"సెబీలో చేరిన తర్వాత తన సొంత అడ్వైజరీ కంపెనీ అగోరా కార్యకలాపాలు నిలిచిపోయినట్టు మాధబి తెలిపారు. కానీ ఆ సంస్థ సేవలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. 2016-2024 మధ్య రూ.2.95కోట్ల మేర ఆదాయం పొందింది. ఈ కంపెనీకి మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, పిడిలైట్, ఐసీఐసీఐ బ్యాంక్, విసు లీజింగ్ అండ్ ఫైనాన్స్, సెంబ్‌కార్ప్ వంటివి క్లయింట్‌లుగా ఉన్నాయి. ఒక్క మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ నుంచే ఆ కంపెనీకి రూ.2.59 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది కచ్చితంగా సెబీ నిబంధనలను ఉల్లంఘించడమే. మహీంద్రా కంపెనీ నుంచి మాధబి భర్త దావల్ రూ.4.78కోట్ల మేర ఆదాయం పొందారు. మాధబి సెబీ బోర్డులో పూర్తిస్థాయి సభ్యురాలుగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఈ ఆదాయాన్ని అందుకున్నారు" అని కాంగ్రెస్ ఆరోపించింది. మాధబికి ముంబయిలో ఉన్న తన ప్రాపర్టీని సెబీ దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చి.. లక్షల ఆదాయం పొందుతున్నారని ఇటీవల కాంగ్రెస్ వెల్లడించిన విషయం తెలిసిందే.

భూముల ధరల పెంపునకు బ్రేక్

(మొదటిపేజి తరువాయి)

వివిధ దశల్లో కసరత్తు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ పెంపుపై సర్కార్ సూచనలకు అనుగుణంగా మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీలు సగటున 50 నుంచి 60 శాతం పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. రాష్ట్రంలోని 143 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో రూపొందించిన ప్రతిపాదనలను ఆమోదించి షెడ్యూల్ ప్రకారం కాకుండా ఆగస్టులో వాటిని కంప్యూటర్లకెక్కించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన వెంటనే అమలు చేసేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను రిజిస్ట్రేషన్ల శాఖ పూర్తి చేసింది. పెంపు షెడ్యూల్ కసరత్తు జరుగుతున్న సమయంలోనే రిజిస్ట్రేషన్ల శాఖకు కమిషనర్‌గా బుద్ధ ప్రకాష్ వచ్చారు. హైడ్రా దెబ్బకు రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గడం తదితర కారణాల వల్ల భూముల ధరల పెంపు నిర్ణయం వాయిదా పడింది.

బీఆర్ఎస్ హయాంలో రెండు సార్లు పెంపు

ధరలతోపాటు స్టాంపులు రిజిస్ట్రేషన్ ఫీజును సైతం రెండు సార్లు పెంచారు. 4 శాతం ఉన్న ఫీజు రెండు దఫాల పెరుగుదలతో ఏకంగా 7.5 శాతానికి చేరుకుంది. ఫలితంగా సర్కార్ ఖజానాకు రాబడి పెద్ద ఎత్తున పెరిగింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.12,372.73 కోట్లుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం ఏకంగా రూ.14,228 కోట్లకు పెరిగింది. ఒకే ఏడాదిలో దాదాపు రెండు వేల కోట్ల మేర రాబడి అదనంగా పెరిగింది. వాస్తవానికి ప్రతిఏడాది మార్కెట్ ధరలు సమీక్షించి సవరించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంది. కాని గత సర్కార్ ఎన్నడూ ఆ పని చేయలేదు. ఫలితంగా మార్కెట్లో పెరుగుతున్న ధరలకు సర్కార్ నిర్ణయించిన ధరలకు మధ్య వ్యత్యాసం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ సర్కార్ భూముల ధరల పెంపునకు జూన్ 6న నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది.

సుప్రీంకోర్టులో ఆరుగురు ఏఎస్‌జీల నియామకం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఆరుగురు సీనియర్ న్యాయవాదులను సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)లుగా నియమించింది. క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ (ఏసీసీ) వారి నియామకానికి ఆమోదం తెలిపింది. సర్వోన్నత న్యాయస్థానంలో అదనపు సొలిసిటర్ జనరల్‌లుగా నియమితులైన వారిలో ఎస్ ద్వారకనాథ్, అర్చన పాథక్ దేవె, సత్యదర్శి సంజయ్, బ్రిజేందర్ చాహర్, రాఘవేంద్ర పీ శంకర్, రాజ్‌కుమార్ భాస్కర్ థాకరే ఉన్నారు.

పోరాట గడ్డ పాలకుర్తి

(మొదటిపేజి తరువాయి)

పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా నాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో అమెరికా నుంచి పాలకుర్తికి వచ్చామని తెలిపారు. రాబోయే తరాలకు ఐలమ్మ భూ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ భవన నిర్మాణానికి పాలకుర్తిలో ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. దొరలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉందన్నారు. పాలకుర్తి-చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని 48 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పదేండ్లలో పాలకుర్తి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆరోపించారు. ప్రజా నాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటిక దృశ్యాలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని తలపించాయని తెలిపారు. కళా ప్రదర్శన చూసిన అనంతరం 1950లో ఉన్నామా 2024లో ఉన్నామా అనేలా ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారా యణ, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆమగనల్‌లో ఎంపీడీఓ



కుసుమ మాధురి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కొత్తగూడెం కలెక్టరేట్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, దమ్మపేటలో ఎమ్మెల్యే జారే ఆదినారాణయ ఐలమ్మ చిత్ర పటానికి నివాళి అర్పించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఐలమ్మ చిత్ర పటానికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దున్నేవానికి భూమి అనే నినాదం ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజలు ఉద్యమించారని గుర్తుచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ఏలూరు భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి సంఘం జాతీయ నాయకులు మాచర్ల భారతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిలాబాద్ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం నుంచి రిమ్స్ ఎదుట ఉన్న ఐలమ్మ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాలలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కృష్ణ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. శంకర్‌పల్లి, మాడ్గుల మండలాల్లో వ్యకాస ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు పాల్గొని మాట్లాడారు. మెదక్ బహిరంగసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశయ్య, జిల్లా కార్యదర్శి మల్లేష్ తదితరులు మాట్లాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) సెంట్రల్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోనూ నివాళులర్పించారు.

జేబులు ఖాళీ

(మొదటిపేజి తరువాయి)

హోం ట్యూషన్లు, ఆన్‌లైన్ క్లాసులు...ఇలా ప్రైవేటు కోచింగ్ పలు రూపాలు తీసుకుంటోంది. కోవిడ్ తర్వాత ఆన్‌లైన్ క్లాసుల ప్రాధాన్యత ఒక్కసారిగా పెరిగిపోయింది.

గ్రామీణ కుటుంబాల పైనే భారం అధికం

పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాల పైనే ఎక్కువ ఆర్థిక భారం పడుతోంది. 2011-12లో పట్టణ కుటుంబాలు తమ వార్షిక విద్యా బడ్జెట్‌లో 12.51 శాతం మొత్తాన్ని ప్రైవేటు కోచింగ్‌పై ఖర్చు చేశాయి. 2022-23లో అది 12.02 శాతానికి తగ్గింది. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాల ఖర్చు పెరిగింది. 2011-12లో గ్రామీణ కుటుంబాలు తమ వార్షిక వ్యయంలో సగటున 10.90 శాతం సొమ్మును ప్రైవేటు ట్యూషన్, కోచింగ్‌పై ఖర్చు చేయగా 2022-23 నాటికి అది 15.32 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఖరీదైన ప్రైవేటు ట్యూషన్లకు హాజరు కావడమే దీనికి కారణంగా కన్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అభ్యసించడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు వారు ఖరీదైన ప్రైవేటు ట్యూషన్లను ఆశ్రయిస్తున్నారు. పైగా గ్రామీణ ప్రాంతాలలో కోచింగ్ కేంద్రాలు పెద్దగా అందుబాటులో ఉండవు. దీంతో వారు పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రవేశ పరీక్షలలో పెరుగుతున్నపోటీతత్వం కారణంగా గ్రామీణ విద్యార్థులు తప్పనిసరి పరిస్థితులలో పట్టణ కేంద్రాలకు వెళ్లి కోచింగ్ తీసుకుంటున్నారు. దీంతో కుటుంబాల పై అదనపు భారం పడుతోంది.

పెరుగుతున్న కోచింగ్ ఖర్చులు

సగటున సంవత్సరానికి రూ. 7,240.20 ఖర్చు చేసింది. అదే 2022-23 వచ్చే సరికి ఒక్కో కుటుంబం ఏడాదికి సగటున రూ.17,147.10 ఖర్చు పెట్టింది. ఆ సంవత్సరం లో గ్రామీణ, పట్టణ ప్రాంత కుటుంబాలు తమ వార్షిక విద్యా బడ్జెట్‌లో కోచింగ్, ట్యూషన్‌పై 13.53 శాతం సొమ్ము ఖర్చు చేశాయి. 2011-12తో పోలిస్తే ఇది 1.67 శాతం పాయింట్లు అధికం. కోచింగ్ తరగతులపై కుటుంబాలు పెడుతున్న ఖర్చు ఎలా పెరుగుతోందో ఈ గణాంకాలు చాటిచెబుతున్నాయి.

ఏం జరుగుతోంది?

చండీఘర్, మహారాష్ట్ర, గోవా,పుదుచ్చేరి, అస్సాం, ఢిల్లీ రాష్ట్రాలలో కోచింగ్‌పై ఖర్చు పెరుగుతోంది. జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, జార్ఖండ్, ఒడిషా, బీహార్, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. పశ్చిమ బెంగాల్, త్రిపురలో ఈ వ్యయం మొత్తం విద్యా బడ్జెట్‌లో సగం దాటేయడం గమనార్హం. ఒడిషా, బీహార్‌లో సైతం ఇది 40 శాతంగా ఉంటోంది. ఈ ధోరణి దేశంలో విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తెస్తోంది. క్రమేపీ 'షాడో' విద్యా వ్యవస్థ ఆవిర్భావానికి దారితీస్తోంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జేబులు ఖాళీ చేస్తోంది. అంతిమంగా ఇది విష సంస్కృతికి కారణమవుతోంది.

అప్పుల్ని పునర్ వ్యవస్థీకరించండి

(మొదటిపేజి తరువాయి)

తమ ప్రభుత్వం ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. తెలంగాణకు తగినంత సహాయమందించండి, దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నెరవేరుస్తామని ఆయన భరోసానిచ్చారు. ఫిస్కల్ ఫెడరలిజం బలోపేతానికి వీలుగా ఆర్థిక సంఘం, తెలంగాణకు తగిన మద్దతునివ్వాలని కోరారు. రాష్ట్రం, తమ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఆ సంఘం సిఫారసులు ఉపయోగపడతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

భయం గుప్పెట్లో భద్రాచలం

(మొదటిపేజి తరువాయి)

ఇంద్రకీలాద్రి అవుతుందేమోనన్న ఆందోళనలో ఏజెన్సీ వాసులు ఉన్నారు. పది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏజెన్సీ వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఈ నీరంతా గోదావరిలో కలుస్తుండ టంతో మంగళవారం ఉదయం నుంచి భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరుగుతోంది. ఎగువ ప్రాజెక్ట్ అయిన శ్రీరామ్ సాగర్, కడెం, ఇంద్రావతి నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా దండకారణ్యంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టులు సైతం తమ ఉగ్ర ప్రతాపాన్ని చూపించడంతో భద్రాచలం వద్ద 47 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. మంగళవారం సాయంత్రానికి రెండవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. రాత్రికి 50 అడుగుల మేర చేరి తుది హెచ్చరికకు చేరువైలా ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. క్షణక్షణం గోదావరి పెరుగుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనలో ఉన్నారు.

నీట మునిగిన స్నానాల ఘాట్

గోదావరి ప్రభావంతో స్నానాల ఘాటుతో పాటు నిమజ్జన ఘాటు సైతం నీటిలో మునిగిపోయాయి. రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులను గోదారి పరిసర ప్రాంతాల వద్దకు రానివ్వకుండా నిషేధాజ్ఞలు అధికారులు జారీచేశారు. పోలీసులు పహరా కాస్తున్నారు. గోదారమ్మ శాంతించకపోతే గణేష్ నిమజ్జనంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. గోదావరి వంతెన పై గాని కరకట్ట పరిసర ప్రాంతాల్లో గాని ఎటువంటి ఫొటోషూట్లు, సెల్ఫీ వీడియోలు తీయరాదని నిబంధన అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

మూడు రాష్ట్రాలకు నిలిచిపోయిన రాకపోకలు

గోదావరి వరద ప్రవాహంతో భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే జాతీయ రహదారిలో రాకపోకలు నిలిచాయి. భద్రాచలం నుంచి ఏపీలోని కూనవరం, వీఆర్ పురం, చింతూరుకు వెళ్లే రహదారి మురుమూరు, నందిగామ, గన్నవరం తదితర ప్రాంతాల్లో గోదారి నీరు రోడ్డుపై వచ్చి చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రభావంతో భద్రాచలం నుంచి చర్లకు వెళ్లే రహదారి, తూరుబాక, కన్నాయిగూడెం వద్ద రాకపోకలను అధికారులు నిలిపివేస్తున్నారు. చింతూరు నుండి చట్టి, ఒడిశా, చత్తీస్‌గఢ్‌కు వెళ్లే జాతీయ రహదారి సైతం రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భద్రాచలం, బూర్గంపాడు మీదుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు వెళ్లే రహదారిని గోదావరి నీరు చుట్టుముట్టింది.

ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనాలపై ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

గతంలో ఆదేశాలు జారీ చేసింది. ట్యాంక్ బండ్‌లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయకుండా చూడాలని జీహెచ్ఎంసీ, నగర పోలీస్ కమిషనర్, హెచ్ఎండీఏను ఆదేశించింది. అయినప్పటికీ ప్రతి ఏటా వేలాది విగ్రహాల నిమజ్జనం ట్యాంక్ బండ్‌లో జరుగుతూనే ఉంది.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు : సీపీఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బుధవారం నుంచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశ వివరాలను మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 17 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, పోరాట కేంద్రాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో గురువారం ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పైన ఉన్న మఖ్దూం మొహినుద్దీన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, రావి నారాయణ రెడ్డి అమరవీరుల ట్రస్టు భవన్‌లో సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 17న హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం ఉన్నందున తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ 21న రవీంద్ర భారతిలో నిర్వహిస్తామని వివరించారు.

పాలకుర్తిలో శౌర్యయాత్ర

కామ్రేడ్ చిట్యాల ఐలమ్మకు ఘన నివాళులు

పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు, సీపీఐ(ఎం) నేతలు, శ్రేణులు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఐలమ్మ సెంటర్‌లో ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటిక ప్రజలను ఆకట్టుకుంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో అశువులు బాసిన అమరుల యాదిలో ప్రజానాట్యమండలి శౌర్య యాత్ర కార్యక్రమంలో భాగంగా పాలకుర్తిలో ఈ ప్రదర్శనను నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల ఆగడాలు, ప్రజల తిరుగుబాటు దృశ్యాలను వీర తెలంగాణ వీధి నాటికలో కండ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. ఈ నాటిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. భావోద్వేగానికి గురిచేసింది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో కళా ప్రదర్శనలను తిలకించారు. కళా ప్రదర్శనను వీక్షించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి కళాకారుల కళా ప్రదర్శన ద్వారా దొరల పెత్తనాన్ని, పేద ప్రజల తిరుగుబాటును వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రదర్శనను కనురెప్ప మూయకుండా వీక్షించామని, ఈ ప్రదర్శనతో ప్రజలు చైతన్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, నాయకులు సింగారపు రమేష్, ఇతర నేతలు, శ్రేణులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





నవచిత్రం

ఈటీవి విన్‌లో కమిటీ కుర్రోళ్ళు



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు.
ఆగస్ట్ 9న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం ఈనెల 12నుంచి ఈటీవి విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్ ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది.
నిహారిక కొణిదెల మాట్లాడుతూ,'మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు మరోసారి థ్యాంక్స్. నా ఇండస్ట్రీ జర్నీ ఈటీవీ ఢీ జూనియర్స్ షోతో స్టార్ట్ చేశాను. ఈ సినిమా ఈటీవీలో రావడం మేము తీసుకున్న బెస్ట్ డెసిషన్. ఈనెల 12న ఈటీవి విన్‌లో మా సినిమా రిలీజ్ అవుతుంది. థియేటర్‌లో ఎలా అయితే పండగ, జాతరలా ఎంజాయ్ చేశారో, ఈటీవీ విన్‌లో కూడా చూసి అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

దేవర రిలీజ్‌కి రెడీ



ఎన్టీఆర్

ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'దేవర'. కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలక పాత్రని పోషిస్తున్నారు.
ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్ లాంచ్‌ను మంగళవారం మేకర్స్ ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహ పలువురు ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు.
2 నిమిషాల 35 సెకన్లతో ఉన్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీ కోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేకమైన ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. భైరాగా సైఫ్ అలీఖాన్, దేవరగా ఎన్టీఆర్, తంగం అనే పల్లెటూరి అమ్మాయిగా జాన్వీకపూర్‌తోపాటు ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, అజయ్, గెటప్ శీను తదితరుల పాత్రల తీరు తెన్నులకు ఈ ట్రైలర్ అద్దం పట్టింది. ముఖ్యంగా భయానికి అర్థం చెప్పే పాత్రలో, భయపడుతూ ఉండే మరో పాత్రలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం హైలెట్‌గా నిలిచింది. ఈనెల 27న ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరల్డ్‌వైడ్‌గా విడుదల చేయనున్నారు.

కీలక పాత్రలో..



కేథరిన్

పలు సూపర్ హిట్ చిత్రాలను అందించిన డైరెక్టర్ వీఎస్ ఆదిత్య కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు అండ్ ఐ సమర్పణ లో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ కేథరిన్ ట్రెస్సా కీలక పాత్రలో నటిస్తున్నారు. మంగళవారం కేథరిన్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విషెస్ చెబుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.
ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్‌తో ఈ సినిమాను దర్శకుడు వీఎస్ ఆదిత్య రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో దేశ, విదేశాలకు చెందిన ఎంతో మంది కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. అమెరికన్స్, స్పానిష్ పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, తమిళ్, కన్నడ, తెలుగు ఆర్టిస్టులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించనున్నారు. ఈ సినిమాను యూఎస్‌లోని డల్లాస్‌లో చిత్రీకరిస్తారు. త్వరలో ఈ థ్రిల్లర్ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాత - డాక్టర్ మీనాక్షి అనిపిండి, రచన - పద్మావతి మల్లాది, స్క్రీన్ ప్లే, దర్శకత్వం - వీఎస్ ఆదిత్య.

ఆ సన్నివేశాలు అద్భుతం..



రెజీనా

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన చిత్రం 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మించారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో ఈనెల 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా మీడియాతో ముచ్చటించారు.
'డైరెక్టర్ అర్జున్ సాయి ఈ కథ నెరేట్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్‌గా అనిపించింది. ఈ కథలో సోల్ ఉంది. నాటక రంగం గురించి ఆయన చాలా రీసెర్చ్ చేసి ఈ కథ రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న రూటెడ్ స్టోరీ ఇది. ఇందులో నేను కార్పొరేట్ ఎంప్లాయ్‌గా కనిపిస్తాను. తనకి లవ్ మీద పెద్ద ఇంప్రెషన్ ఉండదు. చాలా ఇండిపెండెంట్. కథలో చాలా కీలకంగా ఉంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. ఈ సినిమాలో రంగస్థలం నటులు గురించి చాలా అద్భుతమైన సన్నివేశాలు ఉన్నాయి. అవన్నీ ప్రేక్షకుల మనసుల్ని హత్తుకునేలా ఉంటాయి. అంతేకాదు ఓ మంచి సినిమా చూశామనే ఫీలింగ్ కూడా కలుగుతుంది'.

ఆటలు

రింకూ సింగ్‌కు పిలుపు

దులీప్ ట్రోఫీ జట్లలో మార్పులు



ముంబయి : దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్ ముంగిట భారత-ఏ, బి, సి,డి జట్లలో సెలక్షన్ కమిటీ పలు మార్పులు చేసింది. ఈ నెల 19 నుంచి చెన్నై చెపాక్ వేదికగా భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు పోరు ఆరంభం కానుంది. తొలి టెస్టు కోసం టీమ్ ఇండియా క్రికెటర్లు సెప్టెంబర్ 12న చెన్నైలో శిక్షణ శిబిరం కోసం అక్కడికి చేరుకోనున్నారు. దీంతో దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్‌కు కొందరు క్రికెటర్లు అందుబాటులో ఉండటం లేదు. భారత జట్టుకు ఎంపికైన క్రికెటర్ల స్థానంలో ఇతర క్రికెటర్లకు అవకాశాలు కల్పించారు. ఈ మేరకు దులీప్ ట్రోఫీ జట్లలో మార్పులను బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఉత్తర ప్రదేశ్ ఆటగాడు రింకూ సింగ్ దులీప్ ట్రోఫీలో ఆడనున్నాడు. ఇండియా-బి తరఫున రింకూ సింగ్ బరిలోకి దిగనున్నాడు. భారత టెస్టు జట్టుకు ఎంపికైన క్రికెటర్లలో యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మినహా అందరూ చెన్నైలో శిక్షణ శిబిరానికి హాజరు కానున్నారు. శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్‌లు ఇండియా-ఏ జట్టు నుంచి టెస్టు జట్టుకు ఎంపిక కాగా.. వీరి స్థానంలో ప్రథమ్ సింగ్, అక్షయ్ వాడ్కర్, షేక్ రషీద్, షామ్స్ ములాని, అకిబ్ ఖాన్‌లు ఎంపికయ్యారు. ఇండియా-ఏ సారథ్య పగ్గాలు మయాంక్ అగర్వాల్ తీసుకోనున్నాడు. పేసర్ కావేరప్ప ఇండియా-ఏ జట్టు నుంచి ఇండియా-డి జట్టుకు మారనున్నాడు.
యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, యశ్ దయాల్‌ల స్థానంలో ఇండియా-బి జట్టుకు సూయాశ్ ప్రభుదేశాయ్, హిమాన్షు మంత్రి, రింకూ సింగ్‌లు ఎంపికయ్యారు. యశస్వి, పంత్, యశ్ టెస్టు జట్టుకు ఎంపికైన సంగతి తెలిసిందే. తొలి టెస్టుకు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్ మాత్రం ఇండియా-బి తరఫున దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్ ఆడనున్నాడు. ఇండియా-సిలో ఎటువంటి మార్పులు లేవు. కానీ ఇండియా-డి ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, తుషార్ దేశ్‌పాండే సేవలు కోల్పోయింది. అక్షర్ టెస్టు జట్టుకు ఎంపిక కాగా.. తుషార్ గాయపడ్డాడు. కావేరప్ప, నిశాంత్ సింధులు ఇండియా-డి జట్టుకు ఆడనున్నారు. సెప్టెంబర్ 12 నుంచి అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డీటీ) క్రికెట్ గ్రౌండ్‌లో దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచులు జరుగనున్నాయి. సెప్టెంబర్ 15న ఈ మ్యాచులు ముగియనుండగా.. తొలి టెస్టుకు మూడు రోజుల ముంగిట భారత జట్టుతో సర్ఫరాజ్ ఖాన్ చేరనున్నాడు.

చినుకు లేదు.. ఆట లేదు!

కివీస్, అఫ్గాన్ ఏకైక టెస్టు దుస్థితి



గ్రేటర్ నోయిడా : న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్ ఏకైక టెస్టు మ్యాచ్. ప్రత్యేక పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌ను గ్రేటర్ నోయిడాలోని క్రికెట్ స్టేడియంలో షెడ్యూల్ చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఏకైక టెస్టు మ్యాచ్ ఆరంభం కావాలి. కానీ రెండు రోజులు గడిచినా.. టెస్టు మ్యాచ్‌లో ఇప్పటి వరకు టాస్ కూడా పడలేదు. రెండు రోజులుగా ఇక్కడ నోయిడాలో వర్షం సైతం లేదు. కానీ దారుణంగా తడిసిన అవుట్‌ఫీల్డ్ కారణంగా 180 ఓవర్ల ఆట వృథా అయ్యింది. వర్షం లేకపోయినా.. మ్యాచ్ ఆరంభం కాకపోవటంతో ఇరు జట్ల క్రికెటర్లతో పాటు ఇరు దేశాల అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ నోయిడాను టెస్టు మ్యాచ్ వేదికగా ఎంపిక చేయటం పట్ల సైతం అఫ్గనిస్థాన్ అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. రెండో రోజు ఉదయం 9 గంటలకు టాస్ ఉంటుందని అధికారిక ప్రకటన వెలువడినా కొద్దిసేపటికే వాయిదా వేశారు. మధ్యాహ్నం 2.55 గంటలకు రెండో రోజు ఆట రద్దు అయినట్టుగా అంపైర్లు ప్రకటించారు. న్యూజిలాండ్ క్రికెటర్లు మధ్యాహ్నం 12.25 గంటలకు మైదానానికి చేరుకోగా.. అఫ్గనిస్థాన్ క్రికెటర్లు గ్రౌండ్‌కు రాలేదు. మూడో రోజు ఓ అర గంట ముందు టాస్ షెడ్యూల్ చేశారు.

ఈ నెల 14, 15న ఇండియన్ రేసింగ్ లీగ్

మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో పోటీలు

న్యూఢిల్లీ : నైట్‌రేసుతో రేసింగ్ ప్రియులను అలరించిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్).. మూడో రౌండ్ పోటీల కోసం మరోసారి చెన్నైని షేక్ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్), ఫార్ములా 4 ఇండియన్ చాంపియన్‌షిప్‌లో భాగంగా మూడో రౌండ్ పోటీలు ఈ నెల 14, 15న మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరుగనున్నాయి. ఈ మేరకు ఐఆర్ఎల్ నిర్వాహకులు మంగళవారం వెల్లడించారు. పదునైన మలుపులతో కూడిన 3.7 కిలోమీటర్ల అంతర్జాతీయ రేస్ ట్రాక్‌లో ఈ పోటీలు జరుగనున్నాయి. ఆగస్టు 24, 25న ఇక్కడ తొలి రెండు రౌండ్ల పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఐఆర్ఎల్, ఫార్ములా 4 ఇండియన్ చాంపియన్‌షిప్ బరిలో తెలంగాణ నుంచి హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ డ్రైవర్లు పోటీపడుతున్నారు.

వ్రితి అగర్వాల్‌కు సిల్వర్

77వ జాతీయ స్విమ్మింగ్ పోటీలు



మంగళూర్ : భారత స్టార్ స్విమ్మర్, తెలంగాణ ముద్దుబిడ్డ వ్రితి అగర్వాల్ జాతీయ స్థాయిలో పతకాల వేట కొనసాగిస్తుంది. కర్ణాటకలోని మంగళూర్‌లో జరుగుతున్న 77వ జాతీయ సీనియర్ అక్వాటిక్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో వ్రితి అగర్వాల్ రజత పతకం సాధించింది. మహిళల 400 మీటర్ల ఫ్రీ స్టయిల్ విభాగం ఈతలో అగర్వాల్ సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. కర్ణాటక స్విమ్మర్ హర్షిత రామచంద్ర (4.24.70) బంగారు పతకం సాధించగా.. వ్రితి అగర్వాల్ (4.25.09) రెండో స్థానంలో నిలిచి వెండి పతకం సొంతం చేసుకుంది. ఢిల్లీ అమ్మాయి భవ్య (4.30.94) మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం తగదు

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యూట్యూబ్ ఛానెళ్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి టి హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వాటినే నమ్ముకుని అధికారంలోకొచ్చి ఇప్పుడు విమర్శలు చేయటమేంటని ప్రశ్నించారు.ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉందని తెలిపారు. 'నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాన్ని యూట్యూబ్ చానెల్లు ఎండగడుతున్నాయని అక్కసు వెళ్లగక్కుతున్నావా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ చానెళ్లు ఒక్కటవుతాయని ఆయన హెచ్చరించారు.

మంత్రి దామోదర రాజనర్సింహతో మహేష్ కుమార్ గౌడ్ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీపీసీసీ నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయన మంత్రితో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

వీవీపీ ఆస్పత్రుల సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

- మాజీమంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ సిబ్బందికి వెంటనే వేతనాలు చెల్లించాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీవీవీపీ ఆస్పత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆస్పత్రి సిబ్బందికి శాపంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలనీ, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రమాదాలకు దారితీసేలా రైలు పట్టాలపై సిలిండర్లు..ఇనుప రాడ్లు

- కుట్ర పూరిత చర్యలు పెరిగాయంటూ రైల్వే శాఖ నివేదిక



న్యూఢిల్లీ : ప్రమాదాలకు దారితీసేలా రైలు పట్టాలపై సిలిండర్లు, ఇనుప రాడ్లు అడ్డుగా పెట్టి దురాగతాలకు పాల్పడిన ఘటనలు ఇటీవల కాలంలో పెరిగాయని భారత రైల్వే ఒక నివేదిక విడుదల చేసింది. ఈ ఏడాది ఆగస్టు ప్రారంభం నుంచి ఈ తరహాలో 18 ఘటనలు వెలుగుచూసినట్లు పేర్కొంది. కొందరు దుండగులు పట్టాలపై ఎల్పీజి సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి, రైలుకు ప్రమాదం తలపెట్టేలా దుశ్చర్యలకు పాల్పడినట్లు తెలిపింది. గతేడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే నివేదిక వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబరులో ఇప్పటివరకు మూడుసార్లు ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్, తర్వాత పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి.వీటివల్ల ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో 20 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆదివారం మరోసారి కాన్పూర్, రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోనూ ఈ ఘటనలు వెలుగుచూశాయి. ప్రయాగ్‌రాజ్ నుంచి భివానీకి వెళ్తున్న కాళింది ఎక్స్‌ప్రెస్ కాన్పూర్ సమీపంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. ట్రాక్‌పై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకో పైలట్.. వెంటనే అత్యవసర బ్రేకులు వేశారు. అయినప్పటికీ రైలు ఆ సిలిండర్‌ను ఢీకొనడంతో అది పట్టాలకు కొంత దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. లోకో పైలట్, రైల్వే గార్డు దీనిపై పోలీసులకు సమాచారమిచ్చారు. పట్టాల సమీపంలో ధ్వంసమైన సిలిండర్‌తో పాటు ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టె, నాలుగు గ్రాముల పేలుడు పదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అజ్మీర్ సమీపంలోని పట్టాలపై సిమెంట్ బ్లాక్స్‌ను అధికారులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది.

లంచం అడిగితే సస్పెండే...

- టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ హెచ్చరిక
- శివ్వంపేట ఏఈ దుర్గాప్రసాద్‌పై వేటు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డిస్కం పరిధిలో పనిచేస్తున్న ఏ ఒక్క అధికారి, సిబ్బంది ప్రజల నుంచి లంచం డిమాండ్ చేస్తే, క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తామని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ హెచ్చరించారు. అవినీతికి వ్యతిరేకంగా సీఎమ్‌డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్‌కు ఫిర్యాదులు రావడం ప్రారంభమైందనీ, విచారణ జరిపి దోషులని తేలితే చర్యలు తప్పవని చెప్పారు. నాలుగు రోజులుగా ఫిర్యాదులు స్వీకరిస్తూ, వాటిపై క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నామని తెలిపారు. దానిలో భాగంగానే మెదక్ సర్కిల్ శివ్వంపేట్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బీ దుర్గాప్రసాద్‌ను సస్పెండ్ చేశారు. ఆ మేరకు రూరల్ జోన్ చీఫ్ ఇంజినీర్ పీ భిక్షపతి మంగళవారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసారు. ఒక పనికి సంబంధించి ఎస్టిమేట్ తయారు చేసి, వర్క్ ఆర్డర్ రిలీజ్ చేయడానికి ఏఈ దుర్గాప్రసాద్ లంచం డిమాండ్ చేస్తున్నారని సీఎండీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు వచ్చింది. దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరపగా, ఆరోపణలు వాస్తవమేనని రుజువయ్యింది, దీనితో దుర్గాప్రసాద్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. సంస్థలో అవినీతిని సహించేదిలేదనీ, ఎవరైనా ఏదైనా పనికి లంచం అడిగితే 040-23454884 లేదా సెల్ నెంబర్ 7680901912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

శ్వేతలక్ష్మారెడ్డి మృతికి కేసీఆర్, కేటీఆర్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి మృతికి బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

20 ఏండ్లైనా అమలుకు నోచుకోని జీవో

- వైఎస్ హయాంలో విడుదలైన ఉత్తర్వులు
- నర్సింగ్ ప్రవేశాల్లో పురుష అభ్యర్థులకు అనుమతి
- హాస్టళ్లు లేవనే సాకుతో దాటవేస్తున్న వైనం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సర్కారు జీవో ఇచ్చింది. కానీ ఆ జీవోను నాటి ప్రభుత్వం అమలు చేయలేదు. 2005లో వచ్చిన ఆ జీవో 2014 వరకు అమలుకు నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దాన్ని పట్టించుకోలేదు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఆ జీవో అమలు చేస్తారో? లేదో ? అనే దానిపై స్పష్టత కొరవడింది. దీంతో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో ప్రవేశాలు ఆశిస్తున్న పురుష అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రయివేటు నర్సింగ్ కాలేజీలు అనుమతిస్తున్నా వాటిలో చదివేందుకు లక్షలాది రూపాయలను ఖర్చు చేసే స్తోమత లేని పేద కుటుంబాలకు చెందిన అబ్బాయిలు ప్రభుత్వం జీవో అమలు చేయాలని కోరుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2005 మార్చి 18న జీఎన్ఎం, బీ.యస్సీ (నర్సింగ్) ప్రవేశాల్లో నర్సింగ్ విద్యలోకి మహిళా అభ్యర్థులతో పాటు పురుష అభ్యర్థులను అనుమతిస్తూ జీవో జారీ చేసింది. గత 20 ఏండ్లుగా ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారుతున్నా ఆ జీవో పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.

రాష్ట్రంలో 21 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో దాదాపుగా 1,360 సీట్ల వరకున్నాయి. ప్రయివేటులో 80కి పైగా కాలేజీలు ఆరు వేలకుపైగా సీట్లున్నాయి. నర్సింగ్ విద్యలోకి ఎక్కువగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రవేశాల కోసం ఆసక్తి కనబరుస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో నర్సింగ్ పూర్తి చేసిన వారికున్న అవకాశాలే ఈ కోర్సు పట్ల ఆసక్తి పెరగడానికి కారణం. మహిళా అభ్యర్థులతో పాటు పురుష అభ్యర్థులు కూడా నర్సింగ్ కోర్సుల్లో చేరేందుకు ప్రతి ఏటా పెరుగుతున్నారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జీఎన్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు, స్కూళ్లు అనుమతిస్తున్నా, బీ.యస్సీ (నర్సింగ్) ప్రవేశాలకు అనుమతించడం లేదు. దీంతో గత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఉన్నా లేకున్నా ఒక్కటే అనే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు ప్రవేశాలకు నిరాకరిస్తుండటంతో ప్రయివేటులో చదివేందుకు లక్షలాది రూపాయల ఖర్చును భరించలేక పేద విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ఎందుకు అమలు చేయరు?

ప్రతి ఏటా నర్సింగ్ అడ్మిషన్లకు ముందు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆయా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు లేఖ రాయడం ఆనవాయితీగా మారింది. ఒక జీవో అమలు చేయాల్సిన విశ్వవిద్యాలయం అందుకు భిన్నంగా ఆ జీవోను అమలు చేస్తారా? పురుష అభ్యర్థులను చేర్చుకునేందుకు మీరు ఆసక్తిగా ఉన్నారా? అంటూ నర్సింగ్ కాలేజీల ప్రిన్సిపాళ్లను అడగటం పట్ల విమర్శలు వస్తున్నాయి.

ప్రతి ఏటా దానికి తమ వద్ద పురుషుల కోసం హాస్టళ్లు లేవు. అందుకే వారికి ప్రవేశాలు కల్పించవద్దని ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు యూనివర్సిటీకి బదులిస్తున్నారు. గత సంవత్సరం వరకు ఇదే తంతు కొనసాగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోను ఈసారైనా కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని పలువురు ఆశావహ అభ్యర్థులు కోరుతున్నారు. హాస్టళ్లు బిల్డింగ్‌లు లేకపోతే కనీసం డే స్కాలర్లుగా చేర్చుకునేలా ఉత్తర్వులివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన పురుష అభ్యర్థుల కోసం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవోను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

వరుస రైలు ప్రమాదాలు

- నెల రోజుల్లో 18 ఘటనలు
- ఆగస్టు నెలలోనే 15
- ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికం



న్యూఢిల్లీ : దేశంలో వరుస రైలు ప్రమాద ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా నిత్యం ఏదో ఒక రాష్ట్రంలో ప్రమాదాలకు కుట్ర జరుగుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించారు. ఈ ఘటన మరవక ముందే ఇవాళ మరో ఘటన చోటు చేసుకుంది.

అయితే రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్టు తెలిసింది. ఫూలేరా-అహ్మదాబాద్ రూట్‌లో రైల్వే ట్రాక్‌పై సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను ఉంచారు. రైలు దాన్ని ఢీ కొట్టి ముందుకు దూసుకెళ్లింది. అయితే అదష్టవశాత్తూ ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఈ క్రమంలో వరుస రైలు ప్రమాదాలపై భారతీయ రైల్వే తాజాగా స్పందించింది. ఆగస్టు నుంచి ఈ నెల 8వ తేదీ వరకూ 18 ఘటనలు చోటు చేసుకున్నట్టు తెలిపింది.

ఈ ఘటనల్లో 15 ప్రమాదాలు ఆగస్టులో జరగ్గా.. మరో మూడు సెప్టెంబర్ నెలలో జరిగినట్టు వివరించింది. రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించినట్టు తెలిపింది. వీటిలో ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూసినట్టు తెలిపింది. ఆ తర్వాత పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్టు వివరించింది. ఇక జూన్ 2023 నుంచి ఇప్పటి వరకూ ఈ తరహా ఘటనలు 24 జరిగినట్టు పేర్కొంది. తెలిపింది.

ఏడు నెలలు..19 ఘటనలు.. నిర్లక్ష్యం వీడని మోడీ సర్కార్

ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకూ ఏడు నెలల కాలంలో దేశంలో ఏకంగా 19 రైలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్క జులై నెలలోనే నాలుగు రైళ్లు పట్టాలు తప్పాయి. ఇలా వరుస ప్రమాదాలు జరుగుతున్నా కేంద్రంలోని మోడీ సర్కారు నిర్లక్ష్యం వీడటం లేదు. రైల్వే నుంచి ఏటా లక్షల కోట్ల ఆదాయం సమకూరుతున్నా ట్రాక్‌ల నిర్వహణకు ఏటికేడు నిధుల తగ్గింపుతో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా తయారైంది.

గాంధీకి పీఏసీ చైర్మెన్ పదవి ఇవ్వడం చట్టవిరుద్ధం




- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మెన్ పదవి ఇవ్వడం చట్టవిరుద్ధమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షానికి పీఏసీ చైర్మెన్ పదవి ఇవ్వడం దేశంలో ఆనవాయితీగా వస్తున్నదన్నారు. దానికి తిలోదకాలివ్వడం పార్లమెంటరీ స్ఫూర్తికి, సాంప్రదాయాలకు విరుద్ధమన్నారు. పీఏసీలో 13 మంది సభ్యులుంటే అందులో తొమ్మిది మంది అసెంబ్లీ నుంచి ఉండాలని రూల్‌బుక్‌లో స్పష్టంగా ఉందని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల చివరి రోజున ఫైనాన్షియల్ కమిటీల ఎన్నిక షెడ్యూల్‌ను స్పీకర్ ప్రకటించారనీ, నామినేషన్లు వేయడం, ఉపసంహరించడానికి రెండు గంటల సమయమే ఇచ్చారని తెలిపారు. ఎన్నిక తర్వాత సభ్యుల పేర్లు ప్రకటించకుండా 38 రోజుల తర్వాత అసెంబ్లీ కమిటీలను ప్రకటించడం దారుణమని విమర్శించారు. నిబంధనల ప్రకారం పీఏసీలో ముగ్గురు బీఆర్ఎస్ సభ్యులకు అవకాశముంటే తాను, హరీశ్‌రావు, గంగుల కమలాకర్ నామినేషన్లు వేశామనీ, మధ్యలో ఈ గాంధీ ఎక్కడ నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఓటింగ్ జరగకుండానే హరీశ్‌రావు నామినేషన్‌ను ఎలా తొలగించారని నిలదీశారు. హిమాచల్‌ప్రదేశ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేల పెన్షన్ తొలగిస్తున్నారనీ, ఇక్కడే పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పిలిచి పీఏసీ పదవి ఇచ్చారని విమర్శించారు. రాహుల్ విధానాలు తెలంగాణలో అమలు కావా? అని ప్రశ్నించారు. గాంధీని అడ్డం పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పీఏసీపై పునరాలోచన చేయాలని స్పీకర్‌ను కోరారు. స్పీకరు నిర్ణయం మారకపోతే గవర్నర్‌ను కలిసి ఇతర మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. గాంధీ బీఆర్ఎస్ సభ్యులే అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

వీసా గడువు ముగిసినా నగరంలోనే అడ్డా

కొంత మంది విదేశీయులు.. ముఖ్యంగా నైజీరియన్లు వీసా, పాస్‌పోర్టు గడువు తీరినా ఇండియాలోనే ఉంటున్నారు. స్టూడెంట్, టూరిస్టు, మెడికల్ అవసరాలు, బట్టలు, వివిధ వ్యాపారాల పేరుతో ఇండియాలో అడుగుపెడుతున్న వారు.. వారి స్నేహితులతో కలిసి తప్పుడు పత్రాలను సృష్టిస్తున్నారు. ఇలా తప్పుడు పత్రాలతో భారత్‌కు వచ్చిన వారి సంఖ్య అధికంగా ఉంటోంది. అనంతరం సులువుగా డబ్బులు సంపాదించాలని అక్రమ దందాలు చేస్తున్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల తయారీ.. లేదా వివిధ మార్గాల ద్వారా తీసుకొచ్చి దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా దేశంలోని ప్రధాన పట్టణాల్లో అడ్డాలను ఏర్పాటు చేసుకుని ఏజెంట్ల ద్వారా దందాను కొనసాగిస్తున్నారు.



పోలీసుల కండ్లు గప్పి దేశవ్యాప్తంగా డ్రగ్స్ దందా

- బట్టల వ్యాపారం, స్టూడెంట్ వీసా, మెడికల్ అవసరాల పేరుతో దేశంలోకి..
- పోలీసులు, నార్కోటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్ అప్రమత్తం
- నగర సీపీ సీవీ ఆనంద్ రాకతో డ్రగ్స్ దందాపై మరింత ఫోకస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

విదేశాల నుంచి వస్తున్న వారిలో కొందరు ఔషధాలతోపాటు హాషిష్ ఆయిల్, ఎఫిటమిన్, ఎండీఎంతోపాటు వివిధ రకాల డ్రగ్స్‌ను తయారు చేస్తున్నారు. ముందుగా యువకులను, కాలేజీ విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని వారిని మత్తుకు బానిసలుగా చేస్తున్నారు. ఆ తర్వాత వారితోనే రహస్యంగా డ్రగ్స్ దందాను కొనసాగిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. ఓ ప్రాంతంలో పోలీసుల నిఘా ఎక్కువైతే ఇతర పట్టణాలకు, రాష్ట్రాలకు పారిపోతున్నారు. ఈ నేపథ్యంలో అలాంటి వారిపై హైదరాబాద్ నార్కోటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్ ప్రత్యేక నిఘా వేసింది. వీసా, పాస్‌పోర్టు గడువు తీరినా నగరంలో సంచరిస్తున్న వారిపై పోలీసులతోపాటు నార్కోటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్ ప్రత్యేక నిఘా వేసింది. వారి కదలికలను ఎప్పటికప్పుడూ తెలుసుకుంటూ అనుమానం వస్తే ఆరా తీస్తున్నారు. పట్టుబడిన నిందితుల వీసా, పాస్‌పోర్టు గడువు తీరితే వారి దేశాలకు తరలిస్తున్నారు. నైజీరియాకు చెందిన ఇకేజీ ఇన్నోసెంట్నుకా అనే వ్యక్తి వ్యాపారం పేరుతో 2009లో టూరిస్టు వీసాపై భారత్‌కు వచ్చాడు. పాస్‌పోర్టు, వీసా గడువు తీరినప్పటికీ తప్పుడు పత్రాలు సృష్టించి మారు పేరుతో పంజాగుట్టలో నివాసముంటున్నాడు. డ్రగ్స్ సరఫరా ప్రారంభించినట్టు తెలిసింది. ప్రత్యేక నిఘా వేసిన నార్కోటెక్ వింగ్.. నిందితుడిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు అతన్ని నైజీరియాకు తరలించారు.

డ్రగ్స్ దందాపై మరింత ఫోకస్

నగర సీపీగా సీవీ ఆనంద్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన వెంటనే మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగంపై మరింత ఫోకస్ సారించారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కసరత్తు మొదలు పెట్టారు. డ్రగ్స్ మూలాలపై ఆరా తీయాలని క్షేత్రస్థాయిలో సిబ్బందిని అలర్ట్ చేశారు. కూకటివేళ్లతో డ్రగ్స్ దందాను నిర్మూలించాలంటే పోలీసులతోపాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీపీ సూచించారు. తమ పిల్లలు ఏం చేస్తున్నారు, ఎటు వెళ్తున్నారు, ఎవరితో స్నేహం చేస్తున్నారో గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సీపీ సీవీ ఆనంద్ అన్నారు. డ్రగ్స్‌కు బానిసలైతే పిల్లల భవిష్యత్ పాడవుతుందని చెప్పారు. ఎవరైనా మాదక ద్రవ్యాలను సరఫరా చేసినా, వినియోగించినా వెంటనే పోలీసులకు లేదా (హెచ్-ఎన్ఇడబ్ల్యూ) హైదరాబాద్ నార్కోటెక్ వింగ్ 8712661601 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

అటవీ అమరుల త్యాగం మరువలేనిది

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సహజవనరులైన అడవుల సంరక్షణకై పోరాటం చేస్తూ ప్రాణాలు అర్పిస్తున్న అటవీ ఉద్యోగుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినం సందర్భంగా అటవీ సంపద సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణకు అటవీ ఉద్యోగులు చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. ప్రకృతి ప్రేమికులు అడవుల సంరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన సంఘటనలెన్నో చరిత్రలో నమోదయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా 22 మంది అటవీశాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా రాష్ట్ర అటవీ సంపదను 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే మహా యజ్ఞంలో అటవీ ఉద్యోగులు, సిబ్బంది భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అటవీ శాఖలో ఖాళీల భర్తీని త్వరలో చేస్తామన్నారు.

దళిత క్రైస్తవుల హక్కులను పునరుద్ధరించాలి

- ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రపతి ఉత్తర్వులు 1950 ద్వారా తొలగించిన దళిత క్రైస్తవుల హక్కులను పునరుద్ధరించాలని సామాజిక సేవా సంస్థ ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్ (ఏఐసీయూ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐసీయూ అధికార ప్రతినిధి డాక్టర్ జాన్ దయాళ్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆంద్రూ జేవియర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల ద్వారా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితా నుంచి తొలగించగా తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ ఉన్నట్టు గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఏఐసీయూ వార్షిక సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు. దక్షిణాసియాలో మతపరమైన అల్పసంఖ్యాకుల భద్రత కోసం ఆయా దేశాల ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. మణిపూర్ లో హింసకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన క్రైస్తవులు, ఆదివాసీ క్రైస్తవుల భద్రతకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరుతూ తీర్మానాన్ని ఆమోదించారు.

90 స్థానాల్లో పోటీకి ఆప్ సిద్ధం

- కాంగ్రెస్‌తో కుదరని స్పష్టత
- హర్యానా ఎన్నికలకు రెండో జాబితా విడుదల

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య స్పష్టత రాలేదు. దీంతో ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటిస్తోంది. సోమవారం 20 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన ఆప్ మంగళవారం తొమ్మిది మంది అభ్యర్థులతో మరో జాబితానూ విడుదల చేసింది.

వచ్చే నెలలో జరగబోయే హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం కాంగ్రెస్‌తో ఆమ్ ఆద్మీ పార్టీ చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. అయితే కాంగ్రెస్ ఏడింటిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధమైంది. దీంతో ఇప్పటివరకూ పొత్తు చర్చలు ఓ కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల్లో పోటీపై ఆప్ హర్యానా చీఫ్ సుశీల్ గుప్తా ఆసక్తికరంగా స్పందించారు. మొత్తం 90 స్థానాల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ మధ్య ప్రత్యక్ష పోటీ ఉంటుందని తాను భావిస్తున్నట్టు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

రీడిప్లయిడ్ జేఎల్స్‌ను ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేయాలి

- విద్యాశాఖ కార్యదర్శికి టీజీజేఎల్‌ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనంగా ఉన్న రీ డిప్లయ్‌మెంట్ లెక్చరర్లను ఖాళీగా ఉన్న ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ- 475) డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశానికి మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రం పంపించారు. రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ బదిలీలు జరిగాయని తెలిపారు. కొంతమంది రెగ్యులర్ జూనియర్ లెక్చరర్లు, రీడిప్లయిడ్ జూనియర్ లెక్చరర్లు పనిచేస్తున్న కాలేజీల్లో కూడా అదే సబ్జెక్టులో బదిలీ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం కొన్ని జూనియర్ కాలేజీల్లో బదిలీల ద్వారా వచ్చిన రెగ్యులర్ లెక్చరర్లు, గతంలో అదే కళాశాలలో పనిచేస్తున్న రీడిప్లయిడ్ జూనియర్ లెక్చరర్లు కూడా అదే సబ్జెక్టులో ప్రస్తుతం ఇద్దరూ కొనసాగుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని పరిశీలించి రీడిప్లయిడ్ జూనియర్ లెక్చరర్లను ఇతర జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల్లో సర్దుబాటు చేసి, విద్యార్థులకు విద్యాబోధనలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.

బడులకు పారిశుధ్య నిధులు విడుదల చేయాలి

- పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు టీఎస్‌జీహెచ్ఎంఏ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అమలు చేస్తూ పాఠశాలలకు పారిశుధ్య నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డికి మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి లేఖ రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తుందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు పలు జిల్లాల్లో పారిశుధ్య నిర్వహణకు నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులను విడుదల చేయాలని కోరారు.

ఏవీడీ కార్యక్రమాలను విస్తరించాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామాల వికాసానికి ఉద్దేశించిన ఆస్పిరేషనల్ విలేజ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను విస్తరించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. మంగళవారం తెలంగాణతో పాటు ఆరు రాష్ట్రాలకు చెందిన రాజ్‌భవన్ ఉద్యోగుల కోసం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం (ఏబీపీ)పై ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి, పర్యావరణహితంగా గ్రామాలను ఎలా మార్చాలో వివరించారు. త్రిపుర ఉపముఖ్యమంత్రిగా తాను ఉన్న సమయంలో ఇందు కోసం తాను తీసుకున్న చర్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, నిటిఆయోగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

అంధుల కోసం తొలి బ్రైలీ ఏసి రిమోట్

- ఎల్‌జి ఆవిష్కరణ

న్యూఢిల్లీ : అంధుల కోసం పరిశ్రమలోనే తొలి సారి ఏసి రిమోట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ వెల్లడించింది. అంధులకు మద్దతునివ్వడానికి దీన్ని రూపొందించినట్లు ఆ సంస్థ ఉన్నతాధికారి యంగ్మిన్ హ్వాంగ్ తెలిపారు. దీంతో వారు ఏసి సులభంగా ఆపరేట్ చేయవచ్చని పేర్కొన్నారు. అంధుల సమాజానికి సాధికారత కల్పించే దిశగా తీసుకున్న చర్యకు ఇది నిదర్శనమని ఎల్‌జి ఇండియా ఎయిర్ కండీషనర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ చిత్కారా తెలిపారు.

సింగపూర్‌లోనూ ఫోన్‌పే యుపిఐ సేవలు

న్యూఢిల్లీ : సింగపూర్‌లోను తన యుపిఐ చెల్లింపులను అందుబాటులోకి తెచ్చినట్లు ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే వెల్లడించింది. ఇందుకోసం అక్కడి లిక్విడ్ గ్రూప్‌తో తాము భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నామని ఫోన్‌పే మంగళవారం ప్రకటించింది. దీంతో భారతీయ సందర్శకుల ప్రధాన విహార కేంద్రమైన సింగపూర్‌లో విస్తారంగా ఉన్న లిక్విడ్ గ్రూప్ మర్చంట్ల వద్ద తమ వినియోగదారులు ఫోన్‌పే యాప్‌ను ఉపయోగించుకుని, స్కాన్ చేసి, చెల్లించేందుకు పర్యాటకులకు వీలు కల్పిస్తుందని ఫోన్ పే ఇంటర్నేషనల్ పేమెంట్ విభాగం హెడ్ రితేశ్ పాయ్ తెలిపారు.

ఏటా 32వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్

- రూ.50 కోట్ల పెట్టుబడులు
- రీసస్టెయినిబిలిటీ, షార్ప్ వెంచర్స్ ఒప్పందం



నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రతీ ఏడాది 32,000 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలని నిర్దేశించుకున్నట్లు రీసస్టెయినిబిలిటీ (ఇంతక్రితం రాంకీ) వెల్లడించింది. ఇందుకోసం షార్ప్ వెంచర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నటు రీసస్టెయినిబిలిటీ ఎండి, సిఇఒ మసూద్ మల్లిక్ తెలిపారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లో షార్ప్ వెంచర్స్‌కు చెందిన మరికో లిమిటెడ్ ఛైర్మన్ హర్ష్ మారివాలాతో ఒప్పందం కుదర్చుకున్నారు. ఈ సందర్బంగా మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ పైలట్ ప్రాజెక్టును తొలుత హైదరాబాద్, చత్తీస్‌ఘడ్‌లోని రాయిపూర్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తొలి దశలో రూ.50 కోట్ల పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ప్రతీ ఏడాది 32వేల టన్నుల ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా 15,000 టన్నుల కార్బన్‌డైఆక్సైడ్‌ను తగ్గించాలని నిర్దేశించుకున్నామన్నారు. కృత్రిమ మేధా (ఎఐ) టెక్నాలజీతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్లలో రకరకాల ప్లాస్టిక్ వ్యర్థాలను నాణ్యతపరంగా వేరు చేయనున్నామని.. అనంతరం రీసైకిల్ చేయనున్నామన్నారు. వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో రూ.100 కోట్ల పెట్టుబడులు చేయడం ద్వారా 10 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

వరద బాధిత పాలసీదారులకు సహాయం

- బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ వెల్లడి

నవ తెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి భారీ స్థాయిలో నష్టాన్ని ఎదుర్కొన్న తమ పాలసీదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు ప్రకటించింది. ఇందుకోసం సకాలంలో సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించనున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధి తెలిపారు. వరద బాధిత పాలసీదారుల ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ 1800 209 7072ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

వసాయి విరార్ సిటీ కార్పొరేషన్‌కు 40 ఓలెక్ట్రా బస్సులు

నవ తెలంగాణ - హైదరాబాద్

వసాయి విరార్ సిటీ కార్పొరేషన్ (వివిసిఎంసి)కు 40 విద్యుత్ బస్సులను అందించినట్లు ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ సంస్థ వెల్లడించింది. డిజైన్ ఖరారు చేసిన నెల రోజుల్లోపే వీటిని అందించినట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది తమ సరఫరా చేసే సామర్థ్యాన్ని నిరూపించుకున్నట్లయ్యిందని పేర్కొంది. 2024 జనవరి 24న బస్సుల సరఫరాకు వివిసిఎంసితో ఒప్పందం చేసుకున్నట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సిఎండి కెవి ప్రదీప్త ఎలిపారు. తమ గమనంలో ఇదో మైలు రాయి అని అన్నారు. ఈ 40 బస్సులు 4.2 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి.. 93 లక్షల లీటర్ల డీజిల్‌ను ఆదా చేయడంతోపాటు 25,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించనున్నాయన్నారు.

హైదరాబాద్‌లో జోయిటిస్ గ్లోబల్ సెంటర్

నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

జంతువుల ఆరోగ్య సంరక్షణ విభాగంలో సేవలందిస్తున్న జోయిటిస్ సంస్థ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్(జిసిసి)ను ఏర్పాటు చేసింది. దీనిని మంగళవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లాంచనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన ఈ కంపెనీ ఇండియాలో తన కార్యకలాపాలు విస్తరించాలని భావించడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ప్రముఖ కంపెనీలు తమ వ్యాపారాలు విస్తరించేందుకు నగరాన్ని ఎంచుకుంటున్నాయన్నారు. దాంతో స్థానికంగా యువతకు ఉపాధి లభిస్తోందన్నారు. 'భవిష్యత్తులో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌కు హైదరాబాద్ కీలకంగా మారనుంది. కాబట్టి కంపెనీ కార్యకలాపాలు ఇక్కడ విస్తరించాలని నిర్ణయించాం." అని జోయిటిస్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ పేర్కొన్నారు.

బంధన్ ఎంఎఫ్ నుంచి బిజినెస్ సైకిల్ ఫండ్

న్యూఢిల్లీ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బంధన్ బిజినెస్ సైకిల్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్‌కు సంబంధించిన న్యూఫండ్ ఆఫర్ (ఎన్‌ఎఫ్‌ఒ) మంగళవారం ప్రారంభమైందని.. సెప్టెంబర్ 24 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది. ఇందులోని నిధులను విత్త, రియాల్టీ సహా ఇతర డైనమిక్ స్టాక్స్‌లో పెట్టుబడులుగా పెట్టనున్నట్లు పేర్కొంది. నిఫ్టీ 500 ఇండెక్స్‌పై దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపింది.

ప్రత్యేక సర్నా రిలిజియన్ కోడ్‌పై ఎలాంటి చర్యలూ లేవు

- కేంద్రంపై హేమంత్ సోరెన్ విమర్శలు

జంషెడ్‌పూర్ : గిరిజనుల కోసం ప్రత్యేక సర్నా రిలిజియన్ కోడ్‌ను ఏర్పాటు చేయాలని జార్ఖండ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపి సంవత్సరాలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఇంకా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విమర్శించారు. జార్ఖండ్‌లోని గిరిజనుల్లో ఎక్కువ మంది సర్నా రిలిజియన్‌ను అనుసరిస్తారని, ప్రకృతి ఆరాధకులు అని సోరెన్ తెలిపారు.

భూపాలపల్లికి రైల్ లైన్ క్లియర్ ఎప్పుడో ?

కలగానే రామగుండం-మణుగూరు లైన్

సర్వేలకే పరిమితమైన అధికారులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాకు రైల్ లైన్ క్లియర్ ఎప్పుడో అని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. గత సంవత్సరం భూపాలపల్లికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే శాఖ వెల్లడించింది. కాజీపేట నుంచి భూపాలపల్లికి ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని, ఇందుకు నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి భూపాలపల్లి మీదుగా కొత్తగూడెం జిల్లా మణుగూరు వరకు రైల్వే లైన్ కోసం సర్వే పనులు ప్రారంభించింది. కానీ ఆచరణలో అమలు కాలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.



వరంగల్ నుంచి భూపాలపల్లికి రావాలంటే సుమారు 70కి.మీ బస్సులో ప్రయాణించాల్సిందే. రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రయాణం నరకయాతనే. రోజూ వందలాది మంది వరంగల్, హన్మకొండ, హైదరాబాద్‌కు భూపాలపల్లి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. కాజీపేట నుంచి భూపాలపల్లికి రైల్వే లైన్ లేకపోవటంతో ఇబ్బందులు తప్పడం లేదు. అంతే కాదు.. బొగ్గు సరఫరాకు సైతం అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ.. కాజీపేట నుంచి భూపాలపల్లికి కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేస్తున్నట్టు గతేడాది కేంద్రం వెల్లడించింది. ఫైనల్ లోకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్) కోసం రూ.1,152 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీని ఆధారంగా కాజీపేట నుంచి హసన్‌పర్తి లైన్ మీదుగా కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వేస్టేషన్ నుంచి రెండు కిలో మీటర్ల దూరంలోని మర్రిపల్లి గ్రామం వద్ద సైడ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. మర్రిపల్లి ట్రాక్ నుంచి చిట్యాల మండలం జడలపేట మీదుగా భూపాలపల్లి వరకు ఈ లైన్ నిర్మించనున్నారు. మొగుళ్లపల్లి, చిట్యాల, భూపాలపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఇది ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో భూసేకరణతో పాటు వాగులపై వంతెనలు, స్టేషన్ల నిర్మాణం తదితర వాటితో పాటు ట్రాక్‌కు మట్టి నమూనాలు సేకరించనున్నారు. ఈ లైన్ నిర్మాణం పూర్తయితే 30 నుంచి 40 నిమిషాల్లో కాజీపేట నుంచి భూపాలపల్లికి చేరుకొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. హన్మకొండ, హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

రామప్ప, మేడారానికి అనుసంధానం

భూపాలపల్లి మీదుగా నిర్మిస్తున్న రైల్వేను పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు అనుసంధానం అవుతున్నట్టు రైల్వే శాఖ ప్రకటించింది. రామగుండం నుంచి భూపాలపల్లి మీదుగా మణుగూరుకు వెళ్లే లైన్‌తో రామప్పకు కనెక్టివిటీ కానుంది. ఈ మేరకు రైల్వే శాఖ కూడా ప్రకటించింది. దీని కోసం గతంలోనే వెంకటాపూర్‌లో ట్రాక్ నిర్మాణానికి మట్టి నమూనాలు సేకరించారు. అదే విధంగా కాజీపేట-భూపాలపల్లి లైన్‌తో మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరను అనుసంధానం చేస్తున్నట్టు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. రైలు ఆశలు పట్టా లెక్కుతుండటంతో భవిష్యత్తులో మరిన్ని కొత్త మార్గాలు ఏర్పడి భూపాలపల్లి పారిశ్రామిక అభివృద్ధికి, ములుగు పర్యాటక అభివృద్ధికి అడుగులు పడతాయని పలువురు సంతోషించారు. కానీ పనులు ఆలస్యం కావడంతో నిరాశలో ఉన్నారు.

రామగుండం-మణుగూరు సర్వే

భూపాలపల్లి జిల్లా కేంద్రం మీదుగా తొలుత కోల్‌రైల్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2023-24 బడ్జెట్‌లో ఈ మేరకు నిధులను కేటాయించింది. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి మంథని, భూపాలపల్లి జిల్లా తాటిచర్ల, భూపాలపల్లి మీదుగా వెంకటాపూర్ (రామప్ప), తాడ్వాయి అడవుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోపాల్‌రావుపేట మీదుగా మణుగూరు వరకు 198 కిలో మీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రైల్వేలైన్ నిర్మాణానికి ఫైనల్ లోకేషన్ సర్వే కోసం ప్రభుత్వం రూ.3,600 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రైల్వే శాఖ అధికారులు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ట్రాక్ నిర్మాణానికి మట్టి నమూనాలు సేకరించారు. ట్రాక్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఉన్న మట్టి తట్టుకోగలదా..? అనే అంశాన్ని పరిశీలించారు. మట్టి నాణ్యతనుబట్టి ట్రాక్ నిర్మాణం చేయనున్నారు. రామగుండం నుంచి మణుగూరు వరకు గుర్తించిన పాయింట్లలో మట్టి నమూనాల సేకరణ చేపట్టారు. రామగుండం నుంచి భూపాలపల్లి మీదుగా మణుగూరు వరకు రైల్వేలైన్ నిర్మాణంతో థర్మల్ పవర్ ప్రాజెక్టులకు బొగ్గు రవాణా సులభం కానుంది. ప్రస్తుతం భూపాలపల్లిలోని కేటీపీపీకి బొగ్గును రామగుండం నుంచి రైలు ద్వారా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వేస్టేషన్‌కు దిగుమతి చేసుకుంటున్నారు. ఉప్పల్ నుంచి పరకాల మీదుగా కేటీపీపీకి బొగ్గును సరఫరా చేస్తున్నారు. దాంతో అధిక వ్యయంతోపాటు సమయానికి బొగ్గు కేటీపీపీకి చేరటం లేదు. ప్రతిపాదిత రామగుండం-మణుగూర్ లైన్ ఏర్పాటైతే ఎన్నో ఉపయోగాలు జరగనున్నాయి.

రవాణాను మెరుగుపరచాలి



- బందు సాయిలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

జిల్లా ప్రజల ఆకాంక్షను ప్రభుత్వాలు నెరవేర్చాల్సిన అవసరం ఉంది. రవాణాను మెరుగుపరచాలి. 2002 నుంచి 2004 వరకు బండారు దత్తాత్రేయ రైల్వే సహాయ మంత్రిగా ఉన్న సమయంలో రామగుండం- మణుగూరు రైల్వేలైన్ సర్వే జరిగింది. కానీ ఇప్పటి వరకు అతీగతీలేదు. ప్రధాని మోడీ సైతం పలుమార్లు హామీలు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఈ అంశాన్ని ప్రతిసారీ నాయకులు లేవనెత్తుతున్నారు తప్పితే పార్లమెంట్‌లో గళం ఎత్తడం లేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించి జిల్లాకు రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

బొగ్గు సరఫరాకు ఉపయోగం



- కంపేట రాజయ్య, సింగరేణి బ్రాంచి కార్యదర్శి ,భూపాలపల్లి

భూపాలపల్లికి రైల్వేలైన్ ప్రతిపాదించి ఏండ్లు గడుస్తోంది. కార్యరూపం దాలిస్తే బొగ్గు రవాణాతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. రామగుండం, భూపాలపల్లి, మణుగూరు రైల్వేలైన్ కోల్‌బెల్ట్ ప్రాంతంలో బొగ్గు రవాణా సులువవుతుంది. కార్మికులకు, ప్రజలకు ప్రయాణపరంగా ఇబ్బందులు తొలగిపోతాయి. ప్రస్తుతం భూపాలపల్లిలోని కేటీపీపీ విద్యుత్ కేంద్రానికి రామగుండం, భూపాలపల్లితో ఇతర ప్రాంతాలకు ఎక్కువగా బొగ్గు రవాణా సాగుతోంది. రోజుకు వందల లారీల ద్వారా ఇక్కడి నుంచి ఉప్పల్‌కు బొగ్గు రవాణాకు ఇబ్బందవుతుంది. ఉప్పల్ వరకు లారీల ద్వారా రవాణా చేసి అక్కడి నుంచి గూడ్స్ రైల్ ద్వారా పంపిస్తున్నారు. రెండు రైల్వే లైన్లలో ఏ ఒక్కటి నెరవేరినా బొగ్గు రవాణాకు ఇబ్బందులు ఉండవు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- రాష్ట్రానికి తక్షణ సాయంగా రూ.10 వేల కోట్లు
- కేంద్రంపై ఒత్తిడి చేయాలి
- ఏపీ ముఖ్యమంత్రికి సీపీఐ(ఎం) విజ్ఞప్తి
- వరద బాధిత కుటుంబానికి తక్షణ సాయం రు.25 వేలు
- నష్టం బట్టి పంటల వారీగా పరిహారం
- శాశ్వత చర్యలు తీసుకుంటామన్న సిఎం

అమరావతి : రాష్ట్రంలో విరుచుకుపడిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించేలా కేంద్రంలో ముఖ్య పాత్ర వహిస్తున్న టీడీపీ కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర ప్రతినిధి వర్గం కోరింది. ఈ మేరకు ముంపు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి, కె.ప్రభాకరరెడ్డి ఉన్నారు. విజ్ఞాపన పత్రం అందచేసిన అనంతరం వై.వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ వరద బాధితులకు తక్షణమే పదివేల కోట్ల రూపాయల సాయం అందించాలని కోరారు. సింగ్‌నగర్ ప్రాంతంలో ప్రతి ఇంట్లో వస్తువుల రూపంలో లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని వివరించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు మొత్తం పాడైపోయాయని తెలిపారు. బుడమేరు ముంపు రాకుండా ఉండేందుకు దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో రైతాంగం నష్టపోయిందని, వ్యవసాయ కార్మికులు ఉపాధి లేదని, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నష్టతీవ్రతను బట్టి పంటలవారిగా పరిహారం అందించాలని కోరారు. సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సహాయక చర్యలు క్షేత్రస్థాయికి చేరడం లేదని అన్నారు. వరద నష్టంపై అంచనాలు రూపొందించి, ఎంతమేరకు నష్టం జరిగిందో అంతమేరకు వారికి పూర్తి పరిహారం ఇవ్వాలని కోరారు. ముంపు నివారణలో ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. వరద వస్తుందని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారయంత్రాంగం లోపం కొట్టొచ్చినట్లు కనపడుతోందని చెప్పారు. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణానది ముంపు నుండి నగరాన్ని కాపాడేందుకు రిటైనింగ్ వాల్ కట్టాలని 1998లో సిపిఎం పక్షంగా తొలిసారి తామే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. అది ఇప్పటికీ కార్యరూపం దాల్చిందని చెప్పారు. బుడమేరు ముంపు నుండి కాపాడేందుకు వరద నీటిని మళ్లించడంతోపాటు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా స్పందించి కొల్లేరు నుండి ముంపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. డి.రమాదేవి మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో మహిళల అవస్థలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా డ్వాక్రా, పొదుపు సంఘాల రుణాలు చెల్లింపు వాయిదా వేయించేలా చూడాలని సిఎంను కోరినట్లు తెలిపారు.



సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

అందరికీ సాయమందిస్తాం : సీఎం హామీ

బుడమేరు ముంపు నివారణకు సంబంధించి శాశ్వత చర్యలు తీసుకుంటామని, వరద సహాయ చర్యలు అందరికీ అందేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. బృందం వివరించిన సమస్యలను పూర్తిగా ఆలకించారు. వరద సహాయానికి సంబంధించి కొన్ని అంశాలను అడిగి తెలుసుకున్నారు బుడమేరు ముంపునకు సంబంధించిన శాశ్వత పరిష్కారం దిశగా వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు.

కొండ చరియలు విరిగిపడి వ్యక్తి మృతి

- ఇద్దరికి గాయాలు

విజయవాడ : వర్షాలు, వరదలతోపాటు విరిగిపడుతున్న కొండచరియలు విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే బుడమేరు, కృష్ణానది వరదల ధాటికి ఛిన్నాభిన్నమైన విజయవాడలో మంగళవారం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. మాచవరం మోడరన్ సూపర్ మార్కెట్ సమీపంలోని గూడ వెంకటస్వామి వీధిలో కొండ చరియలు విరిగిపడి కార్మిక నగర్‌కు చెందిన ఇజ్జడ రాము(55) అనే కార్మికుడు దుర్మరణం పాలయ్యారు. కామయ్య, హుస్సేన్ అనే ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం రాము మృతదేహాన్ని జిజిహెచ్ మార్చురీకి తరలించారు. విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఇటీవలే మొగల్రాజపురంలో కొండచరియలు విరిగి పడి ఐదుగురు మరణించిన విషయం తెలిసిందే.

తలసేమియా, క్యాన్సర్, హెచ్ఐవీ బాధితుల కోసం

14న రక్తదాన శిబిరం

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తాధ్వర్యంలో తలసేమియా, క్యాన్సర్, హెచ్ఐవీ బాధితుల కోసం ఈ నెల 14న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. 180వ వరల్డ్ వైఎంసీఏ మూవ్ మెంట్, 100వ ఇండియాస్ ఒలంపిక్ జర్నీని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బాధితుల కోసం రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని యువతను మంత్రి కోరారు. బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వహణ కన్వీనర్ సుజీవ్ డిన్ను, జవహర్ కెన్నటి, రెవరెండ్ డాక్టర్ నవీన్ చిట్టి, రెవరెండ్ డాక్టర్ జాసన్ డేవిడ్, జేమ్స్, డేవిడ్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ తనిఖీలు

- సమస్యలపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తాం : ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-చేగుంట

సాంఘిక, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న బాలుర సంక్షేమ హాస్టల్, వడియారం బాలికల సంక్షేమ హాస్టల్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. హాస్టళ్లో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో సమయానికి మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా, మౌలిక వసతులు ఎలా ఉన్నాయి, కాస్మోటిక్స్ చార్జీలు సమయానికి వస్తున్నాయా, చార్జీలు సరిపోతున్నాయా లాంటి పలు విషయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో కోతుల బెడద ఎక్కువగా ఉందని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా హాస్టల్‌లో తరగతి గదుల ఇబ్బందులు ఉన్నందున, తక్షణమే వాటిని నిర్మించడానికి, ఏ నిధులు ఉన్నా.. తొందరగా ఏర్పాటు చేసే విధంగా చూడాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డికు సూచించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకంటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శశికళ, ఆర్డీఓ జయచంద్రా రెడ్డి, తహసీల్దార్ నారాయణ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఏఎస్సీడీఓ లింగేశ్వర్, హాస్టల్ వార్డెన్లు ఏ. స్వాతి, కే.రమేష్, కే.తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా కంపెనీల కొర్రీలు!

- విజయవాడ వరద ముంపు వాహనాల క్లెయిముల పరిష్కారంలో ని'బంధనాలు'
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

కృష్ణా :'వరదకు వాహనంపై చేరిన బురదను కడిగేశారు. మీకు క్లెయిమ్ ఇవ్వలేము. మా ప్రతినిధి వచ్చి వాహనాన్ని పరిశీలించాలి. అప్పటి వరకు వాహనాన్ని షెడ్‌లోనే ఉంచండి. కుదరకపోతే మేము నిర్ధారించిన మొత్తం క్లెయిమునే తీసుకోండి. వరద ముంపులో ఉన్న వాహనాన్ని ఎందుకు ఫొటో తీయలేదు. మీ వాహనం మునిగిందని నిర్ధారించి మేము ఇప్పుడు ఎలా క్లయిమ్ చెల్లించగలం' విజయవాడలో భారీ వర్షాలు, బుడమేరు వరదల్లో ముంపునకు గురైన వాహనాలకు పాలసీ క్లయిముల పరిష్కారించడానికి బీమా కంపెనీలు ఇలా కొర్రీలు పెడుతున్నాయి. విజయవాడలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్‌కు మంగళవారం మధ్యాహ్నానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో బీమా క్లయిముల పరిష్కారానికి 2,730 దరఖాస్తులు వచ్చాయి. క్లయిముల పరిష్కరించుకోవడానికి వచ్చిన వాహనదారులు బీమా కంపెనీల కొర్రీలను చూసి ఆందోళనకు గురవుతున్నారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్లయిముగా ప్రకటించిన మొత్తం ఏ మాత్రమూ చాలదని వాపోతున్నారు. కొందరు సొంత ఖర్చులతో తమ వాహనాలను రిపేరు చేయించుకుంటున్నారు.



విజయవాడలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్

కండ్రిక ప్లాట్ నంబర్ 25 చెందిన ఎం.రవికుమార్‌రెడ్డి ఆటో పది రోజులు వరద నీటిలో మునిగే ఉంది. నిబంధనలకు అనుగుణంగా జీఎస్టి ఉన్న మెకానిక్‌ను సంప్రదిస్తే ఇంజన్, గేర్‌బాక్స్, వైరింగ్ కాయిల్, ఇతరత్రా సామగ్రి మరమ్మతులకు రూ.25 వేలు వ్యయం అవుతుందని కొటేషన్ ఇచ్చారు.

సమర్పించిన ఫొటోలో వాహనంపై బురద శుభ్రం చేసినట్లు ఉందని, క్లయిమ్ ఇవ్వలేమని శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ చెప్పడంతో ఆటో డ్రైవర్ కంగుతిన్నారు. దీనిపై వాగ్వివాదానికి దిగడంతో ఆటోకు రూ.2 వేలు మాత్రమే క్లయిమ్‌ను మిగతా7లో

ఆ కంపెనీ నిర్ధారించింది. కంపెనీ ఇస్తామన్న బీమా మొత్తం ఇంజన్ ఆయిల్ మార్చడానికి కూడా చాలదని ఆటో డ్రైవర్ వాపోయారు.